3-8Pg1exHMNWJQE:Layout 1 8/3/22 12:47 AM Page 1

సాహితి
గత వారం కొత్త పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

పింగళి పేరిట పోస్టల్ స్టాంపు విడుదల 2లో

మంకీ పాక్స్‌కు త్వరలో వ్యాక్సిన్ 5లో

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

3-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 184, పేజీలు : 10+6 వెల : 6.50



మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సీఎం జగన్

## జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్యకు సీఎం జగన్ నివాళి

### 146వ జయంతి ఉత్సవాలను ప్రారంభించిన సిఎం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించి తెలుగు ప్రజలంతా గర్వపడే విధంగా చేసారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్లాఘించారు. తెలుగుబిడ్డగా అత్యున్నత భావజాలంతో దేశ సమగ్రత.సమైక్యతను సూచించే విధంగా పింగళి జాతీయ పతాకాన్ని తీర్చిదిద్దారన్నారు. వెంకయ్య దేశం ప్రజలందరు ఇది మా జెండా అని గర్వంగా చెప్పుకునే త్రివర్ణ కేతనానికి రూప కల్పన చేసారన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సీఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో భారత జాతీయపతాక నిర్మాత ≫2

## ప్రతి మండల కేంద్రంలో శాశ్వత సంచార న్యాయశాలలు



### భూవివాదాల పరిష్కారానికి సిఎం జగన్ సంచలన నిర్ణయం

### వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష ,సమగ్ర భూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించిన సిఎం జగన్

### రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు

### 2023 సెప్టెంబరు నెలాఖరు నాటికి సమగ్ర సర్వే పూర్తి

**విజయవాడ,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** భూవివాదాల పరిష్కారం కోసం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు(మొబైల్ ట్రైబ్యునల్స్ )ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించారు, ఈ సందర్భంగా సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు.సర్వేకి సంబంధించి నప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి,సంచార న్యాయశాలలు,గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితరం శాలపై అధికారులనుంచి సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి.వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్ల జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కోనాలన్నారు.దీని వల్ల కొనగోలుదారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోందన్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీని వలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు.సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు.ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 154 డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటి వరకు సుమారు 1500లపైగా గ్రామాల్లో డోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు,వర్షాకాలం వచ్చేనాటికి వీలైనంత మేర డ్రోన్ సర్వే నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ విలేజీ చొప్పున సర్వే చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వివరించారు.పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన 51 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వివరించారు. ఇప్పటికే,మండలానికి ఒక గ్రామం చొప్పున ఈ 650 గ్రామాల్లో సర్వే పూర్తి చేసామన్నారు.తొలి దశలో ప్రతి జిల్లాలో ఒక గ్రామం చొప్పున 13 గ్రామాలు,తరువాత ప్రతి డివిజన్ 1 గ్రామం చొప్పున 51 గ్రామాలు ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున 650 గ్రామాల్లో సర్వే ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు.అన్ని గ్రామాలో డ్రోన్లతో సర్వే పూర్తి చేసామన్నారు.ఆ మేరకు ఛాయా చిత్రాలు సేకరించామన్నారు. వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి 2693 ఛాయాచిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23నాటికి పూర్తి ≫2



## 8 మంకీపాక్స్ కేసులు
### కేంద్రమంత్రి మాండవీయ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో మంకీపాక్స్ కేసులు ఎనిమిదికి పెరిగాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ గణాంకాలను పార్లమెంటులో ప్రకటించారు. మంకీపాక్స్ కట్టడికోసం జాతీయ స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసామని, వ్యాక్సిన్లు, చికిత్సకు సంబంధించి ఈ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షిస్తుందని మాండవీయ తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ ఈ వైరస్ కట్టడికి మరింతగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల అభివృద్ధికి భారీ స్థాయిలో కృషిచేస్తున్నట్లు తెలిపారు,. ఇప్పటివరకూ దేశంలో ఎనిమిదికేసులు వెలుగులోకి వచ్చాయని, వీటిలో ఐదు కేసుల్లో విదేశీ ప్రయాణాలుచేసినవి కూడా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. భారతీయ వైద్యపరిశోధనమా మండలి ఇటీవలే మంకీపాక్స్ వైరస్‌ను నిర్వీర్యం చేయవచ్చని ప్రకటించిందని, పరిశోధనా సంస్థల నుంచి ఆసక్తినికోరుతూ నోటిఫికేషన్ కూడా జారీ చేసినట్లు మంత్రి వివరించారు. వ్యాక్సిన్, చికిత్స కిట్ల తయారీ ఉత్పత్తిదారులనుంచి కూడా బిడ్లు ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలో మంకీపాక్స్‌కు వ్యాక్సిన్‌ను కూడా తయారీచేస్తున్నట్లు వివరించారు. ఎయిర్‌పోర్టు, పోర్టు ఆరోగ్యశాఖల అధికారులు మరింతగా నిఘా పెంచాలని, అంతర్జాతీయ ప్రయాణీకులు భారత్‌లోకి వచ్చేవారిని సమగ్ర తనిఖీలు చేయాలని సూచించినట్లు తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఆధ్వర్యంలో ఐసిఎంఆర్ ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తోందని, అనుమానిత కేసులను పరీక్షించేందుకు ఈల్యాబ్‌పని చేస్తుందన్నారు. వీటికి అదనంగా మరో 15 ఐసిఎంఆర్ విఆర్‌డిఎల్ లాబొరేటరీలు కూడా పనిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రాల్లో ఈకేసులను గుర్తించిన వెంటనే వాటి కట్టడికి చికిత్స పర్యవేక్షణకోసం కేంద్ర బృందాలను కూడా పంపిస్తున్నట్లుతెలిపారు. కొవిడ్ మహమ్మారిని ≫2

## ఎన్నికలకు ఎదురు సన్నాహం!

### పార్టీ బలోపేతంపై సిఎం జగన్ ఫోకస్
### అసంతృప్త నేతలతో పాటు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి
### 4 నుంచి నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం

**ప్రభాతవార్త-విశాఖపట్నం:** సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎప్పటికప్పుడు మారుపోతున్నాయి. మరోపక్క గడిచిన మూడేళ్ళ కాలంలో సంక్షేమం, అభివృద్ధి బాట పట్టించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ బలోపేతంపై దృష్టిసారించారు. ఎన్నికలకు దాదాపు 22 నెలల సమయమున్నా.. రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముందస్తుగా కూడా ఎన్నికలు జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. అత్యధిక సమయం పార్టీపై ఫోకస్ పెట్టాలనే యోచనలో సీఎం జగన్మోహన్‌రెడ్డి వున్నట్టు తెలుస్తోంది. నిత్యం పరిపాలనపరమైన అంశాలతో పాటు వివిధ శాఖల సమీక్షలతో బీజీబీజీగా వుండే జగన్... ఇక మీదుట పార్టీపై అత్యధిక సమయాన్ని వెచ్చించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన పార్టీ ప్లీనరీ తరువాత జగన్ మరింత దూకుడు పెంచినట్టు తెలుస్తోంది. ఓ పక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టిసారించినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడమే ధ్యేయంగా ఆయన కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ముందుగా పార్టీపరంగా వుండే లోటుపాట్లుపై ఆరా తీస్తూనే... పార్టీని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం పరంగా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అందించడంపై దృష్టిసారించిన జగన్మోహన్‌రెడ్డి ఇకపై పార్టీపై దృష్టిసారిస్తూ... ఆయా జిల్లాల నేతలతో సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, మరిన్ని సమీక్షలు చేయాలనే యోచనలో వున్నట్టు తెలుస్తోంది. వివిధ సంస్థలు జరిపే సర్వే నివేదికలతో పాటు ఇంటెలిజెన్సీ నివేదికలను సైతం పరిగణనలోకి తీసుకొని... పార్టీ బలోపేతం పలు నిర్ణయాలను తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. కీలకంగా వ్యవహరించే ముఖ్యనేతలతో నిత్యం సమీక్షలను నిర్వహిస్తూ... ఆ సమీక్షల్లో చర్చించిన అంశాలను ఎంతమేర కార్యరూపం దాల్చుతున్నాయనే అంశంపైన కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. మరోపక్క వివిధ నియోజకవర్గాల్లో స్థానికంగా వుండే ప్రధాన సమస్యలపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఏడాది లోపు పరిష్కరించే ఆయా ప్రధాన సమస్యలపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నట్టు తెలుస్తోంది.

**ఎమ్మెల్యేలు, నేతల పనితీరుపై దృష్టి**

పార్టీ బలోపేతంలో భాగంగా కార్యకలాపాలతో పాటు నేతల పనితీరుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి డేగ కన్ను వేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఏ మేరకు క్షేత్రస్థాయికి వెళ్లాయో తెలుసుకోవడంతో పాటు ఇటీవల చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంపై స్పందన ఎలా వుండనే అంశంపై కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై జిల్లాల వారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం నివేదికలను తెప్పించుకుంటూ.. అయా ప్రాంతాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి స్పందన ఏ విధంగా వస్తున్నదనేది పరిశీలన చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయి ప్రజల చెంతకు వెళ్లి... ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరిస్తున్నారా? లేదా? అనేది కూడా ఎప్పటికప్పుడు ఆయన తెలుసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొక్కుబడిగా 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనే ఎమ్మెల్యేలకు ఇప్పటికే సుతిమెత్తగా హెచ్చరికలు జారీచేసిన ఆయన.. రానున్న వర్క్‌షాపు నిర్వహించే నాటికి ఆయా ఎమ్మెల్యేల పనితీరులో మార్పు ఏ మేర వచ్చిందనే అంశంపై ఆయన ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది.

**పలువురు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి**

రానున్న సాధారణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో కొందరు నేతల మధ్య వర్గపోరు కొనసాగుతోంది. వివిధ సర్వే నివేదికల ద్వారా వర్గపోరు కొనసాగిస్తున్న నేతలకు సంబంధించి వివరాలను సేకరిస్తూ... వారి మధ్య సయోధ్య కుదిర్చే ఏర్పాట్లుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో 175 స్థానాల్లో ఘన విజయం సాధించాలంటే.. ముఖ్యంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సి వుంది. దీనిలో భాగంగా నేతల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరిస్తూ... పార్టీ అసంతృప్తులపైన కూడా ప్రధానంగా దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఓ పక్క పార్టీ అసంతృప్తులపై దృష్టిసారిస్తూ.. ఆ నేతలకు భరోసా కల్పిస్తూ.. పార్టీలో చురుకుగా వ్యవహరించే అంశంపై దృష్టిసారించినట్టు తెలుస్తోంది. వివిధ ఎన్నికల్లో పార్టీపరంగా వెన్నుపోటుపొడిచిన నేతల పట్ల అప్రమత్తంగా వుండాలని ఇప్పటికే ఆయా జిల్లాల ముఖ్యనేతలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సూచించినట్టు తెలుస్తోంది.

**4 నుంచి కార్యకర్తలతో జగన్ ముఖాముఖి**

ఈనెల 4వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 50 మంది కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి నేపథ్యంలో తమను పట్టించుకోవడం లేదనే యోచనలో కార్యకర్తలున్నారు. వీటితోపాటు ఆయా నియోజక ≫2



## బాగా తగ్గిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో కరోనా కేసులు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. వ్యాక్సినేషన్‌తోపాటు కరోనా నిబంధనలు కఠినంగా అమలుచేయడంతో కేసులు తగ్గుతున్నట్లు కేంద్రం వెల్లడ ఇంచింది. గడచిన 24 గంటల్లో 13,734 మందికి వైరస్‌సోకి వారిలో 34 మంది చనిపోయారు. అయితే క్రియాశీలకేసులు కూడా 4197వరకూ నమోదయ్యాయి. దీనితో మొత్తం క్రియాశీలకేసులు 1,39,792కి చేరాయి. రికవరీలు గడచిన 24 గంటల్లో 17,897 మందివరకూ ఉన్నారు. మొత్తం రికవరీలు 4,33,83,787కాగా మొత్తంమృతులసంఖ్యకూడా 5,26,430కి చేరింది. రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 830 మందికి సోకి ఒకరుచనిపోగా కేరళలో 1321 మందికిసోకి ఏడుగురుచనిపోయారు. కర్ణాటకలో 1287 మందికిసోకి ఇద్దరు చనిపోయారు. తమిళనాడులో 1359మందికిసోకితే ఉత్తరప్రదేశ్‌లో 324 మందికిసోకింది. పశ్చిమ బెంగాల్‌లో 436 మందికిసోకితే ఢిల్లీలో 822 మందికిసోకింది. ఒడిశాలో 797, రాజస్థాన్‌లో 298, గుజరాత్‌లో 606, ఛత్తీస్‌ఘర్‌లో 518, మధ్యప్రదేశ్‌లో 186, హర్యానాలో 600 మందికి కరోనా సోకినట్లు ఆయా రాష్ట్రప్రభు ≫2



మంగళవారం పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్


**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మన జాతీయ పతాకం స్వేచ్ఛా,స్వాతంత్ర్య భారత దేశ స్ఫూర్తికి పర్యాయపదంగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.అంతటి మహా గొప్ప పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య జాతి మరువలేని మహానీయులన్నారు. నిస్వార్థ స్వాతంత్ర సమరయోధునిగా వెంకయ్య దేశం కోసం తన జీవితాన్ని అర్పించారన్నారు. సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆవరణలో పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలు జరిగాయి,ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నివాళి అర్పించారు. అనంతరం "జాతీయ సమైఖ్యతలో మువ్వన్నెల జెండా.భారతీయ భాషా సాహిత్యంలో త్రివర్ణ పతాక ప్రతిఫలనాలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ విజయవాడలో 1921 మార్చిలో విజయవాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పింగళి వెంకయ్య ≫2

## అల్ జవహరి హతం



### అల్‌కాయిదా చీఫ్‌ను ఆరు నెలలు మాటువేసి మట్టుబెట్టిన అమెరికా
### ఇంటి బాల్కనీలో నిలబడిన జవహరిపై డ్రోన్‌లతో దాడి
### క్షిప ప్రయోగంతో హతమార్చినట్లు ప్రకటించిన బైడెన్
### లాడెన్ తర్వాత అల్‌కాయిదాకు నాయకత్వం వహించిన జవహరి

**కాబూల్,ఆగస్టు 2:** అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా చీఫ్ ఆయ్‌మన్ అల్‌జవహరిని అమెరికా సిఐఎ మాటువేసి మట్టుబెట్టింది. శనివారం రాత్రి 9.48 గంటలప్రాంతంలో అల్‌జవహరి కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉన్న తన ఇంటి బాల్కనీలో నిలుచుని ఉన్న సమయంలోనే సిఐఎ దళాలు డ్రోన్లసాయంతో ఆతడినిమట్టుపెట్టాయి. ఆల్ జవహరి మినహా మరెవ్వరికీ ఎలాంటిప్రాణహాని లేకుండా సిఐఎ జాగ్రత్తలుతీసుకుంది. ఆరునెలలపాటు జవహరి రాకపోకలు, ఆనుపానుల్లపై నిఘా ఉంచిన సిఐఎ చివరకు కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉంటున్నట్లు గుర్తించి అమెరికాకు నివేదికలు ఇచ్చింది. 9/11 దాడుల వ్యూహకర్తలుగాశనివారం రాత్రి అమెరికా కాలమానం ప్రకారం 9.48 గంటలకు అల్‌ఖైదా జవహరిపై రెండు క్షిపణులతో దాడిచేసి హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగా ప్రకటించారు. ఉన్న ఉగ్రనేతలను కట్టుదిట్టమైన ప్రణాళికలతో మట్టుబడెతున్న సిఐఎ తాజాగా అల్‌జవహరిని మట్టుబెట్టింది. అత్యంత భారీ రక్షణవలయంలో ఉన్నప్పటికీ ఒంటరిగా ఇంట్లోనే సిఐఎకు చిక్కన జవహిరిని మాటు వేసి హతమార్చిందనే చెప్పాలి. బాల్కనీలోకి వచ్చి నిలబడిచూస్తున్నసమయంలో రహస్య ఆయుధంతో దాడిచేసింది. ఏంజరిగిందో కూడా తాలిబన్లు తెలుసుకునే సమయానికే అక్కడినుంచి డ్రోన్లు అదృశ్యం అయ్యాయి. ఈక్షణంకోసమే అమెరికా సుమారు 20 ఏళ్లనుంచి ఎదురుచూస్తోంది. బిన్‌లాడెన్‌ను మట్టుబెట్టిన 11 ఏళ్లకు జవహరినీ అంతమొందించింది. లాడెన్‌తర్వాత అల్‌ఖైదా పగ్గాలను జవహరీ స్వీకరించాడు. తర్వాత కొన్ని నెలలకు ఆతడి కుటుంబం మధ్యప్రాచ్యంలోని ఒక సురక్షితప్రాంతానికివెళ్లినట్లు సిఐఎ గుర్తించింది. కచ్చితంగా ప్రదేశం తెలియక పోవడంతో అప్పటినుంచి వేచిచూస్తోంది. 2020లోనే జవహిరి అనారోగ్యంతో మరణించినట్లు ప్రచారం జరిగింది. అయితే తర్వాత 9/11 దాడు లకు 20 ఏళ్లపూర్తయిన సందర్భంగా జవహరి మాట్లాడే విడియోబయటకు రావడంతో నిఘా సంస్థలు మళ్లీ తమ దర్యాప్తు వేగంచేసాయి. జెరూసలెంను ఎట్టి పరిస్థితుల్లో యూదులకు దక్కనీయమని విడియోలో చెప్పాడు. అదే సమయంలో ట్విన్‌టవర్స్ దాడులను విడియోలో ప్రశంసించాడు. అయితే ఆ విడియో ఎక్కడినుంచి వచ్చిందో తెలుసుకోవడం చాలా కష్టం అయింది. ఆ తర్వాత ఏడునెలలకు అమెరికా నిఘా సంస్థలకు జవహరి ఆధారాలు లభించాయి. ఆతడు ఆతనిభార్య కుమార్తెలు ≫2



కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 58.33 కోట్లు |
| మరణాలు-64.22 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 13,734 |
| మరణాలు - 34 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 1054 |
| మృతులు -0 |



హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనున్న ఎవి రవీంద్రబాబు,డాక్టర్ విఆర్‌కె కృపాసాగర్,బండారు శ్యాంసుందర్, ఉటుకూరు శ్రీనివాస్, వరహాచక్రవర్తి, మల్లిఖార్జునరావు, డి.వెంకటరమణ

## హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జీలు

### కొలీజియం సిఫార్సులను ఆమోదించిన రాష్ట్రపతి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టుకు కొత్తగా ఏడుగురు న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియ ≫2



పింగళి వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# అల్ జవహరి హతం

≫కాబూల్‌లోని ఓభవనంలో ఉంటున్నట్లు కీలక సమాచారం లభించింది. ఆ ఇంట్లో ఉంటున్నది జవహరీ అని నిర్ధారించిన తర్వాత ఆలాంటి ఇంటిమోడల్‌ను అమెరికాలోతయారుచేసారు. తర్వాత శ్వేతసౌధంలోని సిచ్యువేషన్‌రూమ్‌కు తీసుకొచ్చారు. ఆ ఇంటివద్దే దాడిచేయాలని అప్పుడప్పుడు బాల్కనీలో కూర్చుంటాడని గుర్తించారు. ఆతడిపై దాడికి సంబంధించిన ప్రణాళిక మొత్తం అత్యున్నత అధికారుల్లో అతితక్కువ మందికి మాత్రమే తెలుసు.గతనెల 31వ తేదీ కాబూల్‌లోని భవనంలో జవహరి ఒంటరిగా బాల్కనీలో నిలబడి ఉన్నాడు. బాల్కనీలో ఉన్నది ఆతడేనని ప్రత్యేక అధికారి నిర్ధారించారు. వెంటనే అమెరికా సిఐఎకు చెందిన డ్రోన్,రెండుహెల్‌ఫైర్ క్షిపణులను ప్రయోగించింది.ఆదాడిలోనే అల్‌జవహరి హతుడయ్యాడు.

**జవహిరి ఒక్కటే లక్ష్యం...!:** దాడికి కొద్దివారాలముందు బైడెన్ నిఘా సంస్థలు కేబినెట్ అధికారులు సెక్యూరిటీ ఏజెన్సీలతో కీలక సమావేశాలునిర్వహించారు. కేవలం జవహరిని మాత్రమే టార్గెట్‌చేయాలని అమెరికా నిర్ణయించింది. మరెవ్వరికీ దాడిలో హాని జరక్కూడదని హెచ్చరించింది. జులై ఒకటవ తేదీ సిచ్యువేషన్‌రూమ్‌లో బైడెన్ ఈ ప్లాన్‌మొత్తం విన్నారు. ఆ తర్వాత గురువారం ఆపరేషన్‌కు తుది విడత అనుమతులు మంజూరుచేసారు. జవహరీపై మొత్తం 25 మిలియన్‌డాలర్ల రివార్డుకూడా ఉంది. అలాగే జవహరిని అంతంచేసేందుకు అవసరమైన ఆయుధం ఎంపికలోనూ జాగ్రత్తలుతీసుకున్నారు. భారీ పేలుళ్ల జరక్కుండా ప్రత్యేక హెల్‌ఫైర్ ఆర్9 ఎక్స్ మోడల్ క్షిపణిని ఎంపికచేసింది. వందపౌండ్ల బరువుండే క్షిపణిలో వార్‌హెడ్‌ప్రత్యేకించి ఉండదు. అత్యంతశక్తివంతమైన ఆరుబ్లేడులు ఉంటాయి. ప్రత్యేకించి పేలుడులేకుండా లక్ష్యాన్ని ఈ బ్లేళ్లు తునాతునకలుచేస్తాయి. ప్రస్తుతం జవహరిని ఈ బ్లేళ్లే ముక్కలుచేసాయని అంచనా. 2017లో తొలిసారిఈ ఆయుధం సీనియర్‌నాయకుడు అబూ బాకర్ అల్‌ఖయర్ తీమ్రసిపై వినియోగించారు. మస్రి సిరియాలోని ఒకనగరంలో కారులో వెళుతున్న సమయంలో కారుమధ్యభాగంలో మాత్రమే రంధ్రం ఉండి తద్వారా మస్రిని మట్టు బెట్టారు. 2019లో జమాల్ అల్ బద్విఅనే ఉగ్ర వాదినికూడా ఇదే ఆయుధంతో చంపేసారు. 2000వ సంవత్సరంలో అమెరికా నౌక యుఎస్ ఎస్ కోలేపై బాంబింగ్‌వేసాడు. వీటిని నింజా బాంబులులేదా ఫ్లయింగ్ జిన్సు అని పిలుస్తారు. ఒబామా హయాంలో సాధారణ పౌరులు మృతిచెం దకుండా ఆపరేషన్లు నిర్వహించేందుకు వీటిని వృద్ధిచేసారు.

**అల్‌జవహరి నివాసం హక్కాని నేతదే..!**

అల్‌ఖైదా అధినేత నివసిస్తున్న ప్రస్తుత కాబూల్ నివాసం హక్కాని నెట్‌వర్క్ కీలకనేత సిరాజుద్దీన్ హక్కానీదని తేలింది. ఆఫ్ఘనిస్తాన్‌లో భారత్, అమెరికన్లపై దాడుల్లో హక్కాని నెట్‌వర్క్‌దే కీలకపాత్ర. ప్రస్తుతం సిరాజుద్దీన్ హక్కాని తాలిబన్ ఇంటీరియర్ మంత్రిగాపనిచేస్తున్నారు. దాడిజరిగిన వెంటనే హక్కాని నెట్‌వర్క్‌క సభ్యులు ఆ ప్రాంతాన్ని సీల్‌చేసారు. జవహరి కుటుంబసభ్యులను మరో ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఆ ఇంటిపైదాడి జరిగినప్రదేశాన్ని కవర్లతో కప్పేసారు. ఈ దాడి జరిగిన ఇల్లు ఆఫ్ఘనిస్తాన్‌లో అత్యంత భద్రతా పూరకమైన షేర్పూర్ ప్రాంతంలో ఉంది. ఇక్కడే తాలిబన్ కీలక నేతలందరూ నివసిస్తున్నారు.

# శాశ్వత సంచార న్యాయశాలలు

≫ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు, సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలాజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు,ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామన్నారు.ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామన్నారు. కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్టింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.

గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.26లక్షల కిలో మీటర్లు ఏరియా రాష్ట్రంలో 17,460 గ్రామాలు,47,861 ఆవాసాల (హ్యాబిటీషన్స్)కు సంబంధించి సమగ్ర సర్వేకు ప్రామాణిక యాజమాన్య విధానం(ఎస్ఓపీ)ని రూపొందించినట్లు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు.సమగ్ర భూసర్వే విషయంలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకూడ దన్నారు. ఇప్పటికి 600 గ్రామాల వరకు డ్రోన్లతో సర్వే పూర్తి చేసామన్నారు.ఆ మేరకు ఛాయా చిత్రాలు సేకరించామన్నారు.సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సీఎస్ సమీర్‌శర్మ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజేయ్ కల్లాం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయి ప్రసాద్, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ ఎస్ సీఎస్ రజత్ భార్గవ్, గ్రామ,వార్డు సచివా లయాల శాఖ ఎస్‌సీఎస్ అజయ్‌జైన్, భూవివాదాల పరిష్కారరికార్డుల కమిషనర్ సిద్దార్ధ జైన్, సీసీఎల్‌ఏ కార్యదర్శి అహ్మద్‌బాబు, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

≫స్వరాజ్య జెండా రూపకల్పన గావించి మహాత్మాగాంధీజీకి అందించారన్నారు.ఈ నెల 13వ తేది నుంచి 15వ తేది వరకు తిరంగాను ఇంటికి తీసుకుని వచ్చి ప్రతి నివాసంపైన పతాకావిష్కరణ చేయాలని ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఆదరించాలన్నారు.

ఇంటింట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడమే పింగళి వెంకయ్యకు నిజమైన నివాళి అన్నారు.శాసన సభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు ఆర్.నరసాయమ్మ, సాహిత్య అకాడమీ ప్రతినిధులు శివారెడ్డి, డాక్టర్ కె.శ్రీనివాస రావు, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జీలు

≫మించారు.ఇటీవలసుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఏడుగురు న్యాయాధికారులకు పదోన్నతిని కల్పించి హైకోర్టు జడ్జిలుగా నియమించాలని నిర్ణయించారు. ఆ మేరకు కొలిజీయం రాష్ట్రపతికి సిఫార్సును పంపించారు.అందుకు రాష్ట్రపతి ద్రౌపది ఆమోదం తెలిపారు.కొలిజీయం పదోన్నతి కల్పించిన న్యాయాధికారుల్లో అడుసుమిల్లి వెంకట రవీంద్రబాబు, వక్కలగడ్డ రాధాకృష్ణ, కృపాసాగర్, బండారు శ్యాంసుందర్, ఊటుకూరు శ్రీనివాస్.బొప్పన వరాహ లక్ష్మీనంసింహ చక్రవర్తి,తల్లప్రగడ మల్లిఖార్జునరావు, దుప్పల వెంకటరమణలు ఉన్నారు. కొలిజీయం పంపిన సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించిన నేపథ్యంలో వారంతా ఏపీ హైకోర్టులో నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# బాగా తగ్గిన కరోనా కేసులు

≫ త్వాలు ప్రకటించాయి. ఇక బీహార్‌లో 125, తెలంగాణలో 771, పంజాబ్‌లో 272, అస్సాంలో 508, జమ్ముకాశ్మీర్‌లో 397, ఉత్తరాఖండ్‌లో 275,జార్ఖండ్‌లో 140, హిమాచల్‌ప్రదేశ్‌లో 859, మిజోరమ్‌లో 337, త్రిపురలో 178మందికి కరోనాసోకింది. రోజువారి పాజిటివిటీరేటు 3.34 శాతంగా ఉంటే వారం ప్రాతిపదికనచూస్తే 4.79శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.48శాతం కాగా మరణాలరేటు 1.20శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. దేశం మొత్తంగా ఇప్పటివరకూ 204.6 కోట్లమందికి కరోనా టీకాడోసులు వేసినట్లు కేంద్రం వెల్లడించింది.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:146 | DAY - KUIL SERIES Dr No:146 |
| 1st Prize Rs.100000/- 352426 | 1st Prize Rs.100000/- 967982 |
| 2nd Prize Rs.7000/- 30247 | 2nd Prize Rs.7000/- 71246 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06555 12471 20792 26411 72111 | 01173 07444 10942 25397 39063 |
| 76378 78147 80311 84041 98883 | 47139 49296 65783 80464 91421 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2919 4354 5395 5751 6209 6269 6854 | 2806 3087 3316 4224 4296 5508 5750 |
| 7396 8901 9483 | 6751 7142 8944 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0067 1869 3655 4367 4884 5991 6921 | 0743 1683 2212 2441 2475 6837 6890 |
| 7897 8082 9496 | 7656 8286 8903 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1606 2736 4355 5828 7017 8315 | 0045 2142 3876 5359 6409 7786 9471 |
| 0153 1610 2981 4361 5871 7127 8586 | 0078 2611 4032 5401 6441 7993 9497 |
| 0160 1637 3017 4409 5909 7155 8960 | 0177 2679 4070 5519 6505 8338 9515 |
| 0352 1684 3047 4478 5953 7234 8994 | 0240 2702 4097 5521 6508 8410 9536 |
| 0454 1741 3114 4569 5983 7247 9081 | 0485 2765 4178 5524 6595 8704 9600 |
| 0466 1776 3121 4677 6094 7259 9203 | 0634 2839 4244 5656 6929 8750 9608 |
| 0515 1913 3177 4919 6135 7354 9270 | 0643 2979 4387 5770 6930 8879 9623 |
| 0773 2015 3219 4974 6200 7487 9375 | 0853 3036 4519 5780 7061 8910 9646 |
| 1006 2323 3227 5051 6294 7575 9524 | 0904 3133 4646 5964 7108 8981 9854 |
| 1076 2337 3273 5223 6754 7693 9904 | 0985 3190 4755 6046 7242 9004 9865 |
| 1116 2436 3391 5353 6830 7935 | 1170 3210 4942 6085 7277 9005 |
| 1143 2479 3423 5383 6849 7965 | 1239 3236 5047 6214 7362 9017 |
| 1211 2486 3788 5385 6851 8139 | 1250 3433 5189 6236 7413 9081 |
| 1292 2591 4145 5558 6909 8145 | 1798 3449 5228 6373 7458 9171 |
| 1493 2669 4245 5743 6977 8240 | 2045 3614 5294 6399 7543 9318 |

**ROSA DEER SUPER TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:146 | DAY - DEER SERIES Dr No:146 |
| 1st Prize Rs.100000/- 162439 | 1st Prize Rs.100000/- 878753 |
| 2nd Prize Rs.7000/- 58403 | 2nd Prize Rs.7000/- 26875 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14725 27773 35257 52598 54343 | 00077 08863 15624 22935 26802 |
| 54804 57264 63340 64429 93271 | 27769 32764 79948 82858 96208 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1103 1249 2809 3951 4669 6192 6423 | 0305 0426 1424 2012 4481 5200 5443 |
| 7851 8813 9460 | 5687 8523 9284 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1002 1234 1380 2136 2468 3895 4809 | 1287 3228 3368 3703 4194 4975 5414 |
| 6260 8098 9161 | 5712 8588 8736 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1796 2992 4097 6018 7263 8605 | 0017 1331 3016 4376 6343 7707 9232 |
| 0328 1851 3106 4495 6141 7437 8716 | 0168 1573 3068 4453 6377 7775 9256 |
| 0532 1857 3199 4591 6302 7447 8868 | 0213 1605 3088 4659 6416 8009 9374 |
| 0533 1957 3260 4642 6421 7552 8965 | 0333 1625 3139 4863 6485 8016 9450 |
| 0556 2193 3274 4746 6435 7568 9089 | 0342 1629 3143 4986 6598 8068 9497 |
| 0592 2445 3297 4796 6441 7583 9372 | 0600 1669 3167 5193 6717 8259 9744 |
| 0621 2503 3308 5114 6449 7789 9374 | 0664 2039 3439 5244 6806 8277 9751 |
| 0759 2563 3396 5130 6583 7890 9531 | 0781 2463 3547 5531 6904 8304 9808 |
| 0919 2599 3417 5358 6629 7891 9598 | 0835 2605 3559 5592 7239 8378 9941 |
| 1175 2635 3476 5709 6732 7972 9817 | 0937 2632 3646 5705 7246 8724 9983 |
| 1226 2680 3563 5717 6757 7994 | 0973 2665 3801 5731 7287 8859 |
| 1486 2717 3640 5835 7026 8004 | 1007 2689 3880 5976 7361 8916 |
| 1540 2845 3647 5840 7076 8097 | 1104 2696 4021 6007 7410 8973 |
| 1591 2866 3931 5846 7124 8128 | 1122 2913 4147 6245 7540 9060 |
| 1679 2947 4053 5919 7194 8370 | 1224 2920 4218 6248 7697 9177 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:146 | DAY - VAIRAM SERIES Dr No:5 |
| 1st Prize Rs.100000/- 525471 | 1st Prize Rs.50000/- 759285 |
| 2nd Prize Rs.7000/- 62837 | 2nd Prize Rs.7000/- 03895 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08251 08942 11887 18830 19160 | 12193 17955 46064 47225 52612 |
| 55835 68822 69813 85506 98542 | 69420 75076 75284 82337 91795 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1215 1763 5254 5577 5906 6661 7758 | 1023 1931 2448 3744 4558 5250 8532 |
| 7926 8528 8650 | 8755 9196 9671 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0573 1158 2010 2058 3818 5277 6470 | 0383 1784 2218 2418 3261 4872 4904 |
| 7315 8623 9713 | 5890 5955 7261 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1484 2522 3924 5788 7829 9327 | 0044 1325 2971 4411 6238 7682 9243 |
| 0105 1676 2704 4022 5822 7902 9483 | 0084 1392 3410 4422 6251 7729 9297 |
| 0125 1757 2791 4128 5885 7962 9500 | 0091 1501 3534 4730 6268 7950 9353 |
| 0190 1773 2805 4322 5958 8073 9529 | 0214 1718 3629 4789 6342 7968 9423 |
| 0248 1801 2817 4579 6131 8167 9625 | 0289 1761 3660 4800 6525 8296 9580 |
| 0250 1975 2923 4663 6237 8182 9770 | 0370 1791 3667 5430 6538 8529 9609 |
| 0391 2030 2935 4675 6271 8675 9856 | 0570 1849 3714 5478 6863 8718 9622 |
| 0453 2068 2944 4854 6363 8714 9928 | 0650 1885 3993 5515 6999 8727 9638 |
| 0715 2080 3077 4940 6558 8746 9929 | 0661 2018 4060 5542 7063 8734 9733 |
| 0959 2113 3237 4960 6706 8790 9933 | 0843 2190 4119 5569 7332 8821 9828 |
| 0965 2240 3280 5253 6760 8842 | 0967 2220 4207 5704 7399 8952 |
| 1123 2260 3314 5320 6786 8869 | 1089 2487 4279 5842 7481 8981 |
| 1316 2345 3335 5564 7335 9096 | 1198 2591 4335 6131 7503 9037 |
| 1327 2354 3694 5683 7612 9141 | 1235 2672 4377 6179 7588 9069 |
| 1358 2501 3834 5759 7685 9158 | 1247 2910 4384 6200 7601 9126 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:146 | DAY - MANI SERIES Dr No:5 |
| 1st Prize Rs.50000/- 485137 | 1st Prize Rs.50000/- 568396 |
| 2nd Prize Rs.7000/- 71178 | 2nd Prize Rs.7000/- 14614 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01437 02341 23076 41368 48065 | 17416 19459 19824 30360 44492 |
| 50852 50973 78762 79996 95222 | 48776 76840 77510 87282 96670 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0462 0805 1908 2933 3577 3785 3982 | 2371 2788 3702 4172 4282 4785 5130 |
| 6223 7600 8219 | 6121 8233 9240 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0863 2542 2687 2993 5612 6619 7173 | 1603 4298 4810 5321 5759 6063 6305 |
| 8498 8862 9913 | 7027 8117 9244 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 1329 2822 4943 6057 7482 8934 | 0089 1267 3033 4967 6227 7495 9215 |
| 0141 1351 2959 5155 6157 7505 9238 | 0174 1384 3049 4973 6326 7658 9300 |
| 0155 1536 3051 5323 6214 7587 9290 | 0372 1457 3179 5029 6340 7695 9400 |
| 0191 1606 3149 5327 6274 7660 9348 | 0660 1913 3253 5064 6434 7704 9485 |
| 0207 1646 3236 5406 6344 7669 9528 | 0663 1946 3254 5256 6624 7786 9505 |
| 0244 1666 3386 5435 6481 7940 9538 | 0675 2117 3580 5270 6664 7855 9527 |
| 0379 1812 3730 5491 6605 8069 9577 | 0689 2136 3844 5402 6781 7920 9657 |
| 0389 1846 3833 5495 6631 8073 9587 | 0752 2228 3902 5574 6908 8028 9795 |
| 0589 1965 4155 5568 6636 8201 9624 | 0894 2397 4089 5665 7074 8449 9807 |
| 0593 2102 4656 5618 6974 8296 9696 | 0949 2451 4170 5866 7101 8501 9833 |
| 0607 2301 4664 5657 7120 8425 | 0976 2528 4227 5892 7139 8732 |
| 0830 2426 4714 5695 7215 8601 | 0998 2533 4288 5899 7146 8939 |
| 1064 2539 4749 5809 7222 8764 | 1099 2565 4684 5904 7160 9051 |
| 1126 2588 4865 5815 7269 8840 | 1159 2695 4832 5906 7439 9166 |
| 1286 2731 4897 5978 7328 8876 | 1202 2841 4932 6025 7462 9205 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:146 | DAY - VISHNU SERIES Dr No:146 |
| 1st Prize Rs.50000/- 546178 | 1st Prize Rs.50000/- 758284 |
| 2nd Prize Rs.7000/- 32219 | 2nd Prize Rs.7000/- 52389 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05547 08848 12138 17665 29747 | 04138 11297 12790 33721 38081 |
| 59786 74120 79198 79893 93948 | 45369 70095 71348 79730 88056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0317 1072 1383 1771 2296 4074 4098 | 0091 0285 0393 2156 2914 4818 5051 |
| 6620 8514 9756 | 7263 8290 9697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1522 2702 3094 3314 4226 4490 5338 | 0143 1219 1913 3475 3853 4475 6196 |
| 6138 6899 7415 | 6689 7513 8264 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 0991 2974 5190 6093 7232 8879 | 0114 1346 2923 4358 6003 7101 9061 |
| 0282 1048 3104 5222 6175 7275 9050 | 0123 1440 2988 4610 6061 7111 9084 |
| 0285 1167 3249 5279 6207 7390 9174 | 0133 1509 3016 4661 6215 7426 9152 |
| 0293 1312 3336 5426 6267 7603 9193 | 0160 1763 3246 4819 6241 7500 9199 |
| 0303 1458 3417 5432 6311 7736 9214 | 0284 1807 3580 4858 6383 7631 9587 |
| 0469 1577 3455 5512 6312 7846 9305 | 0445 1888 3581 4929 6539 7643 9715 |
| 0518 1681 4034 5629 6331 8085 9652 | 0522 1931 3663 4953 6561 7674 9840 |
| 0573 1682 4188 5644 6407 8304 9710 | 0640 1980 3680 5091 6581 7678 9875 |
| 0574 1735 4329 5675 6649 8363 9835 | 0658 2015 3745 5217 6597 8211 9880 |
| 0580 1821 4480 5754 6688 8373 9909 | 0947 2138 3792 5485 6613 8225 9984 |
| 0625 2024 4528 5842 6707 8565 | 1051 2239 3997 5601 6630 8360 |
| 0653 2150 4666 5853 6973 8650 | 1157 2412 4048 5644 6812 8477 |
| 0676 2322 4716 5864 7133 8711 | 1170 2494 4230 5647 6920 8626 |
| 0763 2462 4804 6048 7167 8780 | 1268 2810 4303 5688 6967 8659 |
| 0890 2700 5056 6073 7207 8867 | 1338 2838 4319 5719 7023 8920 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:02/08/22**

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:146 | DAY - LION SERIES Dr No:5 |
| 1st Prize Rs.50000/- 153876 | 1st Prize Rs.50000/- 241706 |
| 2nd Prize Rs.7000/- 75903 | 2nd Prize Rs.7000/- 63963 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18482 29447 31611 42349 42940 | 17533 28607 39877 41516 52276 |
| 53534 64419 75341 86934 97725 | 63452 74731 85120 85967 96460 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0248 0301 0375 0378 1530 2341 3477 | 0982 1976 2887 3126 3444 4100 5805 |
| 4954 5172 5926 | 7005 7483 9759 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1101 1640 2593 4464 5879 7475 7722 | 0158 0264 1070 1830 2715 3326 4129 |
| 8879 8941 9398 | 4348 6636 9545 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0061 1799 2976 4003 5018 7207 9148 | 0122 1270 2885 4049 5635 7232 8683 |
| 0169 1889 3022 4018 5023 7215 9230 | 0195 1506 2933 4097 5815 7426 8712 |
| 0285 2042 3118 4129 5859 7338 9306 | 0216 1645 2934 4269 6049 7579 8766 |
| 0442 2055 3149 4164 5898 7416 9332 | 0258 1693 3168 4287 6071 7793 8815 |
| 0444 2136 3367 4171 6154 7610 9334 | 0639 1744 3242 4323 6136 7825 8987 |
| 0456 2247 3387 4567 6218 7858 9491 | 0666 2085 3250 4600 6141 7986 9213 |
| 0460 2304 3570 4690 6429 7861 9654 | 0682 2090 3395 4736 6458 8011 9485 |
| 0735 2421 3605 4763 6563 7877 9766 | 0697 2278 3479 4841 6557 8018 9631 |
| 0813 2560 3667 4775 6625 8075 9828 | 0768 2516 3558 4865 6607 8070 9682 |
| 0863 2687 3676 4826 6639 8195 9996 | 0784 2535 3747 4889 6762 8175 9767 |
| 1013 2691 3710 4889 6719 8288 | 0868 2553 3822 4969 6836 8366 |
| 1068 2725 3759 4902 6792 8414 | 0967 2689 3928 5070 6983 8386 |
| 1493 2771 3806 4945 6868 8596 | 1137 2702 4016 5195 7012 8488 |
| 1656 2856 3825 4977 6966 8627 | 1202 2753 4022 5238 7024 8645 |
| 1702 2858 3854 5016 7087 8806 | 1262 2807 4035 5335 7115 8660 |



టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానికి జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

## సిఎం జగన్‌ను కలిసిన టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని మంగళవారం కలుసుకున్నారు.ఈ సందర్భంలో ముందుగా సీఎం జగన్మోహనరెడ్డిని టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నాని సత్కరించారు.జ్ఞాపికను అందజేసారు.ఏపీ ప్రభుత్వం తరపున టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానిని సీఎం జగన్ సన్మానించారు.రాష్ట్రంలో టెక్ మహేంద్ర పెట్టుబడులు.పారిశ్రామీక దిశలో రాష్ట్రానికి వచ్చే వారికి ప్రభుత్వం అందించే సహకారం తదితరంశాలను సీఎం జగన్ టెక్ మహేంద్ర ఎండీ.సీఈవో సీపీ గుర్నానికి వివరించారు.పెట్టుబడులు.స్ధానికులకు ఉపాధి కల్పన తదితరంశాల్లో టెక్ మహేంద్ర ఏపీ సహకరిస్తోందని ఆ సంస్థ ఎండీ.సీఈవో సీపీ గుర్నాని స్పష్టం చేసారు.

# పింగళి వెంకయ్యకు సిఎం జగన్ నివాళి

≫ పింగళి వెంకయ్య 146జయంతి ఉత్సవాలను ప్రారంభించారు.త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆయన విగ్రహానికి ఘన నివాళిని అర్పించారు.పింగళి వెంకయ్య జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.భారత సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ళ మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రించిన పింగళి వెంకయ్య చిత్రపటాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించి స్వయంగా జాతిపిత మహ్మాతాగాంధీకి అందించారన్నారు.ఆయన రూపొందించిన జాతీయ పతాకం మన దేశ ఖ్యాతిని విశ్వవిఖ్యాతం చేసిందన్నారు.తెలుగువారి దూరదృష్టికి, సంఘీభావతకు,సమన్వయతకు,సమైక్యతకు వెంకయ్య ఆలోచనా విధానం అద్దం పట్టిందన్నారు,ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికి మరువదన్నారు,.ఆ మహానీయుని స్మృతికి నివాళి అని వ్యాఖ్యానించారు. తెలుగుబిడ్డగా వెంకయ్యను చరిత్ర ఎన్నటికి మరువదన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్తు. అటవీ, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు(ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారులు జీవీడీ కృష్ణమోహన్, శాసనమండలి తలశిల రఘురామ్, ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్‌శర్మ, రెవెన్యూ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ,సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, సీఎంవో అధికారులు.పోలీసు అధికారులు పాల్గొన్నారు. ట్వీటరు వేదికగాను ముఖ్యమంత్రి జగన్ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో వెంకయ్య పాత్రను కొనియాడారు.

## మంకీపాక్స్ కేసులు

≫ నియంత్రించిన విధానంతో భారత్‌కు అనుభవం పెరిగిందని,మరే ఇతర వైరస్ వ్యాప్తిని అయినా ముందస్తు వ్యూహంతో కట్టడిచేయగలమని మాండవీయ తెలిపారు. మొట్టమొదటిమంకీపాక్స్ కేసు మేనెలలో గుర్తించారని, అప్పటినుంచే వైరస్ కట్టడికి కార్యాచరణ ప్రారంభించినట్లుతెలిపారు. కేరళలో జులై14వ తేదీ మంకీపాక్స్ కేసు వచ్చిందని, అంతకుముందు మే ఒకటవ తేదీ కూడా అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేసిందన్నారు. మంకీపాక్స్ లక్షణాలు, వైరస్ ఉధృతిపై అవగాహనన ఉపెంపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ వివరాలప్రకారం మొత్తం 18వేలకుపైగా మంకీపాక్స్ కేసులు ప్రపంచంలో ఉన్నాయని, మొత్తం 78 దేశాలకు ఈ వైరస్ విస్తరించిందని, గతనెల 27వ తేదీనాటికి ప్రపంచ వ్యాప్తంగా ఐదుగురు చనిపోయినట్లు వెల్లడించిన అంశాన్ని కేంద్ర మంత్రి స్పష్టం చేసారు.

## ఎన్నికలకు ఎదురు సన్నాహం!

≫ వర్గాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా తమను పట్టించుకోవడం లేదంటూ కొందరు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను బహిర్గతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి నేరుగా కార్యకర్తలతో సమావేశం కావాలని నిర్ణయించిన అంశం తెలిసిందే. అయితే... ఆ 50 మంది కూడా ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులో లేదా సమన్వయకర్తలకు చెందిన అనుచరులకే అవకాశం వుంటుంది కానీ... పార్టీలో చిత్తుశుద్ధితో పనిచేసే కార్యకర్తలకు అవకాశముండదనే వాదన వినిపిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పార్టీపై కార్యకర్తల మనోగతం తెలుసుకోవాలనే యోచనలో సీఎం వున్నట్టు తెలుస్తోంది. పట్టున్న కార్యకర్తలతో పాటు పార్టీ పట్ల చిత్తశుద్ధి వున్న కార్యకర్తలు, కష్టాల్లో వున్నప్పుడు పార్టీతో నడిచిన కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ కార్యకర్తల ఎంపికను కూడా ఆచితూచి చేపడు తున్నట్టు సమాచారం.

## మరో 2వేల కోట్ల అప్పు

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు దగ్గర సెక్యూరిటీ బాండ్లు వేలం వేసి రూ.రెండు వేల కోట్లు అప్పు తీసుకుంది.అందులో రూ.1000 కోట్లు 12 ఏళ్ళకు 7.72 శాతం వడ్డీకి తీసుకుంది.మరో రూ.1000 కోట్లు 20 ఏళ్ళకు 7.82శాతం వడ్డీకి రుణంగా తీసుకుంది.ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలల్లో రూ.20వేల కోట్లు రుణంగా తీసుకుని వచ్చింది.ఇది అధిక మొత్తమేనని ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో ఏపీ ప్రభుత్వానికి ఇంకా రూ. 20వేల కోట్లు మాత్రమే బాండ్ల వేలం ద్వారా సమీకరించే అవకాశం ఉంది.ఇలా చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వంపై అధికవడ్డీతో కూడిన రుణ భారం పెరుగుతుందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

**వారం - వర్జ్యం**

3-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
షష్ఠి రా.1-42; హస్త మ.3-52
వర్జ్యం రా.11-49 ల 1-24
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ



# పింగళి పేరిట పోస్టల్‌స్టాంపు విడుదల

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** జాతీయ జెండా రూపకర్త, తెలుగుతేజం పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో ఘనంగా ఘర్‌ఘర్‌తిరంగా ఉత్సవ్ వేడుకలుజ.రిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఈ కార్యక్రమంలో కేంద్రం నివాళి అర్పించింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పింగళిపేరుతో పోస్టల్‌స్టాంపును విడుదలచేసారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో ఈ స్టాంపును విడుదలచేయడంతోపాటు హర్‌ఘర్‌తిరంగా పాటను కూడా ఈసందర్భంగా ఇదే వేదికపై విడుదల చేసారు.



పింగళి వెంకయ్య చిత్రాల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న సిఎం జగన్ తదితరులు

# తెలంగాణలో కొత్తగా 1054 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 1054 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,21,671పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 44,202మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,87,821మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,11,568మంది కోలుకోగా (98.77శాతం)మంగళవారం 795మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5992కు చేరింది.మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 396 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో9,భద్రాద్రి కొత్తగూడెంలో6,జగిత్యాలలో5, జనగామ్‌లో17, జయశంకర్ భూపాలపల్లిలో3,జోగులాంబ గద్వాలలో9,కామారెడ్డిలో6, కరీంనగర్‌లో46, ఖమ్మంలో 35,కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో3,మహబూబ్‌నగర్‌లో24, మహబూబాబాద్‌లో26, మంచిర్యాలలో 31,మెదక్‌లో13,మేడ్చల్ మల్కాజిగిరిలో60,ములుగులో9,నాగర్‌కర్నూలులో7, నల్లగొండలో49, నారాయణ్‌పేటలో2,నిర్మల్‌లో1,నిజామాబాద్‌లో21,పెద్దపల్లిలో35, రాజన్నసిరిసిల్లలో36, రంగారెడ్డిలో60, సంగారెడ్డిలో29, సిద్దిపేటలో30,సూర్యపేటలో19,వికారాబాద్‌లో9,వనపర్తిలో3,వరంగల్ రూరల్‌లో8, హన్మకొండలో27, యాదాద్రి భువనగిరిలో20 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు లాభిస్తాయి.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. నూతన వాహన యోగం.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్వగృహ ఆలోచనలు ఫలించే సూచన.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మీనం:** మొండి బకాయిలు వసూలు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# 'స్వచ్ఛ తిరుమల'లక్ష్యం!

## బాలాజీనగర్‌లో చెత్తాచెదారం తొలగింపు

**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సుందరమైన పవిత్ర క్షేత్రంగా, స్వచ్ఛతిరుమలగా పేరుగడించిన చోట మరింత స్వచ్ఛతను పాటించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్థానికులు నివాసముండే ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. శ్రమదానం పేరుతో మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు ఏకంగా ఐదుగంటలపైగానే తిరుమల బాలాజీనగర్ ప్రాంతాన్ని స్వచ్ఛందంగా పరిశుభ్రం చేసి అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, నిరుపయోగంగా పడివున్న వస్తువులును తొలగించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇందుకు టిటిడిలోని ఆరోగ్యవిభాగం, పారిశుధ్యవిభాగంతోబాటు ఇంజనీరింగ్, స్థానికప్రజలు కూడా వాలంటరీగా ముందుకు కదిలారు. సుమారు 200మందితో తిరుమల బాలాజీనగర్ ప్రాంతాన్ని మరింత శుభ్రం చేశారు. నివాసముంటున్న ఇళ్ళ ముందు మురికికాలువల శుభ్రం, నిరుపయోగంగా ఇంటి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం వస్తువులను తొలగించారు. వీటన్నిటినీ ఓ వాహనంలో వేసి తరలించారు. సాధారణంగా టిటిడిలో, తిరుమలలో విధులు నిర్వహించే అధికారులు ఎవరూ కూడా బాలాజీనగర్‌వైపు కన్నెత్తిచూడదరు. ఒకవేళ ఏదేని కార్యక్రమాలకు హాజరైనా నామమాత్రంగా వెళ్ళిపోయేవారు. అయితే తాజా ఇఓ ధర్మారెడ్డి స్థానికులుంటున్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛతిరుమల లక్ష్యంగా బాలాజీనగర్‌లో ప్రతి ఇంటి ముందు శుభ్రం చేయించారు. బాలాజీనగర్ మరింత స్వచ్ఛతగా తయారైంది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఎస్టేట్‌విభాగం అధికారి మల్లిఖార్జున, విజిఓ బాలిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాయలసీమలో సాగు,తాగునీటి ఉద్యమం

## బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి



**తిరుమల, ఆగస్టు 2ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే ప్రజా ఉద్యమం చేపడతామని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. 75సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తోందని, రాష్ట్రంలో కూడా ప్రతి ఇంటిపై త్రివర్ణపతాక జెండా ఎగురవేయాలని కోరారు. ఇందుకు బిజెపి నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వం తరహాలో రాష్ట్రప్రభు త్వం కూడా మహనీయుల చరిత్రను భావితరాలకు గుర్తుచేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అజాది కా అమృతోత్సవ్ పేరుతో ఉత్సవాలను జరుపు కుంటున్నామన్నారు. లోన్ యాప్‌కు వ్యతిరేకంగా రాష్ట్రప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలని విష్ణువర్థన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆయన బిజెపి యువమోర్చా అధ్యక్షుడు తేజస్వి సూర్యతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలో విఐపిబ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు టిటిడిఇఓ ధర్మారెడ్డిని కలసి వీరు ఛత్రపతి శివాజీని అవమానపరచకుండా చూడాలని కోరారు.




# ప్రత్యేక రాకెట్ ప్రయోగ వీక్షణకు సందర్శకులకు అనుమతి

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 7న ఉదయం జరగనున్న ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగ వీక్షణకు సందర్శకులకు అనుమతి ఇస్తున్నారు. ఇస్రో, షార్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. ఆ రోజు ఉదయం 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మొదటి రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఆజాది కీ అమృత్ మహోత్సవంలో భాగంగా 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాల నడుమ ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం మైక్రో శాట్ 2ఎతో పాటు స్టుడెంట్ శాటిలైట్ ఆజాది శాట్‌ను కూడా అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఈ సందర్భంగా శ్రీహరికోటలో గార్డెన్ లాంచ్ యు గ్యాలరీ, స్పేస్ మ్యూజియంలను సిద్ధం చేస్తున్నారు. గార్డెన్‌లో పిల్లలు, పెద్దలు విహరించడానికి, అంతరిక్ష విజ్ఞానం గురించి తెలుసుకోవడానికి అవసరమైన ఫొటోలు, సమాచారం ఏర్పాట్లు చేస్తున్నారు. గత రాకెట్ ప్రయోగ సమయంలోనే వీక్షకులు తిలకించేందుకు లాంచ్ యు గ్యాలరీని సిద్ధం చేసిన షార్ అధికారులు ఇప్పుడు మరింత మందిని ఇక్కడికి రప్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇస్రో చరిత్రలో మినీ రాకెట్ల నుంచి ఎస్ఎల్‌వీ, ఎఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జిఎస్ఎల్‌వీ, మార్క్3, ప్రస్తుత ఎస్ఎస్ఎల్‌వీ సిరీస్‌లకు సంబంధించిన రాకెట్ల నమూనాలు, వివిధ కీలక ఉపగ్రహాల ఛాయాచిత్రాలను స్పేస్ మ్యూజియంలో ఉంచుతున్నారు. భారతీయ అంతరిక్ష కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ ఆరు అంశాల మీద అవగాహన కల్పించే విధంగా స్పేస్ మ్యూజియంలో ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువ మందిని రాకెట్ ప్రయోగ వీక్షణ కోసం గ్యాలరీకి రప్పించి అక్కడ విసుగు లేకుండా కార్యక్రమాలు చేపడతారు. వీక్షకులకు అవసరమైనంత వినోద కార్యక్రమాలు, ఆహార సరఫరా కూడా సిద్ధమవుతున్నాయి.

# ద.మ.రైల్వే ట్రాఫిక్ అధికారులకు పదోన్నతులు..స్థాన చలనం

## విజయవాడ సీనియర్ డిఎస్ఓగా వెంకటేశ్వర్లుకుపదోన్నతి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్, వాణిజ్య విభాగాలలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతి కల్పించడంతోపాటు ఖాళీల ప్రాతిపదికన వారికి బదిలీలు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజయవాడ సీనియర్ డిఎస్ఓగా పనిచేస్తున్న పివిఎన్ రవికుమార్‌ను జోనల్ ప్రధాన కేంద్రాల్లో ట్రాఫిక్ విభాగం డిప్యూటీ సిఎస్ఓగా నియమించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లు డిఓఎంగా సీనియర్‌స్కేల్‌లో పనిచేస్తున్న టి.వెంకటేశ్వర్లకు జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి, విజయవాడ, సీనియర్ డిఎస్ఓగా బదిలీ చేశారు. జోనల్ వాణిజ్య విభాగంలో ఎస్‌సిఎంగా పనిచేస్తున్న జె.సుఖేష్‌దీపక్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి పాసింజర్ మార్కెటింగ్ విభాగం డిప్యూటీ, సిసిఎంగా సర్దుబాటు చేశారు.

# ప్రైవేటు బస్సు బోల్తా: ఆరుగురికి గాయాలు

**దొరవారిసత్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దొరవారిసత్రం మండలం కృష్ణాపురం గ్రామ సమీపంలో మంగళవారం జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు బోల్తా పడి ఆరుగురికి గాయాలయ్యాయి. స్థానికపోలీసుల కథనం మేరకు హైదరాబాద్ నుంచి చెన్నైకి వెళుతున్న షమసర్దార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఓవర్ టేక్ చేస్తూ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా, ఒక్కసారిగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆరుగురిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం చెన్నై, నెల్లూరులకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నాయుడుపేట సీఐ సోమయ్య సంఘటన స్థలానికి చేరుకొని బోల్తా పడినబస్సును పరిశీలించారు. అనంతరం రోడ్డుకు అడ్డుగాపడి ఉన్న బస్సును క్రేన్ సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



# రైతుల అభ్యున్నతే ధ్యేయం కావాలి

## రాష్ట్ర హోంశాఖమంత్రి తానేటి వనిత

**కొవ్వూరు (నరసాపురం) - ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం అభ్యున్నతికోసం వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేయాలని రాష్ట్రహోంశాఖామంత్రి తానేటి వనిత అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం దొమ్మేరులో జరిగిన సొసైటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో సొసైటీ నూతన కమిటి ప్రమాణ స్వీకారం చేసారు. చైర్‌పర్సన్ ముదునూరి నాగరాజు (బాబి) ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరపతి సంఘాలు కేవలం రుణాలివ్వడం వసూలుచేయడం కాకుండా రైతుల అభ్యున్నతికి సొసైటీ పురోగతికి కృషిచేయాలని కోరారు. ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ నూతన ఛైర్మన్ నాగరాజు రైతులకు అండగా నిలవాలన్నారు. తనకు లభించిన పదవి ద్వారా సొసైటీకి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు.



**ఉత్సాహంగా జెండాపండుగ:** ఆజాది కా అమృత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంత్రి తానేటి వనిత కొవ్వూరులో ఆర్డీవో కార్యాలయం వద్ద తిరంగ పండుగలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తి కలిగివుండాల న్నారు. ఈ సంద ర్భంగా త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంక య్యను స్మరిస్తూ ఆయన రూపొందించని జెండా కింద దేశం ఈ 72 ఏళ్లల్లో ఎన్నో మైలురాళ్లను దాటిందన్నారు. వెంకయ్య కృషిని అభినందించారు.

# పెద్దాసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం

## హెచ్‌డిఎస్ కమిటీ తనిఖీలు: నిర్లక్ష్యంపై కమిటీ ఆగ్రహం



పెద్దాసుపత్రిలో తనిఖీలు చేస్తున్న దృశ్యం

**నెల్లూరు ఆగస్టు 2, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని దర్గామిట్ట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (పెద్దాసుపత్రి)లో సేవలు సకాలంలో అందడం లేదంటూ పలు ఫిర్యాదులు వస్తుండడంతో హాస్పిటల్ సిబ్బంది డెవలప్‌మెంటు కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఉదయం 9గంటలకు రావాల్సిన పలువురు సిబ్బంది, కొంతమంది వైద్యులు 9.45 గంటలయినా విధులకు రావడం లేదు. అలాగే రోగులకు కేటాయించిన కుర్చీలు సైతం ఖాళీ గదుల్లో దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా ఆ ఖాళీ గదుల్లో పలువురు సిబ్బంది డ్యూటీ సమయంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన హెచ్‌డిఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద రోగులకు ఉండాల్సిన కుర్చీలు ఖాళీగా గదుల్లోకి ఎందుకు తీసుకువెళ్ళారంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కుర్చీలన్నింటినీ ఓపీల వెలుపల రోగులు కూర్చునేందుకు వేయించారు. ఫైలేరియా ఓపీలో కేవలం రోజుకి ఒకరిద్దరు మాత్రమే ఓపీ సేవలు వినియోగించుకుంటున్నట్లు వెల్లడైంది. అయితే డాక్టర్‌తోపాటు ముగ్గురు సిబ్బంది పని చేస్తున్నారు. అలాగే ల్యాబోరేటరీ సేవలను పరిశీలించారు. పలువురు రోగులు మాట్లాడుతూ కొంతమంది డాక్టర్లు రక్తపరీక్షలు రాసిస్తారని రిపోర్టులు తెచ్చేలోపు రాసిన డాక్టర్లు వెళ్ళిపోతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో విషయాలన్నింటినీ పరిశీలించిన హెచ్‌డిఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీసునంద మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలందించేందుకప ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించేలా తగు చర్యలు చేపట్టామన్నారు. తమ తనిఖీల్లో పలు లోపాలను గుర్తించామని వాటన్నింటిని సరిచేస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటి సభ్యులు శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణరాజు, ఆర్ఎంఓ కళారాణి, డాక్టర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సంస్థల సాయం భేష్: ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

**నరసాపురం - ప్రభాతవార్త :** వరద ముంపును సమిష్టి కృషితో ఎదుర్కొని వందేళ్లల్లో ఏనాడు రానంత వరదను సైతం ఎదురొడ్డి ఒక్క ప్రాణనష్టం కూడా లేకుండా ప్రజలను కాపాడిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుఅన్నారు. మండలంలోని కొత్త నవరసపురం గ్రామంలో మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ 30 రకాల నిత్యావసర వస్తువులను హెల్త్ కిట్స్‌ను 80 కుటుంబాలకు పంపిణీచేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలకు విపత్తులకు జరిగే నష్టంలో తానువున్నానంటూ బాధితుల తరపున ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆ కష్టంలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థకు దేశం లోపల బయట కూడా గొప్ప సేవాసంస్థగా పేరువుందన్నారు. 1986 వరదలను మించి ఈ సారి వరదలు వచ్చాయని రాబోయే రోజుల్లో ఈ స్థాయి వరదను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. వరద సమయంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరిని ఆదుకోవడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి రూ.2 వేల రూపాయలు అందించామన్నారు. వరద నీరు తగ్గగానే యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేయించామన్నారు. రూ.5 వేలు విలువ చేసే కిట్స్‌ను రెడ్‌క్రాస్ సంస్థ 80 కుటుంబాలకు అందించడం వారి ఉదారతకు నిదర్శనమన్నారు. తహశీల్దారు ఎస్.కె. పాజిల్, ఎంపిడివో ఎన్.వి.ఎస్ ప్రసాద్ యాదవ్, మండల పరిషత్ ఛైర్మన్ మైలాబత్తుల సోని, జెడ్పీటిసి ఛైర్మన్ బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ జగజ్జీవనరామ్, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు ఛైర్మన్ ఎం.ఎస్.వి. శివరామారాజు, వైస్ ఛైర్మన్ కృష్ణ, కోఆర్డినేటర్ ఎస్. మల్లేశ్వరరావు, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ కిట్స్ అందిస్తున్న ప్రసాదరాజు

# సెప్టెంబర్ 5న దుర్గమ్మ ఆలయ కుంభాభిషేకం

## బాలాలయ ఏర్పాట్లు పరిశీలించిన ఛైర్మెన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయ మహాకుంభాభిషేకం సెప్టెంబర్ 5న నిర్వహించుటకు ఖరారు చేసినట్లు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఇక్కడ బాలాలయ స్థాపన ఏర్పాట్లును ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ధర్మకర్తల మండలి నియామకం తరువాత ధార్మికత కలిగిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న అనుబంధ ఆలయాల అభివృద్ధి కుంభాభిషేకాలు నిర్వహణకు పరిశీలిస్తున్నారు. 1994లో కుంభాభిషేకం జరిపిన కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ధ్వజస్థంభాన్ని మార్చారు. తరువాత కుంబాభిషేకం నిర్వహించి ఇటీవల అంగరంగవైభవంగా ఇక్కడ ఆడికృత్తిక మహోత్సవాలు జరిపించారు. ప్రస్తుతం మరో కొండపై వెలసిన దుర్గమ్మ ఆలయంకు సంబంధించి పరిశీలించారు. 2007 దుర్గమ్మ ఆలయంకు కుంభాభిషేకం జరిపినట్లు రికార్డులు పరిశీలించిన అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడ మహాకుంభాభిషేకం జరపాలని ఆలయ అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు ఆలయ అర్చకులతో చర్చించారు. కొండపై బాలాలయ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాధారణంగా ఏ ఆలయానికి అయినా 12 సంవత్సరాలకు కుంభాభిషేకం నిర్వహించాల్సి ఉంది. దుర్గమ్మ కొండపై కుంభాభిషేకం జరిపి 15 సంవత్సరాలు దాటిందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి వివరించగా అనుబంధ ఆలయాల్లో ఏ ఆలయానికి కుంబాభిషేకం జరపాల్సి ఉందో రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు దుర్గమ్మ కొండపై కుంభాభిషేకానికి నిర్ణయించారు. ఇక్కడ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించారు. సుమారు రూ.4కోట్లతో ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని ప్రాధమిక అంచనాలు కట్టారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్‌తో పాటు డిఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ శోభారాణి,వర్క్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్,అనుబంధ ఆలయాల ఇన్ చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్, వైకాపా నాయకులు శేఖర్, గణేష్, లక్ష్మీపతి, మాజీ కౌన్సిలర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ కొండపై పరిశీలిస్తున్న ఛైర్మెన్ శ్రీనివాసులు

# రాయలసీమను 'రాక్షస' సీమగా మార్చారు!

## 2024లో టిడిపి,వైసిపిలకు డిపాజిట్లు కూడా రావు: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిన రాయలసీమకు చెందిన ముఖ్యమంత్రులు రాయలసీమను'రాక్షస' సీమగా మార్చారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తనదైన శైలిలో టిడిపి,వైసిపి,బిజెపి, టిఆర్ఎస్ అధినేతలపై విరుచుకుపడ్డారు. గతంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు,స్వర్గీయ డా॥వైఎస్ఆర్‌లు రాయలసీమ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సీమాంధ్రను సింగపూర్ చేస్తానని చెప్పిన చంద్రబాబు అలా చేయకపోగా అప్పులాంధ్రగా చేశారని అన్నారు. చంద్రబాబు లాంటి మోసగాడు ఈ ప్రపంచంలో ఎవరూ లేరన్నారు. తనకు పిల్లనిచ్చిన మామతో సహా అందరినీ మోసం చేశారని ఆరోపించారు. 40 ఏళ్లుగా టిడిపి కోసం కష్టపడి మోసపోయిన కార్యకర్తలు ఇకనైనా మేల్కొని తమ ప్రజాశాంతి పార్టీలోకి వచ్చి స్వేచ్ఛగా బ్రతకండని పిలుపునిచ్చారు. 2014లో టిడిపి అధినేత తమ 34 బిఫారాలు దొంగిలించాడని తీవ్ర ఆరోపణలు చేశారు. తాను శపిస్తే చంద్రబాబు నాశనం అవుతారన్నారు. నరేంద్ర మోడీ 2014లో తిరుపతి పర్యటన వచ్చి శ్రీవారి సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని చెప్పి 5 కోట్ల మంది ప్రజలను నిలువునా మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికొస్తే..అక్కడ కెసిఆర్ కుటుంబ పాలన,దుష్ట, దుర్మార్గ పాలన చేస్తూ ఆంధ్ర సెటిలర్లను ధూషిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే తాను తెలంగాణలో పోటీ చేసి సిఎం అవుతానని, ఇక్కడ ఓ మహిళను సిఎం అభ్యర్థిగా నిలబెట్టి ముఖ్యమంత్రిని చేస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఇరు రాష్ట్రాల ప్రజలు కెసిఆర్,జగన్ పాలనలో కష్టాలు పడుతూ నరకం అనుభవిస్తున్నారని,వారందరూ తమ ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. తాము త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలుసుకున్న కెసిఆర్‌కు రాత్రుల్లో నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. తనకు ఎన్నోరకాలుగా అవమానం చేసిన కెసిఆర్‌ను తాను శపిస్తే పైకి పోవడమో, లేదంటే జైల్లోకి పోవడమో జరుగుతుందని, ఇకనైనా కెసిఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని హితవు పలికారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి,వైసిపిలకు డిపాజిట్లు కూడా రావన్నారు. 14 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు, గత మూడేళ్లుగా పాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్రానికి,ప్రజలకు ఏం చేశారని వాళ్లకు ప్రజలు ఓట్లేయాలని ప్రశ్నించారు. తమకు 175 సీట్లకు 175 సీట్లు సులభంగా వస్తాయని ధీమాగా జగన్ చెప్పడం చూస్తే నవ్వేస్తుందన్నారు. 175 సీట్లలో కనీసం డిపాజిట్లు కూడా వైసిపికి రావని జోస్యం చెప్పారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను తమతో ఉండమని ఎప్పుడో చెప్పానని, అయితే గత ఎన్నికల్లో సిపిఐ,సిపిఎం,బిఎస్పీ పార్టీలతో కలిసి పోటీ చేసి ఒక్క సీటు కూడా గెలవలేదు. అందుకే ఇప్పుడు చెబుతున్నా. పవన్ తమతో కలిస్తే ప్రజాశాంతి పార్టీ తరపున సిఎం అయ్యే అవకాశం ఉందని, ఇకనైనా ఆ దిశగా పవన్ ఆలోచించాలని కోరారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతి పార్టీ ఏ పార్టీకి మద్దతు పలకదని, ఒంటరిగా ఆంధ్ర,తెలంగాణలో పోటీ చేసి అధికారంలోకి రావడం తథ్యమన్నారు.





# గవర్నర్ హరిచందన్‌ను కలుసుకున్న కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు ఎస్పీ భారతి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రసంగీత నాటక అకాడమీ సభ్యురాలిగా ఇటీవల నియమితురాలైన డాక్టర్ ఎస్పీ భారతి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ఆమె రాసిన పలు పుస్తకాలను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు అందజేసారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వాసవి కన్యకా పరమేశ్వరి చరితను నృత్యరూపకంగా తన శిష్యబృందం చేత ప్రదర్శింపచేసిన విషయాన్ని భారతీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వివరించారు. ఆమెను గవర్నర్ అభినందించి, ఉచిత రీతిన సత్కరించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తను రచించిన పుస్తకాలను ఆమెకు అందించారు. భారతీ తన నియామక ఉత్తర్వులను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా తీసుకున్నారు.

# గరుడపంచమిన గరుడునిపై మలయప్ప విహారం



**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో గరుడపంచమిరోజు ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సమూర్తి మలయప్పస్వామివారు తనకెంతో ఇష్ట మైన గరుడునిపై విహరించారు. గరుడపంచమి సందర్భంగా మంగళవారం రాత్రి మలయప్పస్వామి సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి రాత్రి 7గంటలకు వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడ వాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. 118 దివ్యదేశాల్లో గరుడవాహనం ప్రత్యేకత వుంది. గరుడునిపై కొలువైన శ్రీనివాసుడిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని, కష్టాలు తీరుతాయని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులువేణుగోపాలదీక్షితులు, అర్చకులు, శ్రీవారిఆలయడిప్యూటీ ఇఓరమేష్ బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి,ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ కంటే దీటుగా పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యసేవలు

## ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకురాలు సుధానారాయణమూర్తి

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతినగరంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అద్భుతంగా ఉన్నాయని ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకురాలు, టిటిడి మాజీ బోర్డు సభ్యురాలు సుధ నారాయణమూర్తి కొనియాడారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఎక్కడివారికైనా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నామని, ఇదీ భారతదేశం గొప్పదనమని ఆమె పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను మంగళవారం ఉదయం ఆమె టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ఆస్పత్రి ఉందని, ఇక్కడ వైద్యసేవలు అద్భుతంగా వున్నాయని, గూగుల్‌లో ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేసే చిన్నపిల్లల ఆస్పత్రికోసం సెర్చిచేసినా తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలం వివరాలు వస్తుందని అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రి కంటే ధీటుగా పద్మావతి హృదయాలయంలో ఉచిత వైద్యసేవలు అందిస్తుండటం శుభపరిణామమన్నారు. ఆసుపత్రి ప్రారంభించిన ఆరునెలల్లోనే 500కుపైగా శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి, వారం రోజుల వయస్సున్న పిల్లలకు కూడా విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నార. త్వరలోనే గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేసేస్థాయికి ఆస్పత్రిలో వైద్యపరికరాలు అందుబాటులో వస్తున్నాయని ఇఓ ధర్మారెడ్డి సుధనారాయణమూర్తికి వివరించారు. సుమారు 20నుంచి 25లక్షలు రూపాయలు విలువైన శస్త్రచికిత్సలను ఉచితంగా చేస్తున్నట్లు ఇఓ తెలిపారు. ఇందుకోసం అవసరమైన కొన్ని ఆధునిక వైద్యపరికరాలు సమీకరించుకునే ప్రయత్నాల్లో ఉన్నామని ఇఓ వివరించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన మహమ్మద్‌అబుల్‌కసన్ ఐదేళ్ళ కుమార్తె ఫహీబాకు గుండెలో రంధ్రం ఏర్పడి, తన కుమార్తెకు ఇక్కడే శస్త్రచికిత్స చేశారని ఈ సందర్భంగా బాధితుడు సుధనారాయణమూర్తికి తెలిపారు. గతనెల 29న ఉచితంగా పాపకు శస్త్రచికిత్స విజయవంతంగా చేసి కోలుకునేలా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

# సింగపూర్ కంపెనీతో ఎఎన్‌యు ఎంఓయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు2, ప్రభాతవార్త:** వర్సిటీలోని డాక్టర్ వై,యస్.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల సింగపూర్ సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. మంగళవారం డైక్మన్ ఆడిటోరియంలో జరిగిన ఒక కార్యక్రమంలో సింగపూర్ సంస్థ ప్రతినిధి, ఏఎన్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణలు వీసి ఆచార్య పి.రాజశేఖర్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిల సమక్షంలో ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు. ఈ ఎంఓయుతో ఏఎన్‌యు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డీప్ లెర్నింగ్, డేటా సైన్స్, రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటిలి జెన్స్‌లలో శిక్షణ ఇవ్వనున్నారు. సింగపూర్ సంస్థతో పాటుగా అప్లైడ్ రోబోటిక్స్ కంట్రోల్ (ఎఆర్‌సి) పెస్టోతో కూడా ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుచ్చుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.81/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 28.07.2022
విశాఖపట్నం జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు వారికి అద్దె వాహనము కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.2.10 లక్షలు. టెండర్ షెడ్యూల్ లభ్యత: 16.08.2022, ఉ.11.00 గం. నుండి 30.08.2022, సా.3.00 గం. వరకు. తదుపరి వివరాలను http://www.tender.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్.9100120809.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స. మరియు పారిశుద్ధ్యం, విశాఖపట్నం.
DIPR.No.5444/CL/Advt/1/1/2022-23, తేది: 02.08.2022

వార్త

ఆత్మవిశ్వాసం కలిగిన కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర.

-స్వామి వివేకానంద

# అన్నదాతలకు వానకష్టాలు!


అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది దేశంలో వ్యవసాయరంగ పరిస్థితి. రైతు పచ్చగాఉంటే చూసిఓర్వలేక పగబట్టి, పిచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వరుణప్రతాపానికి రైతులు కుదేలవుతున్నారు. గతంలో కరవుల నుంచి కాపాడే వర్షాలు కురవాలని దేవుళ్లకు పూజలు చేసే రైతన్నలు నేడు ఎలాగైనా ఈ వర్షాలను ఆపండి అంటూ అదే దేవుళ్లకు పూజలు, పునస్కారాలు చేస్తున్నారు. జూన్ మధ్యలో ఆరంభమైన వర్షాలు జులైలో విడవకుండా కురుస్తున్నాయి. జులై నెలలో ఇరవై రోజుల పాటు వర్షాలు కురిశాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఆగస్టులో కూడా మూడు వారాలకుపైగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మనుషులతోపాటు కాలాలు కూడా మారిపోతున్నాయేమోననిపిస్తున్నాయి. రుతువులు వాటిని బట్టి కాలాలు అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో పెట్టుకొని విధివిధానాలను రూపొందించుకుంటారు. ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగినట్టు తయారు చేసినవే. రైతులు తమతమ అనుభవాలను బట్టి ఏయే పంటలను ఎప్పుడు వేసుకోవాలో ముందే ప్రణాళికలువేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడిఉంటుంది. రోహిణికార్తె ఆరంభమై ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి అనుగుణంగా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకొని సాగుకు శ్రీకారం చుడతారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులో భారీవర్షాలు కురిసే అవకాశాలుంటాయి. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, పెనుతుఫాన్‌లు రావడం కూడా సాధారణమే. వాటివల్ల భారీవర్షాలు కురవడం, రైతులను అతలాకుతలం చేయడం, అన్నదాతలకు అనుభవమే. కానీ ఈసారి జూన్ నుంచే భారీవర్షాలు ఆరంభమయ్యాయి. జులై నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. వాతావరణ పరిస్థితి ఇలా వుంటే ఎండాకాలం ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర,రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదంతో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు వరిసాగు తగ్గించాలని, ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపాలని తెలంగాణ ప్రభుత్వం రైతులకు సూచనలు ఇచ్చింది. ఫలితంగా వరిసాగు ఈసారి గణనీయంగా తగ్గిపోయింది. జులై నెలాఖరు వరకు సాధారణంగా ఇరవై లక్షలఎకరాలకుపైగా వరిసాగు కావాల్సి ఉంది. ఈసారి సగం కూడా పూర్తికాలేదని చెప్తున్నారు. ప్రత్యామ్నాయంగా పత్తి, మిర్చి లాంటి వాణిజ్య పంటలు సాగుకు రైతులు మొగ్గుచూపారు. పత్తిసాగు ఊహించని రీతిలో పెరిగింది. దీంతో పెట్టుబడి కూడా అదేస్థాయిలో రైతులు భరించాల్సివచ్చింది. కానీ వర్షాలు వరి కంటే ఆ మెట్టపంటలకు తీవ్రనష్టం కలిగించాయి. ఆ నష్టాలనుండి రైతులు కోలుకునే పరిస్థితుల్లో లేరు. మొక్కదశలోనే ఈ వర్షాలకు తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలాతీర్చాలో అంతుచిక్కక ఆందోళనచెంది కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే ఈ దారుణ పరిస్థితులను జీర్ణించుకోలేక రాబోయే అతివర్షాలను ఎలా తట్టుకోవాలో అంతుచిక్కక గుండె ఆగి మృతి చెందిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. పశువులను కాపాడుకోవడం వారికి శక్తికి మించిన పనిగా తయారైంది. అతివర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాల అధినేతలు ప్రకటిస్తున్నారు. కేంద్ర బృందం కూడా వచ్చి చూసిపోయింది. నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది ఘోరంత అని రైతుల ఆవేదన. ఇప్పుడు కావాల్సింది రుణాల మాఫీలు మాటల్లో కాదు చేతల్లో చూపాలి. ఈ పరిస్థితుల్లో కూడా కొందరు బ్యాంకు అధికారులు రుణాల వసూళ్లకు ఒత్తిడి చేయడం న్యాయం కాదని, వాయిదా వేయాలని అభ్యర్థిస్తున్నారు. వరదలు వచ్చినప్పుడు అధికార బృందాలు పర్యటించడం, ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. ఎన్ని రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరూ నేతలు ఆలోచించాల్సిన విషయమిది. వరదల్లో ప్రభుత్వాలు అందిస్తున్న సహాయసహకారాల్లో అగ్రభాగాన్ని దళారులే భోంచేస్తున్నారనే ఆరోపణలు ఏనాటి నుంచో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులతో రైతులేమోకానీ దళారులు మాత్రం కుబేరులైపోతున్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. కేవలం అధికారం కోసమే ఎవరూ అడగని, కోరుకోని జనాకర్షణ పథకాలను పాలకులు ప్రవేశపెడుతున్నారు. ఎన్నో పథకాలు ప్రజలు కోరనివి, ప్రభుత్వాలు తనంతటతానే ప్రకటించి అమలు చేస్తున్నాయి. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. కానీ రైతుల విషయంలో పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటిమానవుడు చేస్తున్న దగా కారణంగా రైతులకు ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. గ్రామాల్లో ఉండి వ్యవసాయమే ఏకైక ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులు శాశ్వత ప్రాతిపదికపై చేయూతనిచ్చే చర్యలు చేపట్టాలి. వరదల్లో సర్వం కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంది.



రామకృష్ణ పరమహంస

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### పదునైన చట్టం

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చేతిలో ఉన్న మనీ లాండరింగ్ నిరోధకచట్టం అత్యంత శక్తిమంతం. ఆచట్టంలో ఉన్న కొన్ని సెక్షన్లు, వాటి ద్వారా అధికారుల చేతిలో ఉన్న అపరిమిత అధికారాలు నిందితులహక్కులను హరించేవిగా ఉన్నాయని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని కొట్టివేస్తూ ధర్మాసనం చట్టం పదునుని కాపాడడం విశేషం. తద్వారా చట్టం అమలవుతున్న తీరు అత్యున్నత న్యాయస్థానం ఆమోదం పొందినట్లయింది. మనీ లాండరింగ్‌అంటే అక్రమ సంపాదనని డొల్ల కంపెనీల సహాయంతోసక్రమంగా చూపించుకోవడం. అంటే దేశద్రోహం. దాన్ని ఉపేక్షిస్తే దేశం పన్నుల రూపేణా సంపద కోల్పోవడమే కాకుండా ఆర్థిక ఉగ్రవాదానికి ఊతమివ్వడమే. ఆయా అక్రమ మార్గాల్లో చేరిన నల్లధనంతో తప్పుడు పనులు జరగడానికి ఆస్కారం ఎక్కువ. లంచాల రూపంలో, ఇతరత్రా రూపాల్లో పేరుకున్న నల్లధనం అంతిమంగా దేశంలో మరింతగా వక్ర మార్గాలను తెరిచిపెడ్తుంది. కాబట్టి

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తస్మాత్ జాగ్రత్త

కాంగ్రెస్‌పార్టీలో పదవులు రాని నాయకులు అసమ్మతివాదులుగా మారుతున్నారు. వారు అధ్యక్షుడు ఇతర ముఖ్యనేతలను విభేదిస్తూ వారిపై తరచు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారు. అంతే కాదువీరు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే వాటిని పడగొట్టడానికి సిద్ధంగాఉంటున్నారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాధిత్యసింధియా, పంజాబ్‌లో సిద్ధూఇందుకు ఉదాహరణ. దాదాపు అన్ని రాష్ట్రాల్లోను ఇలాంటివారు ఉంటున్నారు. వీరి మూలంగా కార్యకర్తలు పడ్డకష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఎంతో కష్టపడి సాధించుకున్న అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ప్రత్యర్థి పార్టీలకు అప్పగించవలసి వస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

కాశ్మీర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు ఉగ్రవాదులు అడ్డుపడుతున్నారు. వీరికి పాకిస్థాన్, చైనా, భూటాన్ వంటి పొరుగు దేశాల సహాయసహకారాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు రుజువులు బయటపెట్టాయి. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మూకాశ్మీర్‌లో శాంతి యత్నాలకు, ఉగ్రవాదులను సమూలంగా ఏరివేసేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### అమాత్యులే అబద్ధాలు చెబితే ఎలా?

మద్యనిషేధం అమలు చేస్తామని మా ఎన్నికల వాగ్దాన పత్రంలో లేదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడం సరికాదు. నిజానికి ఎన్నికల వాగ్దాన పత్రంలో పెట్టడమే కాదు, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి గారేమద్యాన్నిదశలవారీగా నిషేధిస్తామని చట్టసభలోనూ, బహిరంగ వేదికలపై నుంచి కూడానొక్కి వక్కాణించారు. మద్యాన్ని స్టార్ హోటళ్లకు పరిమితం చేస్తాం, మద్యనిషేధం విధించే ప్రజలను ఓట్లు అడుగుతామని నర్మగర్భంగా చెప్పారు. అంతకంటే భయంకరమైన విషయం ఏమంటే అసలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం నాసిరకం, విషపూరితం. అది సేవించి అమాయక పేదలు ప్రాణాలుపోగొట్టుకుంటున్న వార్తలునిత్యం చూస్తున్నాం. మంత్రులు బుకాయింపులతోవాస్తవాలను కప్పిపుచ్చలేరు.

- కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వ్యర్థాలను కాల్చడం ప్రమాదకరం

బహిరంగ ప్రదేశాల్లో,డంపింగ్‌యార్డుల్లో చెత్తనుకాల్చే దృశ్యాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. వ్యర్థాలను కాల్చడం ద్వారా ప్రమాదకరం. చెత్తను కాల్చడంతో వెలువడే పొగ వల్ల వాతావరణం కలుషితం కావడమే కాక అనేక వ్యాధులకు కారకంగా మారుతుంది. పోగవుతున్న వ్యర్థాలతో అధిక భాగం ప్లాస్టిక్ వ్యర్థాలే. ప్లాస్టిక్, రబ్బరు,కలప మండించడంతో వెలువడే పొగతో కార్బన్ డయాక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషవాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఈ కలుషిత గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తులు, గుండె, కాలేయం, మెదడు,నాడీ సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యర్థాలను కాల్చి వేయకుండా ప్రత్యామ్నాయ వనరుగా మార్చుకునే అవకాశాలను పరిశీలించాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడంపై పాలక సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కులం కంటే సమాజం ముఖ్యం!

ఇటీవల కాలంలో ప్రతి కులం వాళ్లు తమకులం వాళ్లకు పదవులు కట్టబెట్టాలనో,ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వాలనో డిమాండ్ చేస్తున్నారు. నిజానికి అలా కులం కార్డుతో పదవులు పొందిన వారు ఆయా కులాల్లోని పేదలకు సహాయపడిన దాఖలాలు లేవు. కొద్దికాలం క్రితం ఒకుల గజ్జి నేతసొంత కులం వాళ్లే తాగుబోతులంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇలా కుల సంఘాల నేతల భావోద్వేగ మాటలకు ఎవరూ మోసపోవద్దు. సమాజానికి మేలు చేస్తే సమాజమే ఆదరిస్తుంది సమాజ శ్రేయస్సు ప్రతి ఒక్కరూ కోరుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కుంభకోణాలతో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

**ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల,లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సర కులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాం చిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు.**



నీలం సంపత్

అధికశాతం నేర చరిత్ర కలిగిన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభల్లో కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులే కాదు మంత్రులూ, ముఖ్యమంత్రులూ సైతం కాదేదీ కుంభకోణాలకు అతీతం అన్న నానుడిని నిజం చేస్తూ పశువుల దాణానుండి దేశ రక్షణ కోసం ఉపయోగిస్తున్న యుద్ధ విమానాలు, శతఘ్నులే కాదు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల భార్యలకు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఇండ్ల నిర్మాణం నుండి బొగ్గు గనుల కేటాయింపు,భారీ ప్రాజెక్టుల నిర్మాణాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, ఉద్యోగాల నియామకం వరకు వ్యవస్థ ఏదైనా కుంభకోణాలకు అతీతమేమీకాదనే సత్యాన్ని రుజువు చేస్తూ పీకల దాకా సదరు ఆర్థికనేరాలలో మునిగి జైలుకెళ్లక తప్పనిసరి పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యానికి గుండెకాయ లాంటి ఆర్థికవ్యవస్థ కొనఊపిరితో కొట్టుమిట్టాడే ప్రమాదానికి చేరువవుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. నిజానికి స్వర్ణోత్సవ సంబరాలతో ఉరకలేస్తున్న ఈ దేశ ప్రజాస్వామ్య గమనంలో ఆదినుండి నేటివరకూ కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు,మంత్రులూ, ముఖ్యమంత్రులూ అధికారంలో ఉన్నప్పుడు వివిధసంస్థలతో అవగాహన ఒప్పందాలలో చేరుతున్నప్పుడు అధికారాన్ని అడ్డంపెట్టుకొని మార్గదర్శకాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సదరు నేరాలపై గొంతెత్తి అరవడం మామూలుగా మారుతుందే తప్ప ఎవ్వరూ పులుకడిగిన ముత్యాలుకాదనీ, అవకాశం దొరికినప్పుడు అధికార దుర్వినియోగంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతూ అక్రమ సంపాదనతో కోట్లకు పడగెత్తినఅందరూ ఆతాను ముక్కలేననే కఠోరమైన సత్యాన్ని సాక్ష్యాధారాలతో నేర న్యాయవ్యవస్థ రుజువు చేస్తున్న వైనాన్ని జీర్ణించుకోకతప్పదని ప్రజాస్వామ్య పరిశీలకుల నిశ్చితాభిప్రాయం. ఆధునిక ప్రజాస్వామ్యంలో కోట్లరూపాయలుంటే తప్పఎన్నికలలో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం లేనందున అన్ని రాజకీయపార్టీలు అనివార్యంగా ఎన్నికల నిధులసమీకరణ కోసం కోట్ల రూపాయలున్న కార్పొరేట్లను ఆశ్రయిస్తున్న వైనాన్ని గమనించినప్పుడు పాలించే దెవరైనా వారిని గెలిపించేది మాత్రం కోటీశ్వరులైన కార్పొరేట్లేననే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో తాము సమ కూర్చిన కోట్లాది రూపాయల ఎన్నికల నిధులతో అధికారాన్ని చేజిక్కించుకున్న ప్రభుత్వాల చలవతో 30ఏళ్ల క్రితం మూడు గదుల సొంతిల్లు లేని వ్యాపారులు నేడు ముచ్చటగా వేల కోట్లరూపాయల ప్రభుత్వ ఆస్తులనే కొనుగోలుచేస్తూ ప్రపంచ స్థాయి కుబేరులవుతుంటే సిద్ధాంత రీత్యా ఈప్రజాస్వామ్య వ్యవస్థ తమని తప్పకుండా ప్రభువులుగా మారుస్తుందనే కోటిఆశలతో ఓట్లేసి గెలిపించిన కోట్లాది ప్రజలు కాలేకడుపుతో కూటికి లేకదుర్భర దారిద్ర్యపు విషవలయంలోచిక్కి విలవిల్లాడుతూ చేష్టలుడిగి చూస్తున్న నేపథ్యంలో ఐదేళ్లకో పదేళ్లకో అధికారం పార్టీల చేతులు మారితే మారవచ్చేమోకాని ఆర్థిక నేరాలు, వేలకోట్ల రూపాయల కుంభకోణాల ఒరవడి మాత్రం ఏతావాతా ఎప్పటికైనా మారుతుందో లేదో చెప్పేస్థితి మాత్రం కనుచూపుమేరలో కనపడడం లేదని రాజకీయ విశ్లే షకుల అభిప్రాయం. అధికారమే ఆర్థిక నేరాలకు మూలమేమోననే భావన కలిగించే స్థాయిలో అధికార, ప్రతిపక్ష పార్టీలుశాశ్వత రాజ్యాధికారమే తమ ఎజెండాగా చేసుకొని దానిని సాకారం చేసు కోవడానికి సోషల్ మీడియా సైన్యంతో టెక్‌ఫాగ్ మాయాజాలంతో మీరే దోపిడీ దారులంటే లేదులేదు మీరే ప్రజాధానాన్ని దోచుకుంటున్న ఆర్థిక నేరస్తులంటూ మీరంటే మీరు జైలుకెళ్లక తప్పదు. సిద్ధంగా ఉండండని చేసుకుంటున్న




ఆరోపణలూ, ప్రత్యారోపణలతో బురద జల్లుకుంటున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజలు తమను పాలిస్తున్న పాలకుల నిజస్వరూపపు నిగ్గు తేల్చుకోలేక గందరగోళానికి గురవుతున్నారు.సదరు ఆరోపణల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు ఉపయోగిస్తున్న భాష, ప్రదర్శిస్తున్న హావభావాలు సంస్కారవంతులైన సామాన్య ప్రజలు సైతం చూడడానికి, వినడానికి సిగ్గుపడుతూ ఇలాంటి వారిని ఎందుకెన్నుకున్నామా అని పశ్చాత్తాపపడుతుంటే ఆయా రాజకీయపార్టీల అధినాయకులు మాత్రం అత్యంత జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్న వారి వారి పార్టీల దిగువ శ్రేణి నాయకులను నియంత్రించడం మాట అటుంచి భుజం తట్టి ప్రోత్సహిస్తుండడం సమకాలీన రాజకీయాల్లో దిగజారుతున్న విలువలస్థాయికి నిలువెత్తు నిదర్శనంగా భావించక తప్పదు.గత సంవత్సరకాలం నుండి ఓవిశిష్ట రాజ్యాంగ వ్యవస్థగా ప్రజలకు ఆశించిన స్థాయిలో న్యాయాన్ని అందించే చొరవ తీసుకుంటున్న క్రమంలో అడుగడుగున తప్పటడుగులు వేస్తున్న పాలకులకు మొట్టికాయలు వేస్తున్న ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ అత్యంత దురదృష్టకర వాతావరణాన్ని సెన్సార్ చేయడంలో భాగంగా సదరు రాజకీయ నాయకులను క్రమశిక్షణలో పెట్టడం ద్వారా ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తే బాగుండేదనే ప్రజల కోరిక గొంతెమ్మ కోరికగానే మిగిలిపోతున్న వైనం బాధాకరం. సమకాలీన ప్రపంచంలో దేశస్థాయిని శిఖరాగ్రాన నిలబెట్టే పౌరహక్కుల పరిరక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణ సృష్టి, విద్యా,వైద్యసదుపాయాల కల్పన, ఉద్యోగాల పరికల్పన, నిరుద్యోగ నిర్మూలన, ఆకలి చావులు రూపుమాపడం, పేదరిక నిర్మూలన, లింగవివక్ష నిర్మూలనలో భాగంగా పురుషులతోపాటు మహిళలకు సమానమైన విద్యాహక్కు,సమానపనికి సమానవేతనం,ఆర్థిక అసమానతలతగ్గింపు ప్రజల జీవించే హక్కును కాపాడడం,కుల,మత, వర్ణ,వర్గ వివక్ష లేకుండా అందరికీ సమానసామాజిక, ఆర్థికహోదా లభ్యమయ్యేటట్లు చూడడం, భారతీయ ఆత్మగా కొనసాగుతున్న భిన్నత్వంలో ఏకత్వభావన లాంటి అనేక ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో పనిచేయకపోవడం ఫలితంగానే ఐక్యరాజ్యసమితి సూచీలన్నింటిలో మనం ఎంతో వెనుకబడి ఉండడం గమనార్హం.ఎన్నడూ లేనివిధంగా పిడికెడు మంది కోటీశ్వరుల చేతుల్లో సింహాభాగం దేశసంపద కేంద్రీకృతం కావడం, ఆకాశాన్నంటుతున్న ధరల పెరుగుదల, డాలర్‌తో పోల్చినప్పుడు జీవిత కాలపతనంలో రూపాయివిలువ, అప్పుల ఊబిలో కూరుకుపోయి విలవిల్లాడుతున్న ఆర్థికవ్యవస్థ, కరోనా సంక్షోభంతో సుదీర్ఘకాలం పాటు లాక్‌డౌన్‌తో కుదేలైన ఉత్పత్తిరంగం, నిరుద్యోగ, రక్కసి విలయతాండవంతో కోట్ల సంఖ్యలో రోజుకూలీలు, వలస కూలీలు జీవనోపాధి కోసం జీవన్మరణ పోరాటం చేస్తున్న వైనంతోపాటు, మరోవైపు ఆర్థిక క్రమశిక్షణారాహిత్యంతోపాటు పాలకుల ప్రజావ్యతిరేక పాలనా విధానాల వల్ల పొరుగున ఉన్న శ్రీలంకలో ఏర్పడిన సంక్షోభం తాలూకు అనుభవాలేవీ పరిగణనలోకి తీసుకోకుండా వాటి నుండి కోట్లాది ఈ దేశ ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కుల,మత, ప్రాంతీయ భావోద్రేకాలను ప్రజలలో రెచ్చగొడుతూ,వివిధరకాల ఎన్నికల ప్రలోభాలతో, ఆర్థికవ్యవస్థ ఉనికికే ఉరితాళ్లుగా మారుతున్న ఉచితాలతో ఓటర్లను ఆకర్షిస్తూ శాశ్వత రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థపట్ల కేన్సర్‌లా పరిణమిస్తోంది. నిరక్షరాస్యత(?) ఓటర్ చైతన్యమేమంచి పాలకులను చట్టసభలకు తమను పాలించే ప్రతినిధులుగా పంపగలుగుతుంది. ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల,లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సర కులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాం చిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ప్రజాస్వామ్యమే ప్రజలను ఆర్థికసమస్యల సుడిగుండంనుండి కాపాడలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయ పాలనావిధానం కోసం ఆలోచించవలసిన అవసర మేర్పడుతుందనే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ●

# సమస్యల వలయంలో ఆదర్శ'బడులు'!

**అంకం నరేష్**

ఆంగ్లమాధ్యమం, ఆధునిక వసతులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, సృజనాత్మక పాఠ్యాంశాలు, వసతి గృహ సదుపాయం, నాణ్యమైన విద్య మొదలైన లక్ష్యాలతో ఏర్పడిన ఆదర్శపాఠశాలలు నేడు సమస్యలతో సతమతమవుతున్నాయి. 2012లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు నెంబర్ 254ద్వారా ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. 2013-14 విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేక వందల సంఖ్యలో బోధన సిబ్బందీ ఖాళీలతో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. మరోపక్క బాలబాలికలకు సరైన వసతి గృహ సదుపాయం లేక తమ చదువుల కోసం కాలినడకన ఆటోల్లో, బస్సుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. పేదవారికి కార్పొరేట్ తరహా విద్య అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఆదర్శ పాఠశాలలు సమస్యల ఝురితో అధ్వాన్నంగా మారుతున్నాయి. 2013-14 విద్యాసంవత్సరం నుండి ప్రారంభమైన ఆదర్శపాఠశాల పలు దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 355 మోడల్ పాఠశాలల్లో 355 ప్రిన్సిపాల్ 4615 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు 2130 ట్రెయిన్డ్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు నియమించబడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం 194ఆదర్శ పాఠశాలల పరిధిలో 3880 పోస్టులు ఉండగా ప్రస్తుతం 1053 బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగాఉన్నాయి. ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయి పోస్టులు భర్తీ చేయకపోవడంతో కొన్నేళ్లుగా హావర్లీబెస్ట్ టీచర్లతో పని చేయిస్తున్నారు. యేటా వేసవి రాగానే వారిని తీసివేయడం పాఠశాలలు పునఃప్రారంభం అయినప్పుడు రీ ఎంగేజ్ చేయడం ఆనవాయితీగా నడుస్తుంది. కానీ వారిని తగిన సమయంలో రెన్యువల్ చేయడంలో ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల తర గతుల నిర్వహణకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉన్న బోధన సిబ్బందిపై అదనపు భారం పడుతున్నది. ఉపాధ్యాయు లకు దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేవు. నూతన జోనల్‌వ్యవస్థ ప్రకారం ఇంకా క్యాడర్ విభజన జరగలేదు. ఆదర్శ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు లేక మెడికల్ రీయిం బర్స్‌మెంట్ సదుపాయం లేకపోవడం వల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై లక్షల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలైనారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యా యులందరికీ తెలంగాణ ఇంక్రిమెంట్ సదుపాయం ఉన్న మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు మాత్రం ఇవ్వడంలేదు. అలాగే ప్రతి నెలా చెల్లించే జీతం విద్యాశాఖ కమిషనర్ చెక్ ద్వారా ప్రిన్సి పాల్ అకౌంట్లో జమ చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల సకాలంలో జీతాలు అందడంలేదు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన ఉపాధ్యా యుల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా నియమకాలు చేపట్టడం లేదు. గ్రూప్ ఇన్సూరెన్స్ లేదు. సిపిఎస్ సొమ్ముకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయడంలేదు. ఒక్కో ఆదర్శ పాఠ శాలలో 800-1000 మంది విద్యార్థులు ఉండగా ఒకే ఒక్క ఫిజికల్ డైరెక్టరేట్ విధులు నిర్వహించడం కత్తిమీద సాముల తయారైంది. ఆదర్శపాఠశాల ఉపాధ్యాయుల నాణ్యమైన కోరికల్ని రాష్ట్రప్రభుత్వం తీర్చేవిధంగా ప్రయత్నాలు ప్రారంభించాలి. అలాగే ఆదర్శపాఠశాలలో చదువుతున్న అందరు విద్యార్థులకు కాకుండా కనీసం అందరూ బాలికలకైనా వసతి గృహ సదుపాయం కల్పించాలి. శాశ్వత ఉపాధ్యాయుల నియామకం, మౌలిక వసతుల కల్పన జరిగినప్పుడే ఆదర్శపాఠశాలల్లో విద్యా

# మద్యనిషేధ కమిటీ ప్రయోజనం?

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మద్యనిషేధం మా మేనిఫెస్టోలో లేదు. ఉన్నదని ఎవరైనా నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా రెడీ. మద్యనిషేధం లేనప్పుడు దానికి ఒక కమిటీ ఛైర్మన్, సిబ్బందికి ప్రతినెల లక్షలు ఖర్చు చేయడం ఎందుకుదండగ. కరోనా మొదటి దశలో తాగుబోతులను లైన్‌లో పెట్టడానికి ప్రభుత్వ టీచర్ల సేవలు వినియోగించుకున్నారు. మద్యనిషేధంపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మద్యం అమ్మకాలద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకుంటున్నది. ప్రభుత్వ వైన్ షాపులలోమద్యం ధరలను అమాంతం పెంచేయడంతో పొరుగురాష్ట్రాలనుండి అక్రమ మద్యం ఏరులైపారింది. దీనిని కట్టడి చేయడానికి నానాతంటాలు పడిన ప్రభుత్వం చివరికి ధరలను కొంతమేర తగ్గించకతప్పదు. పైపెచ్చు అనేకరకాల కొత్త రకంగా బ్రాండ్లను మార్కెట్‌లోకి విడుదల చేసి అప్పటివరకు ఉన్న బ్రాండ్లో దాదాపు 90శాతం బ్రాండ్లుఎత్తేసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం దిశగా అడుగులు పడినట్లు కనిపించినా ఆ తర్వాతికాలంలో మాత్రం ఆ దిశగా తీసుకుంటున్నచర్యలు మాత్రంశూన్యం అనేచెప్పాలి. వీరు పంపిణీ చేస్తున్న మద్యం తయారీకి పదిరూపాయలు అయితే ప్రభుత్వం రెండు వందలకు అమ్ముతున్నది. 2019లో కొత్త ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అప్పటికే ఉన్న 4,380 వైన్‌షాపులు ఉండగా వాటిని, 3,500కు తగ్గించడంతోపాటు వీటిని ప్రభుత్వమే నడిపేలాచర్యలు తీసుకున్నారు. ప్రతియేటా 20 శాతం వైన్ షాపులను తగ్గిస్తూ ఐదేళ్లకాలంలో పూర్తిగా వైన్‌షాపులు ఎత్తేస్తామని అప్పట్లోప్రభుత్వం ప్రకటించింది. మద్యం తాగాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు కల్పిస్తామని,పెద్దపెద్ద మాల్స్, ఐదునక్షత్రాల హోటల్‌లో మాత్రమే మద్యం అందుబాటులో ఉండేలా చేస్తామని అక్కడ కూడా ధరలు భారీగా ఉండేలా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అధికారంలోకి రాగానే మూడు దశల్లో పూర్తి మద్యపాన నిషేధం చేస్తానని తన పాదయాత్ర సమయంలోనే సంచలన ప్రకటన చేశారుజగన్. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపుతామని, రెండోదశలో మద్యపానం వలన కలిగేనష్టాలను ప్రజలకు తెలియచేసే విధంగా ప్రభుత్వం తరపున క్యాంపైన్ నిర్వహిస్తామని, చివరి దశలో మద్యంరేట్లను విపరీతంగా పెంచుతామని, పేదల జీవితాల్లోకి మద్యం రాకుండా చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి అతిపెద్ద ఆదాయవనరైనప్పటికీ రిస్క్ తీసుకుని మద్యం రేట్లను పెంచుతామని చెబుతూ, మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల శిక్ష విధించేలా చట్టసవరణ చేస్తామని అప్పట్లో స్పష్టం చేశారు. మూడు దశల్లో మద్యాన్ని నిషేధించేందుకు రిహాబిలిటేషన్ సెంటర్లుసహా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడమే కాకుండా అందుకోసం కొత్త చట్టంతో పాటు ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటు చేయబోతోంది జగన్ సర్కార్. మూడు దశల్లో మద్యపాన నిషేధ ప్రక్రియ కొనసాగిస్తూ 2024 నాటికి పూర్తిగానిషేధం విధిస్తామని,సంపూర్ణ మద్యనిషేధంఅమలు చేసిన తర్వాతే2024లో ఓట్లు అడిగేందుకు మళ్లీ మీవద్దకు వస్తానని జగన్ పలుమార్లు హామీలుచేశారు. మద్యపాన నిషేధ హామీని నవరత్నాల్లో కూడా చేర్చారు. అయితే మద్యపాన నిషేధం అమలు



చేసే అంశం ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారుతోంది. మద్యంపైన ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతోంది. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1446 మద్యం షాపులు తగ్గించారు. 43వేల బెల్టుషాపులు తొలగించారు. షాపుల పనివేళలు కుదించారు. షాపుల్లో తాగడానికి అవకాశం ఉన్న పర్మిట్ రూమ్‌లు రద్దుచేశారు. కానీ మద్యంఅమ్మకాలు మాత్రం తగ్గలేదు. పైగా గతం కంటే ఆదాయం పెరిగింది. మద్యంపైన షాక్‌కొట్టేలా ధరలు పెంచామని ప్రభుత్వం ఓపెన్‌గా చెబుతోంది. తమకు అధికారమిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేస్తామని,ఫైవ్‌స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరకనివ్వమని చెప్పింది. అయితే ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి బానిసయింది జగన్ ప్రభుత్వం. 2019-20లో ఎక్సైజ్ టాక్స్ రూపంలో ప్రభుత్వానికి 6,914 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తరువాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన రేట్లతో 7,931కోట్ల ఆదాయం అంచనా వేయగా, ఏకంగా 11,535 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్సైజ్ టాక్స్‌తోపాటు మద్యం మీదవచ్చే వ్యాట్ ఆదాయం కూడా కలిపితే మద్యం వల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం దాదాపుగా 18వేల కోట్లు. ఇక కరోనా కారణంగా ఆర్థిక మందగమనం,అలాగే ఆర్థిక క్రమశిక్షణ లోపించడం కారణంగా అప్పులు దొరికే పరిస్థితిలేకపోవడంతో ఈ ఆదాయం మీదే ప్రభుత్వం ఆశలన్నీ పెట్టుకుంది. 2021-22 సంవత్సరం బడ్జెట్‌లో ఎక్సైజ్‌టాక్స్‌తో మాత్రమే 15వేల కోట్ల ఆదాయం అంచనావేసింది. వ్యాట్ ద్వారా ఇంకో ఐదువేల కోట్లు ఆదాయం వస్తాదని అనుకుంటే ఇరవైవేల కోట్ల ఆదాయం మద్యం ద్వారా సమకూరుతుందని ప్రభుత్వంఅంచనా. సహజంగా మద్యం నుండి వచ్చే ఆదాయం ఎప్పుడు అంచనాలకు మించే ఉంటుంది. అంటే ఈసారి మద్యం నుండి వచ్చే ఆదాయం బంపర్‌గాఉండబోతుంది. పైగా దీనిబట్టి అధికరాబడి కోసం ప్రభుత్వం త్వరలో మద్యం రేట్లు కూడా ఇతోధికంగా పెంచబోతుందని అర్థం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తున్నందున ఆ ప్రభావం అమ్మకాలపై పడింది. అయినా చివరకు ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. బేవరేజెస్ కార్పొరేషన్ బార్లకు సరఫరా చేసే మద్యంపై అదనపు రిటైల్ టాక్స్‌వసూలు చేస్తుండడంతో ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తోంది. ఇటీవల కాలంలో మద్యం అమ్మకాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ధరలు తగ్గించడమేనని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణా పెరిగిపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి సులువుగా మద్యాన్ని తెచ్చుకునే అవకాశం ఉండటంతో ఆ ప్రభావం క్రమంగా అమ్మకాలపై పడుతోంది. రాష్ట్రంలో మద్యం అమ్మకాల సరళిలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నా, ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మద్యపాన నిషేధంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. షాపులు తగ్గించి, రేట్లు పెంచినా మద్యపాన నిషేధం దిశగా ఆశించిన ఫలితాలు కనిపించలేదని ఎక్సైజ్ విభాగం అధికారులు అభిప్రాయపడుతున్నారు. మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపేస్తే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం లేదు. ఇప్పటికే ఆర్థికంగా దివాలా తీసిన ప్రభుత్వం మద్యం, పెట్రోలు, డీజిల్ అమ్మకాలపై కొంత నష్టనివారణ చేసుకుంటున్నది. ప్రభుత్వ ఎలాగూ నిషేధించదు కనుక మద్యపాన విమోచన ప్రచార కమిటీని రద్దు చేస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. ●

3-8Pg5:Layout 1 8/3/22 12:18 AM Page 1



# అల్‌కాయిదా తదుపరి చీఫ్‌గా సైఫ్ అల్ ఆదెల్?

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా ఉగ్రవాదసంస్థ అధినేత అయ్‌మన్ అల్‌జవహిరిని డ్రోన్ల సాయంతో అమెరికా అంతంచేసిన తర్వాత ఇపుడు ఆల్‌ఖైదా తదుపరి చీఫ్ ఎవరన్నది కసరత్తులుచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది అమాయకుల ప్రాణాలుతీసిన ఉగ్రవాదసంస్థ బాధ్యతలను అప్పగించేందుకు నలుగురు సీనియర్లపేర్లుపరిశీలనలో ఉన్నాయి. అయితే జవహిరి వారసుని ఎంపిక ఎలా జరుగుతుందనేది ఇప్పటికీ తెలియరాలేదు. బిన్‌లాడెన్‌ను 2011లో అమెరికాసైన్యం హతమార్చినతర్వాత ఆల్‌ఖైదా బాధ్యతలను జవహరి స్వీకరించాడు. తాజాగా ఆతడనిఇ కూడా



సిఐఎ మట్టుబెట్టడంతో కొత్తవారసుడి ఎంపికసాగుతోంది. అల్‌ఖైదా ఇన్‌ది ఇస్లామిక్ మఘ్రెట్‌కు చెందిన సైఫ్ అల్ అదెల్, అబ్దల్ రహమాన్ అల్‌మఘ్రెభి, యాజిద్ మెబ్రాక్, ల్‌షబాబా ఉగ్రసంస్థకు చెందిన అహ్మద్ దిరియేలపేర్లు రేసులో ఉన్నాయి. అయితే ఆల్‌జవహరి వారసునిగా సైఫ్ అల్ అదెల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈజిప్టు ఆర్మీ మాజీ అధికారి అయిన అదెల్ అల్‌ఖైదా వ్యవస్థాపక సభ్యులుల్లో ఒకరు. 1980వ దశకంలో మక్తబ్ అల్‌ఖదిమత్ అనే ఉగ్రవాదసంస్థలోచేరి తర్వాత లాడెన్, జవహరిలను కలిసాడు. తర్వాత తన అనుచరులతో ఈజిప్టియన్ ఇస్లామిక్ జీహాద్‌లోచేరాడు. 80వ దశకలో అఫ్ఘనిస్థాన్‌లోనిరష్యాసైన్యాలతోపోరాటంచేసాడు. బిన్ లాడెన్‌కు సెక్యూరిటీ ఛీఫ్‌గా వ్యవహరించిన అదేల్‌ను 2001నుంచి ఎఫ్‌బిఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాలో ఉంచింది. ఆతని ఆచూకీ చెప్పినవారికి పది మిలియన్‌డాలర్ల నజరానాకూడా ఇచ్చింది. అమెరికా పైరుల హత్యలు ఆస్తులు ధ్వంసంచేయడానికి దేశ జాతీయ రక్షణ సంస్థలనునాశనం చేయడానికి అదెల్‌కుట్రపన్నినట్లు ఎప్‌బిఐ వెల్లడించింది. ఇక సైఫ్ ఆదెల్‌కోసం అమెరికా దళాలు 1993నుంచి గాలిస్తున్నాయి. సోమాలియాలోని మొగదిషులోజరిగిన బ్లాక్‌హాక్‌డౌన్ సంఘటనలో 18 మంది అమెరికన్ల హత్యలో ఆదెల్ ఉన్నట్లు ఎఫ్‌బిఐ గుర్తించింది.

లాడెన్‌చనిపోయినతర్వాత అల్‌ఖైదాకు ముఖ్యవ్యూహకర్తగా అదెల్ ఎదిగాడు. మొగదిషు సంఘటన తర్వాతనుంచి ఆతడు ఇరాన్‌లో ఉన్నందున ఆల్‌ఖైదా చీఫ్‌గా నియమించడం కష్టం అవుతుందని మిడిల్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ చెపుతోంది. ఇటీవలే మూడు అల్‌ఖైదా అనుబంధ సంస్థలు సైఫ్ ఆదెల్ సూచనలతో పుట్టుకువచ్చాయి.

# మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్‌పై ప్రశ్నల వర్షం



## నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు2:** మనీలాండరింగ్ కేసులో భాగంగా మంగళవారం నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు నిర్వహించింది. ఢిల్లీలోని వార్తా సంస్థ కేంద్ర కార్యాలయంతో సహా 12 ప్రదేశాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ తనిఖీల అనంతరం ఆస్తులను అటాచ్ చేయనున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీనికి ఇడి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ విచారణ జరిగిన కొద్ది రోజుల తర్వాత ఈ దాడులు జరగడం గమనార్హం. ఇటీవల మూడు రోజులు 12 గంటలపాటు దర్యాప్తు సంస్థ సోనియాను ప్రశ్నించింది. ఆ సమయంలో 100 ప్రశ్నలు సంధించింది. అంతకు ముందు సోనియా తనయుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా ఇడి ప్రశ్నల వర్షం కురిపించింది. అయిదు రోజులు 150 ప్రశ్నలు వేసి, విచారించింది. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయుల వాణిని వినిపించేందుకు 1938లో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారు. అసోసియేటేడెట్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పత్రిక నిర్వహణ కొనసాగింది. ప్రస్తుతం యంగ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 2016లో ఈ వార్తా సంస్థ సేవలు పునః ప్రారంభమయ్యాయి. కాగా ప్రస్తుత దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి పలు సమస్యలపై ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వ లేక ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నలు అడిగేవారి నోరుమూయించే ప్రయత్నాలు చేస్తోం దని మండిపడింది. ఈ వేధింపులు తమ పార్టీ నేతలకు మాత్రమే పరిమితం కాలేదని, ఈ బెదిరింపులకు తామెన్నడూ తలవంచమని కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ నసీర్ హుసేన్ స్పష్టం చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు13,734, మృతులు 34

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,50,009

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 13,734 కేసులు నమోద˘య్యాయి. 34 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,50,009కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,65, 890మంది కోలుకోగా 1,39,792మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,430కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,48,285కి చేరగా,78,87,372 మంది వరకు కోలుకున్నారు.1,48,105మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,22,411కి చేరింది.అందులో 66, 38,044మంది కోలుకున్నారు. 70, 481మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,08,650కి చేరింది.అందులో 39,57,643మంది కోలు కున్నారు. 40,148మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35, 45,605కి చేరింది. అందులో 34,95, 345 మంది కోలుకున్నారు. 38,032మంది మర ణించారు.

# రేషన్ పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించాలి



## ఢిల్లీలో ధర్నాకు దిగిన ప్రధాని సోదరుడు

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 2:** రేషన్ దుకాణాలకు రవాణా అయ్యే బియ్యం, గోధుమలు, వంటనూనె, పప్పులు తదితరాలకు జరిగే నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగారు. ఆల్ ఇండియా రేషన్ దుకాణాల డీలర్ల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడైన ప్రహ్లాద్ మోడి ఫెడరేషన్ సభ్యులతో కలసి జంతర్‌మంతర్ వద్ద బ్యానర్లు కట్టి నినాదాలు చేస్తూ నిరసనలో పాల్గొన్నారు. ఎఐఎఫ్‌పిఎస్‌డిఎఫ్ జాతీయ కార్యదర్శి బిశ్వంబర్ బసు మాట్లాడుతూ తొమ్మిది డిమాండ్లతో మెమోరాండంను ప్రధాన మంత్రికి ఇచ్చేందుకు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలుస్తామన్నారు. బియ్యం, గోధుమలు, చక్కెరతో పాటు వంటనూనెలు, పప్పులు రేషన్ షాపులకు జరిగే పంపిణీలో అయ్యే నష్టానికి ప్రభుత్వం డీలర్లకు పరిహారం చెల్లించాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగా ఉచిత పంపిణీ విధానాన్ని దేశమంతా అమలు చేయాలని కోరుతున్నట్లు విశ్వంబర్ బసు పేర్కొన్నారు. ఆహార వస్తువుల పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించేలా సరైన విధానాన్ని తక్షణమే దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు జమ్మూకాశ్మీర్ కూడా అమలు చేయాలని ఫెడరేషన్ సభ్యులు అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులకు వంటనూనెలు, పప్పులు, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణదారులు బియ్యం, గోధుమలు ఏజెంట్ల నుండి సేకరించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మా డిమాండ్లను పార్లమెంటులో టిఎంసి ఎంపి సౌగత్‌రాయ్ ఇదివరకే ప్రస్తావించారని బసు స్పష్టం చేశారు.

# అల్‌జవహరిని అంతమొందించాం

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటన

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా చీఫ్ అల్‌జవహరినీ హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగా వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోజరిపిన డ్రోన్ దాడిలో జవహరిని అంతమొందించినట్లు ఆయన తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం బైడెన్ శ్వేతసౌధం నుంచి ప్రత్యేక ందేశం ఇచ్చి ఆపరేషన్ వివరాలు తెలిపారు. 9/11 మృతుల కుటుంబాలకు న్యాయంజరిగిందని బైడెనన తెలిపారు. చఅమెరికా ప్రజలకు హాని కలిగిస్తే ఎక్కడ దాక్కున్నా మట్టుబెడతామని హెచ్చరించారు. ఆతడు ఇంకెప్పటికీ ఆఫ్ఘనిస్థాన్ ఉగ్రవాదులకు సురక్షిత స్వర్గధామంగా మార్చలేడు. ఎందుకంటే ఆతడు హతమయ్యాడు. ఉగ్రవాదనేతను మట్టుబెట్టామని, ఉగ్ర వాదులెవరూ మిగలకుండా మేం తీవ్రకృషి చేస్తామని, 9/11 దాడిలోప్రాణాలు కోల్పోయిన మూడువేలమంది కుటుంబాలబాధకు ఆవేదనకు జవహరి మరణం ఒక ముగింపు అని ఆయన అన్నారు. వారికి న్యాయంజరిగిందనే బైడెన్ టెలివిజన్ ప్రసంగంలో తెలిపారు. కాగా ఈ ఆపరేషన్‌కు బైడెన్ గతనెల 25వ తేదీ ఆమోదం తెలిపారు. ఆఫ్ఘన్ కాలమానంప్రకారం ఆదివారం ఉదయం విజయవంతంగాచేపట్టారు. జవహరి కాబూల్‌లోని తన నివాసంలోని బాల్కనీలో ఉండగా రెండు హెల్‌ఫైర్ క్షిపణులు ఆతడిని లక్ష్యంగాచేసుకున్నాయి.

కేవలం జవహరీ మాత్రమే ఈ ఆపరేషన్‌లో మట్టుబెట్టేవిధంగా ప్లాన్‌చేసారు. భవనంలోని ఒక అంతస్తు మాత్రమే ధ్వంసం అయింది. మిగతా భవనం చెక్కుచెదరలేదు. జవహరి కుటుంబసభ్యులకు కూడా ఎలాంటి హాని జరగలేదని సిఐఎ అధికారులు తెలిపారు. ఆపరేషన్ సమయంలో జవహరి భార్య, కుమార్తెలు, మనవళ్లు అందరూ అదేభవనంలో ఉన్నారు.



# పాకిస్థాన్ హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు మిలటరీ అధికారులు మృతి

**ఇస్లామాబాద్,ఆగస్టు 2:** పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారి ఆర్మీజనరల్‌మరో ఐదుగురు సీనియర్ మిలిటరీ అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. బెలూచిస్తాం ్రావిన్స్‌లోని వరద పీడితప్రాంతాల్లో పునరావాస చర్యలను పరిశీలించేందుకు వెళ్లిన వీరి హెలికాప్టర్ కుప్పకూలడంతో అక్కడికక్కడే చనిపోయారు. కమాండర్ 12 కార్ప్స్ లెఫ్టినెంట్‌జ నరల్ సర్ఫరాజ్ ఆలీ ఈ పునరావాస చర్యలను పర్యవేక్షిస్తున్నారు. లాస్బేలావద్ద మూసాగౌత్‌ప్రాంతంలో హెలికాప్టర్ శకలాలు కనిపించాయి. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగరు అధికారులు, సైనికులు లెఫ్టినెంట్ జనరల్ సర్ఫరాజ్ ఆలీలు చనిపోయారని మేజర్ జనరల్ బాబర్ ఇఫ్తికర్ తెలిపారు. వాతావరణం సక్రమంగా లేకపోవడంవల్లనే ఈప్రమాదం జరిగిందని పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్ హెలికాప్టర్లను వరద పునరావాస కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. బెలూచిస్తాన్‌లోని లాస్ బేలాలో ఉన్న తరుణంలోనే హెలికాప్టర్‌కు ఎటిసితో సంబంధాలు తెగిపోయాయి. సర్ఫరాజ్ ఆలీతోపాటే మేజర్ సయ్యద్, మేజర్ తల్హా పైలట్ కోపైలెట్‌లుగా ఉన్నారు. ఇక కోస్టిగార్డ్‌జనరల్ బ్రిగేడియర్ అమ్జద్, ఇంజనీం ్రిగేడియర్ ఖాలిద్ చీఫ్‌నాయక్ ముదాస్సిరలున్నారు. సాయంత్రంహెలికాప్టర్ బయలు దేరిందని, కరాచిలో లాండింగ్ కావాలిస ఉండగా ఎటిసితో సంబంధాలు తెగిపోయాయని మిలిటరీ అధికారులు తెలిపారు. బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీ వర్షాలు వరదలు సంభవించి కల్లోలం సృష్టిస్తున్నాయి. మొత్తం 478 మంది చనిపోయినట్లు తేలింది. ఆర్మీ, ఇతర అధికార యంత్రాంగాలు ఇపుడు అక్కడ పునరావాస చర్యల్లో నిమగ్నం అయి ఉన్నాయి.



# టేకాఫ్‌కు ముందు.. విమానం కిందకు దూసుకొచ్చిన కారు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు చెందిన ఓ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానం టేకాఫ్ అయ్యేందుకు సిద్ధమవుతుండగా, మరో విమానయాన సంస్థ గో ఫస్ట్‌కు చెందిన కారు ఒకటి దాని కిందకు దూసుకొచ్చింది. విమానం చక్రాన్ని ఢీకొట్టే ప్రమాదం కొద్దిలో తప్పింది. మంగళవారం ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 స్టాండ్ నంబర్ 201 వద్ద ఈ ఘటన చోటు చేసుకంది. ఈ స్టాండ్ వద్ద ఢిల్లీ నుంచి పాట్నా వెళ్లుందుకు ఇండిగో విమానం సిద్ధంగా ఉంది. మరికొద్ది నిమిషాల్లో టేకాఫ్ ఉండగా, గో ఫస్ట్‌కు చెందిన ఓ మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు విమానం ముందు భాగం కిందకు దూసుకొచ్చింది. అప్రమత్తమైన కారు డ్రైవర్ వెంటనే ఆపడంతో విమానం వైరల్‌గా మారాయి.

దీంతో ఎయిర్‌పోర్టు అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని కారు డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అని తెలుసుకునేందుకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ పరీక్షల్లో అతడిని నెగెటివ్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై డిజిసిఎ దర్యాప్తునకు ఆదేశించింది. కాగా ఈ ప్రమాదంపై అటు ఇండిగో గానీ, ఇటు గో ఫస్ట్ సంస్థ గానీ స్పందించలేదు.

# ఒక్కరోజులోనే 4.30 లక్షల కేసులు నమోదు

**జెనీవా,ఆగస్టు 2:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మళ్లీ పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులునమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.30 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,833 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చ˘ని పో˘తు˘ న్నా˘రు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.33 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 64.22 లక్షలమంది చనిపోయారు. మరో 42,120 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 55.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.30 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.58 కోట్లమంఇకి కరోనాసోకి 18.78 లక్షలమంది చనిపోయారు. మరో 8007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 77.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.06 కోట్లమందికి కరోనాసోకి 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.34 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 56.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.05 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12,256 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 16.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లమందికి కరోనాసోకింది. వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు.మరో 10,554 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 5.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్ల కుపైగా కరోనాకేసులు న మో దు కాగా వా రిలో 2,56, 890 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా ఉన్నాయి. మరో 5.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.14 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 16,950 మంది చనిపోయారు. రికవరీలు 1. 09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5, 01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూనే ఉన్నారు.

**ప్రపంచంలో 58.33 కోట్లమందికి వైరస్**
**64.22 లక్షల మంది మృతి**

# త్వరలో మంకీపాక్స్ వ్యాక్సిన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. వాటితో పాటే భయాలూ పెరుగుతున్నాయి. కేరళలో ప్రారంభమైన ఈ మంకీపాక్స్ కేసులు ఇతర రాష్ట్రాలకూ వ్యాపిస్తున్న నేపథ్యంలో మంకీపాక్స్ వ్యాక్సిన్ కోసం జనం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే వ్యాక్సిన్ కారణంగానే కరోనా వ్యాప్తి తగ్గిందని భావిస్తున్న జనం, ఇప్పుడు మంకీపాక్స్‌కు కూడా వ్యాక్సిన్ తీసుకుందామనే భావనలో ఉన్నారు. అలాంటి వారి కోసం మంగళవారం కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మంకీపాక్సపై అవగాహన కల్పించేందుకు తీసుకున్న చర్యలపై రాజ్యసభలో ఎంపీలు మంగళవారం కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఆరోగ్యమంత్రి మన్ సుఖ్ మాండవీయ, కేంద్ర ప్రభుత్వం మంకీపాక్స్ పై ఇప్పటికే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని, వాధిపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పని చేస్తున్నందున ప్రజలు భయాందోళనలకు గురికావద్దని ఆయన కోరారు. మంకీపాక్స్ వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్‌ల గురించి సభ్యులు అడిగిన ప్రశ్నపైనా మంత్రి మాండవీయ స్పందించారు. మంకీపాక్స్ వ్యాధికి సరైన టీకాను కనుగొనడానికి ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయని ఆరోగ్య మంత్రి చెప్పారు. వ్యాధి సోకిన వారితో సన్నిహిత సంబంధంలో ఉన్న వ్యక్తులను మాత్రమే కాంటాక్ట్ ట్రేసింగ్, టీకాలు వేయడం అవసమరని ఆయన వెల్లడించారు. అలాగే ఈ వ్యాధికి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ అవసరం లేదన్నారు. మన శాస్త్రవేత్తలు మంకీపాక్స్ వైరస్‌ను వేరు చేశారని ఆయన వెల్లడించారు. వారు భారతదేశంలోనే వ్యాక్సిన్‌ను కూడా అభివృద్ధి చేస్తారని తాను కచ్చితంగా అనుకుంటున్నానని కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయ స్పష్టం చేశారు.

# ఒప్పో, షావోమి,వివో కంపెనీలకు నోటీసులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** చైనా మొబైల్‌తయారీ సంస్థలు పన్ను ఎగవేతలకు సంబంధించి మూడు చైనా కంపెనీలకు నోటీసులు జారీచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో ప్రకటించారు. అనుబంధ ప్రశ్నోతరాల సమయంలో ఆమె మాట్లాడుతూ ఒప్పో, వివోఇండియా, షావోమి కంపెనీలకు ఈనోటీసులు జారీచేసామన్నారు. డిఆర్‌ఐ ఇందుకు సంబంధించి ఒప్పొ కంపెనీ 4389 కోట్ల రూపాయలు కస్టమ్స్ సుంకం చెల్లించాలని నోటీసు ఇచ్చిందన్నారు. కంపెనీ సుంకాల ఎగవేత 2981 కోట్లవరకూ ఉందని వెల్లడించారు. అలాగే ఉత్పత్తుల విలువలు తక్కువ కట్టడంద్వారా సుంకాలను మరింత తగ్గించి చెల్లించినట్లు తేలింది. ఈ విధంగా మొత్తం 1408 కోట్లను ఎగవేసినట్లు తేలింది. కంపెనీలు స్వచ్ఛందంగా 450 కోట్లు డిపాజిట్‌చేసేందుకు ముందుకువచ్చాయని, డిపాజిట్‌చేసారని నిర్మలా తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో 18 కంపెనీలపై

## పన్ను, సుంకాల ఎగవేతలపై కఠిన చర్యలు

### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



అయితే 4389 కోట్లు డిమాండ్ ఉందని తెలిపారు. షావోమి కూడా అసెంబ్లింగ్ ఎంఐ ఫోన్ల డీల్స్‌లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించామని, తద్వారా సుంకాలను ఎగవేస్తున్నారని వివరించారు. మూడు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. వారు సుంకం బకాయి 653 కోట్లవరకూ ఉందని, మూడు షోకాజ్‌నోటీసులకుగాను వారు ఇప్పటివరకూ కేవలం 46 లక్షలు మాత్రమే డిపాజిట్‌చేసినట్లు తెలిపారు. ఇక మూడో కంపెనీ వివో ఇండియాకు 2217 కోట్లు చెల్లించాలని నోటీసు ఇచ్చామని, వారు ఇప్పటివరకూ 60 కోట్లుమాత్రమే స్వచ్ఛందంగా దృష్టిసారించిందని, వివోగ్రూప్ అధీనంలోనే ఈకంపెనీలున్నట్లు తెలిపారు. వారుకూడా 62 కోట్లరూపాయలు డిపాజిట్‌చేసారని, అయితే మాతృకంపెనీ భారత్ బయట ఉన్నదని, మొత్తం 1.25 లక్షలకోట్ల అమ్మకాలుచేసినట్లు గుర్తించామన్నారు. మొత్తం 1.25 లక్షలకోట్ల విక్రయాల్లో వివో ఈ 18 కంపెనీల ద్వారానే భారీ మొత్తాలను తరలించిందని, వివో ఇండియాకు వచ్చిన మొత్తం రాబడులను తరలించినట్లు గుర్తించామన్నారు. అయితే కంపెనీ మాత్రం 0,62 లక్షలకోట్లు మాతృకంపెనీకి తరలించినట్లు కూడా దర్యాప్తులో తేలిందని వాటిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

# ముంబయి ప్రజలకు గవర్నర్ కోశ్యారి క్షమాపణలు

**ముంబయి, ఆగస్టు 2:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఆర్థికస్థితిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసి వివాదాలకు తెరలేపిన మహారాష్ట్ర గవర్నర్ నేడు క్షమాపణలు చెప్పారు. రాష్ట్ర ప్రజలు తనను క్షమించాలని కోరుతూ ట్విటర్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. గుజరాతీలు, రాజస్థానీలు మహారాష్ట్ర నుంచి మరీ ముఖ్యంగా ముంబయి, ఠాణెను విడిచివెళ్లిపోతే ఈ రాష్ట్రంలో డబ్బేం మిగలదు. ముంబయి దేశ వాణిజ్య రాజధానిగా ఉండే అర్హత కోల్పోతుంది అని అన్నారు. కాగా, గవర్నర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పలు పార్టీలు ఆయన వ్యాఖ్యలను ఖండించాయి. దీనిపై ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే తీవ్రంగా స్పందించారు. గవర్నర్ హిందువుల మధ్య విభజన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యాఖ్యలు మరాఠీ ప్రజలను అవమానించడం కిందికే వస్తాయి. ఆయన్ను ఇంటికి వెళ్లగొట్టాలా అన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయించుకునే సమయం వచ్చింది. కోశ్యారీ కూర్చొన్న స్థానాన్ని గౌరవించడం కోసం ఇంకెంత కాలం మౌనంగా ఉండాలో తెలియడం లేదు. ఈ వ్యాఖ్యలపై ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ ఉద్ధవ్ తీవ్రంగా స్పందించారు. కష్టపడి పనిచేసే మహారాష్ట్ర ప్రజలను గవర్నర్ అవమానించారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ విమర్శించారు. ఈ అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ స్పందిస్తూ అవి గవర్నర్ వ్యక్తిగత వ్యాఖ్యలు అని, వాటికి తాను మద్దతివ్వబోనని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కోశ్యారీ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర ప్రజలు పెద్దమనసు చేసుకుని నన్ను క్షమిస్తారని ఆశిస్తున్నా అంటూ ప్రకటన విడుదల చేశారు. కొంతమందిని ఉద్దేశించి మాట్లాడుతున్న క్రమంలో తాను తప్పుగా మాట్లాడి ఉండవచ్చని పేర్కొన్నారు. మరాఠా ప్రజలను కించపరిచే ఉద్దేశం తనకు లేదని, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని గతంలోనే గవర్నర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# భారత్ వాయుసేన కార్యకలాపాలపై చైనా అభ్యంతరం

**చైనా, ఆగస్టు 2:** భారత వాయుసేన వాస్తవాధీన రేఖ వద్ద నిర్వహిస్తోన్న కార్యకలాపాలపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ముఖ్యంగా తూర్పు సెక్టార్ విషయంలో చైనా అభ్యంతరం చెబుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వాస్తవాధీన రేఖ వద్ద దళాలు, నిర్మాత సామగ్రిని తరలించడానికి భారత్ హెలికాప్టర్లను వినియోగిస్తోంది. గత కొద్ది వారాలుగా భారత్ వైపు భూభాగంలో డ్రోన్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తోంది. వీటిపై స్థానిక కమాండర్లతో చైనా అధికారులు మాట్లాడినట్లు సమాచారం. ఇటీవల జూన్‌లో చైనాకు చెందిన ఓ యుద్ధ విమానం వాస్తవాధీన రేఖ సమీపంలో ఎగిరింది. ఈ నేపథ్యంలో దీనిపై 16వ విడత



చర్చల్లో మాట్లాడుకొన్నారు. ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించే సమయంలో ఇరు పక్షాలు పరస్పరం సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించారు. గతంలో చైనా చొరబాట్లను పరిశీలిస్తే అత్యధికంగా ఈ సీజన్‌లో చేసినవే ఉంటాయి. గతేడాది చూస్తే సెప్టెంబర్-అక్టోబర్ మధ్య భారత దళాలు ఒక సారి చైనా చొరబాట్లను అడ్డుకొన్నాయి. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చోటు చేసుకొంది.

# తమిళ చిత్ర పరిశ్రమలో ఐటి దాడుల కలకలం

**చెన్నై, ఆగస్టు 2:** తమిళ సినిమా పరిశ్రమలో మంగళవారం ఐటి దాడులు కలకలం సృష్టిం చాయి. పలువురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పన్ను ఎగవేతలకు పాల్పడ్డారనే ఆరోపణల నేప థ్యంలో ఆదాయ పన్ను శాఖ సోదాలు చేపట్టింది. చెన్నై మధురైలోని 40కి పైగా ప్రదేశాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నట్లు సంబంధిత అధి కారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆరు గంటల నుంచి ఈ సోదాలు ప్రారంభ మయ్యాయి. కలైపులి థాను, ఎస్‌ఆర్ ప్రభు, అన్బు చెళియాన్, జ్ఞానవేల్ రాజా సహా పలు పది నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల ఆస్తులపై దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చెళియాన్ నివాసం, ఆయనకు చెందిన గోపురం సినిమా కార్యాలయంపై కూడా దాడులు సాగుతున్నాయి. ఆయనపై ఈ దాడులు జరగడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇదివరకు 2020 ఫిబ్రవరిలో చెన్నైలోని అన్బు చెగియాన్‌కు చెందిన నివాసంలో ఐటిదాడులు జరిగాయి.



# ఆదివాసి గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఆదివాసి చెంచు గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర అన్నారు. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం తుమ్మలబైలు గూడెంలో చెంచు గిరిజన స్వాతంత్ర సమరయోదులు కాంస్య విగ్రహాలను మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లాడుతూ చెంచు గిరిజనులు అడవి తల్లి బిడ్డలుగా అడవిని నమ్ముకుని వాళ్లే కాని, అడవిని అమ్ముకున్న వాళ్లు కాదని అభినందించారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన రిజర్వేషన్లు అందిపుచ్చుకుని ప్రతి గిరిజన బిడ్డ భాగా చదివి ఎదిగి విద్యను అభ్యసించి చరిత్ర తిరగరాయాలని దైర య్ పరిచారు. ప్రభుత్వ పథకాలు వినియోఇంచుకుని తమ పిల్లలను భాగా చదివించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట ్ట పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో గిరిజనులను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చెంచులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చెంచు గిరిజనులు హానుమంతు, బయన్న స్వాతంత్ర్యం సమరయోధులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మహిళా శాసన సభ్యురాలు పద్మ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆంగ్లేయులను ఎదురొడ్డి వెన్ను చూపకుండా ఎంతో దైర్యసాహసాలతో కుడుముల బయన్న హానుమంతప్ప చూపించిన తెగువ మాటల్లో చెప్పలేమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన శాఖకమీషనర్ కుంభ రవి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రవీంద్రారెడ్డి, మార్కాపురం ఆర్డీఓ లక్ష్మీ శివజ్యోతి, మహిళా ప్రజాప్రతినిధులు పద్మ, కళావతి, ధనలక్ష్మీ, పెద్దదోర్నాల మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన మాధవరం తోలువాగు

## భారీ వర్షానికి నీట మునిగిన పంటపొలాలు

## ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

మంత్రాలయం, ఆగస్టు 2, ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో సోమవారం రాత్రి భారీ వర ్షం కురిసింది. ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం, కాచాపురం, రచ్చుమర్రి, మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్ళి, వగరూరు, వి. తిమ్మాపుర ం, బూదూరు, సూగూరు, చిలకలదోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి, మంత్రాలయం గ్రామాల్లో ఈ భారీ వర ్షం కురిసింది. మండలంలో సుమారు 44.2 ఎంఎం వర ్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో కురిసిన ఈ భారీ వరా ్షనికి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగాయి. మండల పరిధిలోని మాధవరం, రచ్చుమర్రి గ్రామాల్లోని పంట పొలాల్లో ఈ వర ్షపునీరు మోకాళ్ళ లోతు వచ్చి చేరింది. గత రెండు రోజుల క్రితం కురిసిన వరా ్షనికి పొలాలు ఇంకా ఆరనేలేదు. మరలా ఇప్పుడు భారీ వర ్షం కురియడంతో రైతులు సాగుచేసిన పత్తిమొక్కలు కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి గణేష్, ఏఈఓ నరసింహుడు ఆధ్వర్యంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. మాధవరం గ్రామంలో సుమారు 250 ఎకరముల పంట పొలాల్లో వర ్షపునీరు ఆగినట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా రచ్చుమర్రి గ్రామంలో సైతం పంటలు మునిగినట్లు రైతులు పేర్కొన్నారు. ఈ భారీ వరా ్షనికి



మండలంలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న తోలువాగు ఉప్పొంగింది. వాగుపైన సుమారు ఐదు అడుగుల ఎత్తువరకు వర ్షపునీరు ప్రవహించడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విచ్చేసే భక్తులు రైలుమార్గం ద్వారా వెళ్ళాలంటే ఈ తోలువాగు దాటి వెళ్ళాలి. ఈ తోలువాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు కిలోమీటర్ వరకు రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప ంటలు నీట మునిగిన రైతులను ప్రభుత్వం రైతులు అదేవిధంగా తోలువాగుపై వంతెన నిర్మించాలని ప్రయాణికులు, భక్తులు కోరుతున్నారు.

# కార్పొరేట్ కంపెనీల టాక్స్ ఎగవేతపై చర్యలేవి?

## కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త** కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వానికి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు ఎగవేస్తున్నందున దీనిని అరికట్టేందుకు కేం ద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటో వివరించాలని వైఎస్సా ర్‌సీపీ సభ్యులు వి. విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్ సంస్థలైన డీఆర్ఐ(డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీ తదితర సంస్థలు కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసిన పలు మొబైల్ కంపెనీలకు నోటీసు జారీచేశాయి. కార్పొరేట్ కంపెనీలు టాక్స్‌లు, కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారుర. అలాగే కార్పొరేట్ కంపెనీలు ఎగవేసిన పన్నుల మొత్తం ఏ మేరకు ఉన్నాయో ప్రభుత్వం మదింపు చేసిందా అని కూడా ఆయన ప్రశ్నించారు. పన్నులు ఎగవేసిన తర్వాత నోటీసులు జారీ చేయడం కంటే కార్పొరేట్ సంస్థలు నిర్ణీత సమయంలో సుంకాలు, పన్నులను తప్పనిసరిగా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విజయసాయిరెడ్డి ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవాబిస్తూ గౌరవ సభ్యులు చేసిన సూచనతో ఏకీభవిస్తున్నట్టు చెప్పారు. పన్నుల ఎగవేతకు సంబంధించి వ్యవస్థలో కొన్ని లోపాలున్నట్లుగా అంగీకరిస్తూనే, కార్పొరేట్ కంపెనీల కస్టమ్స్ డ్యూటీ ఎగవేత ఏ మేరకు ఉందో ప్రభుత్వం మదింపు చేయలేదని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

**- రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు**

**- రైతులకు ఊరట**

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో మంచి వర్షాలు రావడంతో రైతులు ఆనందానికి గురవుతున్నారు. జులై నెలలో తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చేది. ఖరీఫ్‌లో ముఖ్యంగా జులై నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ లాంటి అధిక విస్తీర్ణంలో సాగు చేసే పంటలు కూడా రైతులు విత్తనం వేయలేక పోయారు. వేరుశనగ సాగు విస్తీర్ణం ఘననీయంగాపడిపోయింది. రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాల వల్ల వేరుశనగ సాగు పెరిగే అవకాశం కనిపిస్తోంది. వేరుశనగ పంట సాగు ఆలస్యం అయినప్పటికీ రైతులు విత్తనం వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ వర్షాలు వాడు పట్టిన పత్తి, కంది తదితర పంటలకు ఉపయోగకరంగా కనిపిస్తోంది. జూన్ నెలలో మంచి వర్షాలు పడినప్పటికీ జులై నెలలో వర్షాలు పడక పోవడం వల్ల ఎటు చూసినా వర్షాభావం నెలకొంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల రైతులు ఆనందానికి గురవుతున్నారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంచి వర్షాలు పడ్డాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని రొళ్లలో 61.4, కొత్తచెరువులో 61.2, పరిగిలో 60.4, నల్లచెరువు 58.6, తాడిమర్రిలో 56.8, రొద్దంలో 56.6, తనకల్లులో 52.6, అగళిలో 50.8 మి.మీ వర్షం కురిసింది. లేపాక్షిలో 48.2, ధర్మవరంలో 47.4, బత్తలపల్లిలో 46.4, గుడిబండలో 45.0, ముదిగుబ్బలో 44.6, అమడగూరులో 43.00, సోమందేపల్లిలో 41.8, హిందూపురంలో 41.00, బుక్కపట్నంలో 40.6 మిమీ వర్షం కురిసింది. అలాగే సీకెపల్లిలో 34.6, గుడిబండలో 34.2, కనగానపల్లిలో 32.4, ఎన్‌పి కుంటలో 30, ఓడిచెరువులో 28.2, పెనుకొండలో 25.4, చిలమత్తూరులో 20.8, తలుపుల 19.4, గోరంట్లలో 16.2, తలుపుల్లో 19.4మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా అనంతపురం జిల్లాలో మంగళవారం వివిధ మండలాల్లో మంచి వర్షాలు కురిశాయి. డి.హీరేహాల్‌లో 104, విడపనకల్లులో 102.4, బొమ్మనహాళ్‌లో 73.6, ఉరవకొండలో 57.4, పామిడిలో 52.6, రాయదుర్గంలో 42.2, యాడికిలో 40.6, కంబదూరులో 40.4, పెద్దవడుగూరులో 40.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా బ్రహ్మసముద్రంలో 33, కణేకల్లులో 30.4, శెట్టూరు 28.8, కుందుర్పిలో 28.2, గుత్తిలో 27.6, గుమ్మఘట్టలో 22.6, వజ్రకరూరులో 19.4, పెద్దపప్పూరులో 17.8, నార్పలలో 16.6, తాడిపత్రిలో 16.2 మి.మీ వర్షం కురిసింది.

**అమరాపురంలో 164.2 మి.మీ వర్షం :**

శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. అత్యధికంగా అమరాపురం మండలంలో 164.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా పెనుకొండలో 98.4, మడకశిరలో 88.2, హిందూపురంలో 74.8, లేపాక్షిలో 64, కదిరిలో 53.2, రొద్దంలో 51.6, కనగానపల్లిలో 44.2, రామగిరిలో 42.2, కొత్తచెరువులో 40.2, ఓడిసిలో 35.4, చిలమత్తూరులో 34.4, బత్తలపల్లిలో 30.2, తలుపులలో 27.2, పుట్టపర్తిలో 25.6, సికెపల్లిలో 25.4, ముదిగుబ్బలో 23.8, రొళ్లలో 22.4, తనకల్లులో 22.4 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా సోమవారం రోజు అనంతపురం జిల్లాలో కూడా పలుమండలాల్లో మంచి వర్షం పడింది. ముఖ్యంగా కుందుర్పిలో 102.4, కూడేరులో 100.8, పామిడిలో 95.2, ఆత్మకూరులో 85.6, గార్లదిన్నెలో 80.2, కంబదూరులో 65.6, నార్పలలో 56.8, కళ్యాణదుర్గంలో 52.6 మి.మీ వర్షం కురిసింది. అలాగే బుక్క రాయసముద్రంలో 36.4, అనంతపురంలో 35, ఉరవకొండలో 33.6, యల్లనూరులో 29.6, శింగనమలలో 26.6, వజ్రకరూరులో 26, పెద్దవడుగూరులో 25.4, విడపనకల్లులో 23.2, పుట్లూరులో 22.2, శెట్టూరులో 18.6, గుంతకల్లులో 18.4 మి.మీ వర్షంక ఉరిసింది. అయితే గత రెండు మూడు రోజులుగా ఉమ్మడడి అనంతపురం జిల్లాలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ పెద్ద ఎత్తున చెరువులు నిండే విధంగా వర్షం రాకపోవడం గమనించ దగ్గ విషయం. తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాల వల్ల వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ తరహాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు అన్ని మండలాల్లో పడలేదని చెప్పాలి. ఈ తరహా వర్షాలు మరో రెండు మూడు రోజులు విస్తారంగా పడితే వంకలు, వాగులు పారి అధిక సంఖ్యలో ఉన్న చెరువులు నీటితో నిండే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ వర్షాలతో అన్నదాతలకు కొంత ఊరట కలిగిందని చెప్పవచ్చు. వర్షాభావం నెలకొంటున్న సమయంలో ఈ వర్షాలు రావడం సాగు చేసిన పంటలకు మంచి ఉపయోగకరమని చెప్పవచ్చు.



# ఎంఎస్ఎంఇ యూనిట్లకు రూ.1900 కోట్ల రుణాల లక్ష్యం

## - దెబ్బతిన్న రంగాల చేయూతకు రుణపథకాలు

## - యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి

**విజయవాడ, ఆగష్టు 2, ప్రభాతువార్త' :** అకాల వర్షాలు, తుఫానులు మరియు కోవిడ్‌లో దెబ్బతిన్న వ్యవసాయం, వ్యాపారం తదితర రంగాలకు చేయూతగా వారి అభివృద్ధికి తోడ్పడేలా యూనియన్ బ్యాంక్ పలు రుణాలను తక్షణం మంజూరు చేస్తుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ వి.బ్రహ్మానందరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. మంగళవారం విజయవాడ-1టౌన్ జోనల్ కార్యాలయములో మీడియాతో మాట్లాడుతూ మహిళా సాధికారితకు యూనియన్ శక్తి ద్వారా 2 కోట్ల వరకు ఎటువంటి పూచీకత్తు లేని రుణాల తో పాటు మొత్తంగా రు.10కోట్ల వరకు రుణాల మంజూరుంటుందన్నారు. వ్యవసాయ, రైతు, డ్వాక్రా, వైద్యులకు, పశు, మత్స్య రంగాలకు, పారిశ్రామిక వాడల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లకు తక్షణ రుణ సదుపాయం అందజేస్తున్నామన్నారు. వివిధ పథకాలద్వారా పలు రంగాల అభివృద్ధికి రుణ సౌకర్యమందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా దోహదం చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ డిజిఎం రమేష్, రీజనల్ హెడ్ డిజిఎం ఎం.శ్రీనివాస్ సంస్థకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కళలు, కళాకారులను ప్రోత్సహించాలి

## *అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి*

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** కళలను, కళాకారులను ప్రోత్సహించాలని అందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లలిత కళా పరిషత్‌లో బళ్లారి రాఘవ అవార్డులప్రధా నోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి బళ్లారి రాఘవ చిత్రపటానికి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ చామలూరు హరిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బళ్లారి రాఘవ సమాజం కోసం



పరితపించి తన ఆదాయాన్ని సైతం కళా రంగం కోసం ఖర్చు చేశారని గుర్తు చేశారు. సమాజంలో మార్పు కోసం కళాకారులు ప్రయత్నం చేశారన్నారు. బళ్లారి రాఘవ తన కళ ద్వారా మహాత్మా గాంధీజీతో సైతం ప్రశంసలు పొదారని, ఎందరిలోనో స్ఫూర్తి నింపారని కొనియాడారు. కళలపట్ల కళాకారుల పట్ల చిన్నర చూపు తగదని వారిసేవలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళలు, కళాకారులను గుర్తించాలన్న సంకల్పంతో నాటక అకాడమిని సైతం ఏర్పాటు చేసి మన జిల్లాకు చెందిన చామలూరు హరితను చైర్మన్‌గా నియమించారన్నారు. లలిత కళాపరిషత్ అభివృద్ధికి తమవంతు సహాకారం అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో లలితకళాపరిషత్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి పద్మజ, దిశ డిఎస్పీ శ్రీనివాసులతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులకు బళ్లారి రాఘవ అవార్డులను ప్రధానం చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా..

## - 60 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

## - ఘనంగా పింగళివెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 02, ప్రభాతవార్త ప్రతినిధి:** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త అయిన దివంగత పింగళి వెంకయ్య 146వ జయంతి మరియు తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్ళారి రాఘవ 142వ జయంతి వేడుకలను కలెక్టరేట్ కార్యాలయ వర్గాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవల చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరిస్తూ డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రజలందరికీ ఆగస్టు 2వ తేది నుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. కావున 02వ తేదినుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. నేటి యువత దేశ భక్తి పెంపొందించుకోవాలని, దేశ స్వాతంత్రం కోసం అనేక మంది మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన విషయం మరువరాదన్నారు. అటువంటి వారిలో పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ లాంటి మహనీయుల త్యాగలు మనకు స్ఫూర్తిదాయకమన్నారు. సమిష్టి కృషితోనే దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సేవ సంస్థలు, పుట్టపర్తి, ఎనుములపల్లి, బుక్కపట్నం పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, పుట్టపర్తిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, హాస్టల్ విద్యార్థులు, ఉభయ జిల్లాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, నెడ్‌కాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం, పలువురు పిఇటిలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# చదువుతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలి

## - టిజి వెంకటేష్

**కర్నూలు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుండే విద్యా బుద్ధులతోపాటు, దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని మాజీ రాజ్యసభ సబ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఏ క్యాంప్ మాంటిస్సో రి స్కూల్ నందు ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంతోనే స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారందరినీ స్మరించుకోవడానికి ప్రధాని మోడీ అమృతవోత్సవాలు ఏర్పాటు చేశారన్నారు. ఇటువంటి ఉత్సవాలతో మహనీయులను స్మరించుకోవడంతోపాటు, వారి బాటలో నడవాలి అన్న స్ఫూర్తిని కూడా విద్యార్థుల్లో నింపుతుందని టీజీ అన్నారు. అనంతరం ఆయన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ విద్యార్థులు అందరూ స్వాతంత్ర సమరం గురించి, స్వాతంత్ర దినోత్సవం గురించి, అలాగే గణతంత్ర దినోత్సవం గురించి క్లుప్తంగా వ్యాసాలు రాయాలన్నారు. బాగా రాసిన వారికి లక్కీ డిప్ ద్వారా ఆగస్టు 15న నగదు పురస్కారాలను అందజేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ భార్గవ తేజ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకార్మిక సమస్యలపై గుంతకల్లు డివిజన్ మజ్దూర్ యూనియన్ చారిత్రాత్మక నిర్ణయం

## - ఈ నెల 10న నిరాహార దీక్ష - డిఆర్ఎంకు డివిజన్ కార్యదర్శి లేఖ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యల సాధనకై రైల్వే మజ్దూర్ యూనియన్‌ప్రత్యేక పోరాటానికి సిద్ధమైంది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గత కొన్ని సంవత్సరాలుగా మజ్దూర్ యూనియన్ అధికార యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఈ నెల 10న స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. కార్మికుల కోసం విధిలేని పరిస్థితుల్లో డివిజనల్ యాజమాన్యంతో ప్రత్యక్ష పోరాటానికి దిగక తప్పడం లేదని డివిజనల్ కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. నేషనల్ హాలిడే అలవెన్స్ చెల్లించకపోవడం, టిఎ/ఓటిలను కుదించడం, కారుణ్య నియమకాలు, రెఫరల్ ఆసుపత్రుల జాబితాల రూపకల్పనలలో తీవ్ర జాప్యాన్ని చేయడం, ఐఆర్ఆర్‌టి, ఐడిఆర్‌టి, ఐఆర్ఎంటి బదిలీలకు సంబంధించి ఎన్‌ఓసి ఉన్న సిబ్బందిని కూడా రిలీవ్ చేయకపోవడం, జెఇ, ఎస్ఎం, గార్డు, టిసి ,కమర్షియల్ క్లార్క్ కేటగిరిలకు సంబంధించి ఎంపిక ఖరారు చేసుకోవడం, రోజురోజుకు పెరుగుతున్న రైళ్లకు అనుగుణంగా డీజిల్, మెకానికల్ సిడబ్ల్యూ విభాగాలలో కొత్త పోస్టులను సృష్టించుకోవడం, రైల్వేలోనే అత్యంత కీలకమైన భద్రతా కేటగిరిలైన గ్యాంగ్‌మెన్, లోకోపైలెట్‌లకు నిర్ణీత క్యాలెండర్ కాలమానం ప్రకారం పదోన్నతులు కల్పించకపోవడం, మ్యూచువల్, స్పౌస్ కోట బదిలీలను ఆమోదించక పోవడం, కార్మికుల సీనియారిటీ లిస్టులు, సెలవు వివరాలను కార్మికులకు తెలుపక పోవడం, అధ్వానంగా ఉన్న రైల్వే సిబ్బంది కార్యకర్తల నిర్వహణకు, కేంద్ర7వ వేతన సంఘ సిఫార్సుల మేరకు జరిగిన వేతన నిర్ధారణ పట్టికలను కార్మికులకు సరఫరాచేయకపోవడం, పోస్టుల రద్దు ప్రక్రియలకు నిరసనగా నిరాహార దీక్ష చేపట్టనున్నామన్నారు. కార్మికులకు సంబంధించిన ఈ న్యాయరమైన డిమాండ్లను శాశ్విత సంప్రదింపుల సమావేశాల్లో అనేక మార్లు లేఖలు రాసిన డిఆర్ఎం, ఎఆర్ఎం, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేక పోవడం శోచనీయమన్నారు. దీంతో అసంఖ్యాక కార్మికుల అభిప్రాయం మేరకు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.



# కార్పొరేట్ కంపెనీల టాక్స్ ఎగవేతపై చర్యలేమిటి?

## రాజ్యసభలో ఆర్థిక మంత్రిని ప్రశ్నించిన విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వానికి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు ఎగవేస్తున్నందున దీనిని అరికట్టేందుకు కేం ద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటో వివరించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్ సంస్థలైన డీఆర్ఐ(డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీ తదితర సంస్థలు కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసిన పలు మొబైల్ కంపెనీలకు నోటీసు జారీచేశాయి. కార్పొరేట్ కంపెనీలు టాక్స్‌లు, కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారుర. అలాగే కార్పొరేట్ కంపెనీలు ఎగవేసిన మిగతా 11లో

## పార్టీ బలోపేతంపై

# 'జగన్' ఫోకస్!



**రానున్న ఎన్నికల్లో 175 స్థానాలను కైవసమే టార్గెట్**

**అత్యధిక సమయం పార్టీ కార్యకలాపాలకే**

**ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలు, వివిధ సర్వే నివేదికలపై ఆరా**

**అసంతృప్త నేతలతో పాటు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి**

**ఈ నెల 4 నుంచి నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశంవారి మనోగతం తెలుసుకోవడం ద్వారా భవిష్యత్ కార్యచరణ దిశగా సీఎం**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎప్పటికప్పుడు మారుపోతున్నాయి. మరోపక్క గడిచిన మూడేళ్ళ కాలంలో సంక్షేమం, అభివృద్ధి బాట పట్టించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ బలోపేతంపై దృష్టిసారించారు. ఎన్నికలకు దాదాపు 22 నెలల సమయమున్నా... రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముందస్తుగా కూడా ఎన్నికలు జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. అత్యధిక సమయం పార్టీపై ఫోకస్ పెట్టాలనే యోచనలో సీఎం జగనో ్మహన్‌రెడ్డి వున్నట్లు తెలుసో ్తంది. నిత్యం పరిపాలనపరమైన అంశాలతో పాటు వివిధ శాఖల సమీక్షలతో బీజీబీజీగా వుండే జగన్... ఇక మీదుట పార్టీపై అత్యధిక సమయాన్ని వెచ్చించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన పార్టీ ప్లీనరీ తరువాత జగన్ మరింత దూకుడు పెంచినట్లు తెలుస్తోంది. ఓ పక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడమే ధ్యేయంగా ఆయన కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ముందుగా పార్టీపరంగా వుండే లోటుపాట్లుపై ఆరా తీస్తూనే... పార్టీని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వం పరంగా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అందించడంపై దృష్టిసారించిన జగన్మోహన్‌రెడ్డి ఇకపై పార్టీపై దృష్టిసారిస్తూ... ఆయా జిల్లాల నేతలతో సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, మరిన్ని సమీక్షలు చేయాలనే యోచనలో వున్నట్లు తెలుస్తోంది. వివిధ సంస్థలు జరిపే సర్వే నివేదికలతో పాటు ఇంటెలెజెన్సీ నివేదికలను సైతం పరిగణనలోకి తీసుకొని... పార్టీ బలోపేతం పలు నిర్ణయాలను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కీలకంగా మిగతా 11లో

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## - తాళ్ళపాలెంలో గడప గడపకు మంత్రి అమర్‌నాథ్





కశింకోట, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. తాళ్ళపాలెంలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ఇళ ్లకు వెళ్లి అక్కడి వారితో మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతున్నప్పుడు చాలామంది కాలువలు, తాగునీటి సమస్య తీవ్రంగా వుందని చెప్పుకొచ్చారు. వెంటనే మంత్రి అమర్ నాథ్ సచివాలయం సిబ్బందిని పిలిచి ఈ సమస్య పరిష్కారానికి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. దీనికి వారు సమాధానం ఇస్తూ కాలువల నిర్మాణానికి స్థానికులు సహకరించాలని సూచించారు. ఏదిఏమైన డ్రైనేజీ, తాగునీటి సమస్యల సత్వర పరిష్కారానికి అందరితో మాట్లాడాలని మంత్రి ఆదేశించారు. అలాగే కొంతమంది తమకు ఇళ్లు మంజూరు కాలేదని చెప్పారు. త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఒక వృద్ధురాలు తమ ఇల్లు అవసాన దశకు చేరుకుందని కొత్తగా ఇల్లు, నిర్మాణానికి డబ్బులు కావాలని అడగగా మంత్రి అమర్‌నాథ్ సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఒక వృద్ధురాలు మాట్లాడుతూ మా సమస్యలు చాలామందికి చెప్పామని కానీ ఎవ్వరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ మీ సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కారించేందుకు వచ్చానని చెప్పారు. పలుచోట్ల వృద్ధులను పలకరించి, వారి పక్కన కూర్చుని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాలు ఏ విధంగా అందుతున్నాయని మంత్రి అడిగినప్పుడు ఒక వృద్ధురాలు జగన్ బాబే నాకు కొడుకుతో సమానమని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ తాళ ్ళపాలెం సచివాలయంలో-2 పరిధిలోని ఎమ్‌పిపి స్కూళ ్లకు వెళ్ళి పిల్లలకు పాఠాలు చెప్పారు. ఒక మిగతా 11లో

# దేశభక్తి ఉప్పొంగేలా వేడుకలు

## ఘనంగా పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు -ఆర్కేబీచ్‌లో భారీ ర్యాలీ







విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అజాది కా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం (ఆగస్టు 2న) జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా వుందని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు ఆర్కేబీచ్, కాళీమాతా టెంపుల్ నుంచి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు నిర్వహించిన ర్యాలీలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ శ్రీకాంత్‌లతో కలిసి మిగతా 11లో



## సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై

# దృష్టి పారించిన గంగవరం పోర్టు





విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా గంగవరం పోర్టు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ంది. దిబ్బపాలెంలో ఆర్‌హెచ్‌కాలనీలో ఉన్న ఎంఎంపీ పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు పునరుద్ధరణ కార్యక్రమాలను మంగళవారం చేపట్టింది. ఈ పోర్టు విద్యార్థుల అవసరాలతో పాటు పాఠశాలకు ఫర్నిచర్, వంట పాత్రలను అందించింది. ఈ కార్యక్రమాన్ని చుట్టు పక్కల గ్రామాలలో విద్యను ప్రోత్సా హిం చడంతో పాటుగా పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం కోసం నిర్వహించారు. దిబ్బపాలెంలో ఒక కళ్యాణమండపం చుట్టూ పక్క ప్రాంతాల్లో కమ్యూనిటీ మౌలిక మిగతా 11లో

# భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ యల్లపువానిపాలెంలో నాడు-నేడు



## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 79వ వార్డు యల్లపువానిపాలెం హైస్కూల్‌లో రూ. 1కోటి 80 లక్షలు నిధులతో నాడు-నేడు పనులకు 1కోటి 65 లక్షలు రోడ్లు, డ్రైనేజీ పనులకు విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి మిగతా 11లో

# ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా నూతన పెన్షన్లు పంపిణీ

గాజువాక, ఆగస్టు 2, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గంలో అర్హులైన నూతన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతులమీదుగా కొత్తగా మంజూరైనా 1279 పెన్షలను జీవీఎంసీ 74వ వార్డు పరిధి స్థానిక టిఎన్ఆర్ కళ్యాణమండపంలో ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆహర్నిశలు



శ్రామిస్తున్నారని అన్నారు. రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతున్న జగన్మోహన్‌రెడ్డి పైనా ప్రభుత్వం పైనా టీడీపీ పార్టీ నాయకులు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. మళ్ళీ అధికారంలోకి రామని తెలిసి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పి సింహాచలం, డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వివిధ వార్డు ల కార్పొరేటర్లు, బొడ్డు మిగతా 11లో

# ఘనగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ సిహెచ్. శ్రీకాంత్

విశాఖ క్రైమ్ ప్రభాత్తవార్త

సిటీ పోలీసుశాఖ ఆధ్వర్యలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై పింగళి వెంకయ్య జయంతి వేడుకులను మంగళ వారం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపీ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోదులు త్రివిర్ణ మిగతా 11లో



# విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయడంపై ఉద్యోగుల నుంచి ప్రతిపాదనలు

## ధృవీకరించిన కేంద్ర ఆర్థికమంత్రి భగవత్ కె.కరాద్ వెల్లడి -ఎంపీ జీవిఎల్ నరసింహారావు

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త




విశాఖ స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని, లావాదేవీల సలహాదారు, న్యాయ సలహాదారు, పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా దశలు పూర్తయాయ్యని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కె.కరాద్ వెల్ల డించారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం మంగళవారం రాజ్యసభలో ఇచ్చారు. ఆర్ఐఎన్ఎల్‌ను సెయిల్‌లో విలీనం చేసేందుకు ఉద్యోగ సంఘాల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయాని అడిగిన ప్రశ ్నకు కేంద్ర ఆర్థిక, ఉక్కు మంత్రిలిద్దరూ సానుకూలంగా సమాధానమిచ్చారు. అయితే, ఉక్కు వ్యూహాత్మక రంగం కాదని, కావున సీపీఎస్ఇలతో ఆర్ఐఎన్ఎల్ విలీనం గురించి ఆలోచించే అవకాశం లేదని కేంద్రమంత్రి చెప్పారన్నారు. 5,190 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 10,583 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లు పర్మినెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారన్నారు. మరో 16,816 మంది ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులుగా, ఆవుట్ సోర్సి ంగ్ కాంట్రాక్టర్లతో పనిచేస్తున్నారని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తే వెల్లడించారు. వ్యూ హాత్మక పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళిక గురించి ప్రభుత్వం లేదా ఆర్ఐఎన్ఎల్ మిగతా 11లో

# నకిలీ పోలీసుల అరెస్ట్

**- నిర్జన ప్రదేశాల్లో ప్రేమికులు, అమాయకులే టార్గెట్**

**- ఖాకీలమని చెప్పి బెదిరించి డబ్బులు వసూళ్లు**

**- పిఎంపాలెం పోలీసుల నిఘా.. రిమాండ్‌కి కేటుగాళ్ళు**







(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ప్రేమికులు ఏకాంతంగా గడపడానికి గుడ్డిగా నిర్జన ప్రదేశాలకు వెళ్ళే ప్రేమ జంటలు బహు పరాక్, ప్రేమికులతో పాటుగా నిర్జన ప్రదేశాల్లో సంచరించే అమాయకులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ందే. ఎందుకంటే పోలీసుల పేరిట బెదిరించి డబ్బులు దోచుకొనే నకిలీ ఖాకీలు తయారవుతున్నారు. అధికారులు చెప్పారని, స్పెషల్ తనిఖీలని చెబుతూ దారిన పోయే వారిని కూడా ఈ కేటుగాళ్ళు విడిచిపెట్టడం లేదు. విశాఖ నగరంలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్నిరోజులుగా మిగతా 11లో

# సింహాచలం ఇవోగా భ్రమరాంబ

సింహాచలం, ప్రభాతవార్త



దేవదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్, విజయవాడ శ్రీదుర్గా మల్లీశ్వరి దేవస్థానం ఇవో డి.భ్రమ రాంబ సింహాచలేశుని దేవాలయం ఇవో గా మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుత ఇవోగా ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి.సూర్యకళ విజయనగరం ఆర్డీ వోగా ప్రభుత్వం బదిలీ చేసిన నేప ధ్యంలో సింహాచలం ఇవో బాధ్యతలను ఆమె భ్రమరాంబకు అప్పగించారు. సింహాద్రినాథుని దేవాలయం ఇవోగా భ్రమరాంబ అదనపు బాధ్యతలు తీసుకోవడం ఇది నాలుగోసారి కావడం విశేషం. దేవదాయశాఖ విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తూ 2011 మే 8నలో ఆమె తొలిసారిగా అప్పటి ఇవో ప్రేమ్‌కుమార్ నుంచి బాధ్యతలు తీసుకుని 20 రోజులు ఇవోగా పనిచేశారు. 2012 మే 17న రెవెన్యూశాఖ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన సిహెచ్.నరసింగరావు నుంచి ఇవోగా అదనపు బాధ్యతలు తీసుకుని సుమారు 10 నెలలు పనిచేశారు. 2020 జూన్ 10న రెవెన్యూశాఖ నుంచి వచ్చిన ఎం. వెంకటేశ్వరరావు నుంచి బాధ్యతలు స్వీకరించి సుమారు మూడు నెలలు పనిచేశారు. మళ్లీ ఇప్పుడు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఎం.వి.సూర్యకళ నుంచి ఇవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇవో భ్రమరాంబ, సూర్యకళను ఉద్యోగులు సత్కరించారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలలో చోడవరం విద్యార్థుల ప్రతిభ

చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఏపీ అథారిటీ ఆధ్వర్యంలో గుంటూరులో జూలై 29,30,31 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు బాలికల విభాగంలో పందిరి వెన్నెలశ్రీ మొదటిస్థానం బాలురు విభాగంలో కొట్టాపు హరికిరణ్ రెండోస్థానం, గొంతిన లయవర్ధన్ నాలుగో స్థానాన్ని, కొండల రవి అయిదో స్థానం సాధించి పతకాలు సర్టిఫికెట్స్ పొందారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. విద్యార్థులను యోగ కేంద్రం గౌరవ అధ్యక్షుడు పప్పల రమణమూర్తి, చైర్మన్ పసుమర్తి అశోక్, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సతీష్, యోగ టీచర్ బోగవిల్లి గణేష్, రెడ్డి అప్పారావు, అడ్వకేట్ శ్రీనివాస్, సంతోష్ ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ రమణాజీ యోగ కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రతి ఇంట తివర్ణ పతాకం కార్యక్రమంలో భాగంగా అడ్డూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జి హెచ్ఎం వసంత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య బాల్యం, విద్యాభ్యాసం జాతీయ ఉద్యమాల్లో పాత్ర త్రివర్ణ పతాక ఆవిష్కరణ విద్యశాస్త్ర రంగాలలో ఆయన చేసిన సేవలను విద్యార్థులకు విపులంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు వకృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పింగళి జయంతి వేడుకలు

చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త



చోడవరం శాఖా గ్రంథాలయంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా లైబ్రేరియన్ జీ.తిరుమల కుమారి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి లైబ్రేరియన్ జోగీశ్వరి, బీడీసీ నిర్వాహకులు గ్రంథ పాలకులు పాల్గొన్నారు

## శిథిలమైన రక్షణగోడ.. పొంచివున్న ప్రమాదం



చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త

చోడవరం అనకాపల్లి ప్రధాన రహదారిపైన బల్క్‌మిల్క్ దగ్గరలో గల కల్వర్ట్ రక్షణ గోడ శిథిలమైంది. ఇటీవలె లారీ ఢీకొనడంతో రక్షణ గోడ మొత్తం విరిగి పడిపోయింది. దీని లోతు 30అడుగులు వుంటుంది. ఇదే కాకుండా ఇది నిత్యం రద్దీగా వుండే రహదారి. ఇది జరిగి రెండు నెలలు కావస్తున్నా అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదు. సరికదా కనీసం ప్రయాణీకులను అలెర్ట్ చేయడం కోసం డేంజర్ బోర్డు కూడా పెట్టకపోవడం శోచనీయం. చూసిచూడనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు. చివరకు డేంజర్ బోర్డు తానే స్వయంగా పెట్టి నిరసన తెలియజేయడం జరిగిందని గోవింద మాష్టారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడ రక్షణ గోడ నిర్మాణానికి గాను చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు

పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త



శ్రావణమాసంలో వచ్చే నాగపంచమి పురస్కరించుకుని శ్రీసు బ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులుశుచిశుభ్రతలు పాటించి నియమనిష్టలతో ప్రత్యేకపూజలు ఆచరించారు. ఈసందర్భంగా పాయకరా వుపేట తుని శ్రీసుబ్రహ్మణ్యే శ్వరస్వామి ఆలయాలను భక్తులు భక్తిప్రపత్తులతో దర్శించారు. శ్రీతాం డవాశివలింగేశ్వర స్వామిశ్రీఉమామహేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజింపబడుతున్న శ్రీ సు బ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహం వద్ద ఆలయకమిటీ పర్యవేక్షణలో వేదమంత్రాలు భక్తుల గోత్రనా మాలతో పండితులు ప్రత్యేకపూజలు భక్తులచే ఆచరింపచేసారు. ఈరోజు ఆచరించాల్సిన నియమ నిష్టలను తెలియచేసారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకున్న గెడ్డంబుజ్జి

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 2 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్మన్ పేటపం చాయితీ కొర్లయ్యపేటగ్రామంలో వంటగ్యాస్ ద్వారా మంటలువ్యాపించడంతో సూరాడకొం డమ్మ ఇళ్ళుపూర్తిగా అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పేటని యోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయ కులు గెడ్డంబుజ్జి దృష్టికి సమస్యతీసు కువెళ్ళ డంతో వెనువెంటనే స్పందించిన గెడ్డంబుజ్జి సంఘటన స్థలంవద్దకువెళ్ళి బాదితులను పరామర్శించారు. వారికి రూ5వేలనగదు, నిత్యావసరసరుకులు అందచేసారు. బాదితులకు జనసేనపార్టీ అండగా ఉంటుందని గెడ్డంబుజ్జి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు జగ్గన్నదొర, ముత్తిరమణ, వంకాశివ, జనసైనికులుసూరాడనల్లబ్బాయి, అప్పలరాజు, జగన్నాధం, సూరిబాబు, సింహాచలం, వీరబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాల్తేరులో గడపగడపకూ మనప్రభుత్వం

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 2 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్తేరుగ్రామం లో బుధవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గత3ఏళ్ళ పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమఅభివృద్ధి పథకాలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు గడపగడ పకు వెళ్ళి వివరించారు. ప్రజలవద్దకువెళ్ళి ప్రభుత్వపథకాలు సక్రమంగా అందుతున్న విషయం పట్ల మాట్లాడారు. ఇక్కడ ఉన్నఅంబేధ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందన సమర్పణ గావించారు. అనంతరం తల్లిపాలవారోత్స వకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తల్లిపాలయొక్క విశిష్టత పట్ల మాట్లాడారు. ఈకార్యక్రమంలోవ్యవసాయమండలకమిటీచైర్మన్ చిక్కాలరామారావు, జెడ్పీటీసి లంకసూరిబాబు, ధనిశెట్టిబాబూరావు, గోసలకృష్ణ, దేవవరపువెంకటేశ్వరరావు, ఇసరపుతా తారావు, పాల్తేరుగ్రామ వైసిపినాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నార

## గజపతినగరం స్కూలులో పింగళి జయంతి కార్యక్రమాలు

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 2 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం గజపతినగరం ఎంపిపిస్కూలులో బుధవారం ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ సందర్భంగా జాతీయ పతాక రూపకర్త పింగళివెంకయ్య 146వ జయంతి కార్యక్రమం అలాగేబళ్ళారిరాఘవ 142వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పింగళివెంకయ్య, బళ్ళారి రాఘవచిత్రపటాలకు పూలమాలలు వేసి వందనసమర్పణ చేసారు. వీరియొక్క సేవలను విద్యార్దులకుఉపాధ్యాయులు ఈసందర్భంగా వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం రమణరాజు, ఉపాధ్యాయులు ఎల్‌డి భవానీ, కె దేవీపద్మిని, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో 1834మంది ఇంటర్‌పరీక్షలకు హాజరు

### ప్రశాంతమైన వతావరణంలో పరీక్షలు-ప్రేమ్‌కుమార్

పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త



ఈనెల 3వతేదీ బుధవారం నుండి జరగ నున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ లో భాగంగా పాయకరావుపేట పట్టణ శ్రీసమ యమంతుల జూనియర్‌కాలేజీకి చెందిన 1834 మంది విద్యార్దులు జరగనున్న పరీక్షలకు హాజ రుకానున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈపరీక్షలకు సిఎస్‌గా తాను అలాగే డిఓగా రజని పర్యవేక్షించ నున్నట్లుతెలియ చేసారు. మంగళవారం ఈసందర్భంగా ప్రిన్సి పాల్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రతల నడుమ ఇంటర్ మొదటి, ద్వితీయ ఏడాదిలకు సంభందించి పరీక్షలు జరగనున్నట్లు చెప్పారు. ఇంటర్ మొదటిఏడాది 1367, ద్వితీయసంవత్సరం 467 ఆయాతరగతులకు చెందిన విద్యార్దులు 3వతేదీ నిర్ణయిత షెడ్యూల్ ప్రాతిపదికన పరీక్షలు వ్రాయడం ఉంటుందన్నారు. ఉదయం 9నుండి మధ్యాహ్నాం 12గంటల సమయం వరకూ ఇంటర్‌మొదటిసంవత్సరం విద్యార్దులు అదేరోజు మధ్యాహ్నాం 2.30నుండి 5.30 వరకూ సెకెండ్‌ఇయర్ విద్యార్దులకు పరీక్షల కాలపరిమితిగా చెప్పారు. ఎటువంటి పరిస్థితులలోనూ పరీక్షాసవ యానికి గంటముందు విద్యార్దులు సమయానుకూలత పాటించి హాజరుకావలసినఉన్నట్లు తెలిపారు. విద్యార్దులకు పరీక్షల సమయంలో అవసరమైన త్రాగునీరు, వైద్యసదుపాయాలు టాయ్‌లై ట్సు సౌకర్యాలు ఉన్నట్లు చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి ఒత్తిళ్ళకు లోనుకాకుండా ఇంటర్ పరీక్షలు విద్యార్దులు వ్రాయవలసిందిగా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో డిఓ రజని ఉన్నారు.

## పింగళివెంకయ్య బళ్ళారిరాఘవ జయంతి కార్యక్రమాలు

పాయకరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త



ఆజాద్ కీ అమృత్‌మహోత్సవ్ సంధ ర్భంగా పాయకరావుపేట శాఖాగ్రంధా లయంలో మంగళవారం ఉదయంజా తీయ జెండా రూపకర్త పింగళివెంకయ్య 146వ జయంతి కార్యక్రమం నిర్వ హించారు. అలాగే నాటకరంగపితామహుడు బళ్ళారిరా ఘవ 142వ జయంతి కార్యక్రమం జరి గింది. జరిగిన కార్యక్రమాలలో వారివారి చిత్రపటాలకు జ్యోతిప్రజ్వలనచేసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంధాలయసిబ్బంది వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో గ్రంధాలయపాఠకులు, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు

పెదగంట్యాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనదారులు అవగాహన లేమివలన ప్రాణాలు కోల్పోతున్నారని దువ్వాడ ట్రాఫిక్ సిఐ జి.ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్టీల్‌ప్లాంట్ రహదారిలో నిర్వ హించిన ద్విచక్ర వాహన దారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెవీ వెహికల్స్ రోడ్డు మీద వెళ్ళుతున్నాప్పుడు హెవి వెహికల్స్‌ను తప్పించుకొని ముందుకు వెళ్ళాలని ఆలోచనతో హెవీ వెహికల్స్ ప్రక్కన చోటులేని ప్రదేశాల్లో ప్రయాణించడం వలన ముందుకు వెళ్ళడానికి చోటు లేక హెవీ వెహికల్స్ వెనుక చక్రాల క్రిందపడి మరణిస్తున్నారనా న్నరు. ఈమధ్య కాలంలో చనిపోయిన వారందరూ హెవి వెహికల్స్‌ను ఓవర్‌టేకింగ్ చేసే సమయంలో వెనుక నుంచి ముందుకు వస్తునప్పుడు ఓవర్‌టేకింగ్ అనువైన చోటు లేకపోవడంతో వెనుక చక్రాల కి ంద పడి మరణించడం జరిగిందని ద్విచక్ర వాహనదారులకు ఆయనతెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు వాహనాలు ఓవర్‌టేకింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తమ డ్రైవింగ్ ఆజాగ్రత్త వలన కోరి ప్రమాదాలకు గురికావద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ జంక్షన్‌లో టిడిపిపార్టీ సభ్యత్వ నమోదు

పెదగంట్యాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివా సరావు నేతృత్వంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వ కార్యక్రమంలో మంగళవారం 75వ వార్డు సీతానగరం ఎన్‌టీఆర్ జంక్షన్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెం టరీ టిడిపి ఉపాధ్యక్షుడు పులి వెంకట రమణారెడ్డి పాల్గొని సభ్యత్వం నమోద్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూచ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆదిశగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పారావు, పైడయ్య, తాతారావు, రమణబాబు, ఈశ్వరరావు, చి న్నారావు, అప్పలస్వామి, రాము నాయుడు, రమణ, గంగరాజు, పెరుమాళ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలి :ఆర్‌టిఓ

అగనంపూడి, ఆగస్టు 2, ప్రభాతవార్త



జాతీయ పతాక రూపకర్త పింగళీ వెంకయ్య జయంతి ఉత్సవాలను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని గాజువాక రవాణా అధికారి వి.జయప్రకాష్ అన్నారు. ఆజాద్ కా అమృత మహోత్సవాలను పురస్కరించుకొని అగనంపూడి పునరవాసకాలనీ దిబ్బపాలెం స్టార్‌డం ఇంగ్లీష్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘననివా ళిర్పిం చారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి సార్థ్యంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాలను నిర్వహిస్తున్నారని ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనం అందరం ఎంతో ఆనందంగా ఉన్నామన్నారు. గత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తూం దన్నారు. స్వతం త్ర సమరయోధులు చరిత్ర ఉద్యమకాలములోని చేసిన జాతీయ పతాకాన్ని గర్వించదగి నదన్నారు. ఇటువంటి కార్యక్రమానికి నిర్వహించిన స్కూల్ యాజమాన్యంను ఆయన అభినందించారు. కార్యక్రమం లో బి.సత్యనారాయణ, స్కూల్ కరస్పాడెంట్ ఎస్.రంగారావు, హనుమంతరావు, వరహాలు, ఎల్వీ రమణ, నాయకులు కొండలరావు, శ్రీనివాస్, కన్నారావు, అప్పారావు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్‌ను కల్తీ మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుంది



గాజువాక, ఆగష్టు 2, ప్రభాతవార్త.

తెలుగుదేశం పార్టీ హయాంలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఖ్యాతి తెచ్చుకున్న రాష్ట్రాన్ని కల్తీ మద్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణమే సంపూర్ణ మద్యపాన నిషేదం వైపు అడుగులు వేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నాన్న బుడ్డి పేరుతో ఎందరో మహిళలు తాలుకా మాంగల్యాలును తెంచుతూ కల్తీ మద్యం ద్వారా ఏడాదికి 65కోట్లు రుపాయలు స్వాహా చేస్తున్న తీరు రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా 815బార్లకు టెండర్లు పిలిచిన ప్రభుత్వం ఏడాదిగా 600కోట్లు రుపాయలు ఆదాయాన్ని సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని ఎన్నికల్లో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు రాష్ట్రంలో విచ్చలవిడిగా కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకొని భేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండు చేస్తున్నామన్నారు.

## పింగళివెంకయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు



నక్కపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అజాద్‌కీ అమృత మహోత్సవ కార్యక్రమం పేరుతో విద్యార్దులకు దేశభక్తి జాతీయతాభావాలు పెంపొందించే సంధర్భంలో బుధవారం జాతీయపతాక ఆవిష్కర్త ప్రముఖ స్వాతంత్రసమరయోదులు పింగళివెంకయ్య జన్మదినాన్ని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చినదొడ్డిగల్లునందు పింగళివెంకయ్య చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం వైఅప్పారావు, విజయ తదితర పాఠశాల సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్దులు మువ్వన్నెల జెండాను పిరమిడ్ విన్యాస రూపంలో రెపరెపలాడించి దేశభక్తిగేయాల పోటీలను నిర్వహించారు.

## ప్రతీ గడపలో సంక్షేమ స్వాగతం

### అడుగడుగున హారతులు, పూలవర్షం కురిపిస్తున్న ప్రజలు





గాజువాక, ఆగస్టు 2, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 73వ వార్డులో నిర్విరామంగా కొనసాగుతుంది. జీవీఎంసీ 73వ వార్డు సింహగిరికాలనీలో కార్పొరేటర్ శ్రీమతి భుపతిరాజు సుజాత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డికి ప్రజలు ఎదురెళ్లి ఘనస్వాగతం పలికారు. ప్రతీ గడపకు వెళ్లి ఈ మూడేళ్ల పాలనలో ప్రజలకు ఎంత లబ్ది చేకూర్చామో వివరిస్తూ ఎమ్మెల్యే నాగిరెడ్డి, కమిషనర్ లక్ష్మీశ, ఇంచార్జి దేవన్‌రెడ్డి లబ్దిదారులకు వివరించారు. గడప గడపకు కార్యక్రమంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులకు, సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్సీ పొందూరు సింహాచలం, నాయకులు భూపతిరాజు శ్రీనివాసరాజు, కంది పైడినాయుడు, విశ్వనాథవర్మ, పిల్లా సూర్యకుమారి, కర్రి ప్రసాద్, భగవాన్, రామకృష్ణరాజు, శంకర్, కొండపల్లి లక్ష్మీ, పద్మ, వరలక్ష్మీ, కమల్, అలీ, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఉక్కు కర్మాగారం కార్మికుల ప్రయోజనాల కోసం పార్లమెంటులో ప్రాస్తవించినందుకు జీవీఎల్‌కు కృతజ్ఞతలు

గాజువాక, ఆగష్టు 2, ప్రభాతవార్త.



విశాఖ ఉక్కు కార్మికుల ప్రయోజనాలను ఎలా పరిరక్షిస్తుందని పార్లమెంటులో ప్రశ్నించిన దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుకి గాజువాక బీజెపి తరుపున నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. 32మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవే టుపరం కాకుండా సెయిల్‌లో విలీనం చేయాలని గుర్తింపు యూనియన్ నాయకుల విన్నపం మేరకు ఆ దిశగా ఆలోచించి ఎన్ఎండిసి లేదా సెయిల్‌లో విలీనం చేసి ఉద్యోగులు నిర్వాశితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. గతంలో రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ఎంఎల్‌సీ పీవీఎన్ మాదవ్ కేంద్ర మంత్రులు దృష్టికి నిర్వాశితసంఘాల నాయకులను తీసుకొని వెళ్లి వారికి తగిన న్యాయం వెంటనే చేయాలని కోరుతూ వినతిపత్రం కూడ సమర్పించామని గుర్తు చేశారు. త్వరలో పార్టీ పెద్దలతో కలిసి మళ్లీ కేంద్ర మంత్రులును కలిసి సానుకూల స్పందన వచ్చేంత వరుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.



**అనకాపల్లి దిశ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి టి.లక్ష్మిని ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ సీఆర్‌పీసీ తిలక్, మహంకళీ ఉద్యోగి ప్రైవేట్ లిమిటడ్ మేనేజర్ పరుశురాం, మోద్రపల్లి పరశురాం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గాజువాక, ప్రభాతవార్త.**

## ములగాడ హౌసింగ్‌కాలనీలో కొత్త పింఛన్లు అందజేత

గాజువాక, ఆగష్టు 2, ప్రభాతవార్త.



సచివాలయం 1086331 వాయుపుత్ర నగర్‌కాలనీ, 332 ములగాడ హౌసింగ్ కాలనీలలో కొత్తగా మంజూరయిన ఫించన్లను వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వారికి పెన్షన్‌తో పాటు ప్రతీ ఒక్కలబ్దిదారులుకు ఒక మొక్క ఇచ్చి కాలుష్యం నియంత్రణ కోసం మీవంతుగా మొక్కలు పెంచడంఇ అని చెప్పామన్నారు. కార్యక్రమంలో సీఓ మహాదేవి, సచివాలయం అడ్మిన్‌లు సుధీర్, సుదీప్తి, వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, ప్రవీణ్, నాయకులు రేవళ్ల సత్యనారాయణ, రాజు, కుంచారావు, జిలాని, ఆర్పీ మంజు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై అమిత ప్రేమ

గాజువాక, ఆగష్టు 2, ప్రభాతవార్త.



జీవీఎంసీ 87వ వార్డు బొట్టవానిపాలెంలో అనధికార నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణం పై ఫిర్యాదులు వచ్చినప్పటికీ జీవీఎంసీ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదు పలువురు వాపోతున్నారు. అధికారులు అండతోనే ఈ నిర్మాణం జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులే పరోక్షంగా సహకరించడం పట్ల పలువురు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇటీవలే శెట్టిబలిజ వీధిలో అక్రమ నిర్మాణంకి సహకరించిన జీవీఎంసీ అధికారులే ఈ నిర్మాణంకి కూడా అండగా ఉన్నారని సమాచారం. అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నట్టు ఉంది అక్రమ నిర్మాణదారుల తీరు. పరోక్షంగా అధికారిని సహకారం లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయా అని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారిని అయి ఉండి కూడా ప్రజలకి అందుబాటులో లేకుండా ఫోన్‌లో కూడా స్పందించకకుండా అక్రమ నిర్మాణాలుకి అండగా ఉంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంభందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జీవీఎంసీ 62వ వార్డు గుడివాడ అప్పన్నకాలనీలో వాలంటీర్ చేతివాటం

### ఏడాదిగా ఫించన్ల పంపిణీ మాయాజాలం-పరారిలో ఉన్న వాలంటీర్ శ్రావణి

గాజువాక, ఆగష్టు 2, ప్రభాతవార్త.

పశ్చిమనియోజకవర్గం 62వ వార్డు గుడివాడ అప్పన్నకాలనీ సచివాలయం పరిధిలో కర్రి శ్రావణి అనే వాలంటీర్ ఫించన్ల పంపిణీలో తన చేతివాటం చూపింది. సచివాలయం ఎడ్మిన్ నాగరాజు, వెల్ఫేర్ సెక్రటరీ శ్రీనివాసు చెప్పిన వివరాల ప్రకారం 62వ వార్డులో నివాసముంటున్న గంగిరెడ్డి పద్మావతికి వితంతు ఫించను వస్తున్న క్రమంలో ఆమె కుమారుడు సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగి అవ్వడం వలన రేషన్‌కార్డు ఆగిపోతుందని ఆమెకు మాయమాటలు చెప్పి గత ఏడాది సెప్టెంబర్ నెల నుండి ఫించన్‌ను వాలంటీర్ తీసుకొని వాడేసుకుంటుంది. ఈ విషయం స్థానిక కార్పొరేటర్ దృష్టికి రావడంతో తాము ఎంక్వైరీ చేసామని బాధితురాలు ఫిర్యాదుతో జోనల్ కమిషనర్ కృష్ణకు సమాచారం ఇవ్వడంతో బాధితురాలుకి ఇప్పటి వరుకు రావల్సి న ఫించను మొత్తంను వాలంటీర్ వద్ద నుండి వసూల్ చేసి ఆమెకు ఇవ్వాలని వాలంటీర్ శ్రావణిని విధుల నుండి తొలగించాలని చెప్పారన్నారు. అయితే వాలంటీర్ ఫోన్ పనిచేయడం లేదని ఆమె పరారిలో ఉందని చెప్పారు. బుధవారం ఉదయం వరుకు చూసి ఆమె పై మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన

నక్కపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్సు కంట్రోల్‌సొసైటీ అలాగే జిల్లా ఎయిడ్సు నియంత్రణాసంస్థ చైల్డు ఫర్‌ఇండియా లింక్‌వర్కర్సు సీడ్‌మొ బైల్ ఐసిటిసి ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం ఉపమాక న్యాయంపూడి గ్రామాల్లో సీడ్‌మొబైల్ ఐసిటిసి టార్గెట్ పీపుల్‌కు హెచ్ఐవి ఎయిడ్సు పరీక్షలు జరిగాయి. ఈకార్యక్రమంలో లింక్‌వర్కర్ స్కీమ్ గోవిందుమా ట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్సుపట్ల అవగాహన కల్పిస్తూ గర్భిణీమహిళలు తప్పనిసరిగారక్తపరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్సు పైఅవగాహన కల్పిస్తూ అవసరమైన వారిని గుర్తించి 46మందికి రక్తపరీక్షలు చేసారు. అదేవిధంగా కరోనాపై కూడా అవగాహన కలుగచేసారు. ఇందులో భాగంగాలింక్‌వర్కర్ కె ఇందిర, ఎల్‌టి కె కిషోర్‌కుమార్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త





విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు కళింగనగర్, శంకర్‌నగర్, సీతన్న గార్డెన్స్, తదితర ప్రాంతాల్లో సుమారు కోటి పది లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్లు, సీసీ రోడ్లు, సిసి డ్రైన్లు, పలు అభివృద్ధి పనులకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, జీవీఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం 12 లక్షల రూపాయలతో ఆధునీకరణ చేసిన ఆది ఆంధ్రసేవా సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 50వ వార్డ కార్పొరేటర్ వి.ప్రసాద్, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఈఈ శ్రీనివాస్, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, పైడి ప్రతాప్, బి.తిరుమల రావు, ప్రసన్న రెడ్డి, దమయంతి, లక్ష్మణరావు, ధర్మవతీ, రత్న, పుచ్చా చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వరరావు, మోహన్‌రావు, శ్యామ్ కరిమి రెడ్డి, గణేష్, ధరే మ్రంద్ర, భాస్కర్, శివశంకర్, సాయి, అంబేత్కర్‌కాలనీ ఆదిఆంధ్రసేవా సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవం

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఎన్‌సిసి సంయుక్తంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.ఎస్ శోభబారాణి, తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డా.ఎసహడి పుష్పలత, ఎన్‌వి పద్మకుమారి, ఎస్ అనురాధ, ఎన్‌సిసి కోఆర్డినేటర్ డా.కె.గీతాంజలి, అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థునులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి



అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకట వెంకయ్య 146వ జయంతికి రాజీవ్‌గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత, శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ రవికుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు లక్ష్యసాధకుడు 1876 ఆగస్టు 2న భట్ల పెనుమర్రు గ్రామంలో జన్మించిన జాతీయ జెండా రూపకర్త పింగళి అని అన్నారు. స్వాతంత్రం అనంతరం జెండా మధ్యలో అశోక్ చక్రం చేర్చి అందరు ప్రశంసలు అందుకున్నారు. నేడు ఆజాదిక అమృత మహోత్సవం సందర్భంగా జాతీయ జెండా రూపకర్తకృషిని ప్రభుత్వం గుర్తించి వీరి పేరట కార్యక్రమం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డా.వై లక్ష్మణరావు, గేదెల శ్రీహరి, దాకమర్రి బాలాజీ, ఏ

## అజాది కా అమృత్ మహోత్సవ్-పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలు

### - జాతీయ జెండా ఆవిష్కరణ : రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త




రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె రోజా నగరి పిసిఎన్ హైస్కూల్‌లో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ ఈరోజు పింగళి వెంకయ్య 146వ జయంతిని దేశమంతా నిర్వహించుకోవడం చాలా గర్వకారణంగా వుందని అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈరోజు మన తెలుగు గడ్డ మీద పుట్టిన మన మువ్వన్నెల జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని మన రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పింగళి వెంకయ్య కుటుంబాన్ని గతంలో స్వయంగా కలిశారని, పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలు స్వయంగా ముఖ్యమంత్రి జెండా ఎగురవేసి ప్రారంభించారని అన్నారు. మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామంటే అందుకు కారణమైన స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటూ రేపటి తరాలకు తెలియజేసేందుకు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకునేలా ఈ ఆజాదీకా అమృత్ ఉత్సవాలను మన రాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధానమంత్రి పిలుపునకు స్పందించి మన రాష్ట్రంలో ఆ మహానుభావులను స్మరించుకునేలా గొప్పగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నిర్వహిస్తున్నామని వివరించారు. బ్రిటీష్‌వారిపై తిరగబడ్డ తెలుగువారు అల్లూరి చరిత్ర శాశ్వతంగా భావితరాలకు గుర్తుండేలా ఘనంగా అల్లూరి జయంతిని నిర్వహించామని కోట్ల రూపాయలు ప్రభుత్వమే ఖర్చు చేసి ఘనంగా నిర్వహించిన వేడుకల్లో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పాల్గొన్నారని తెలిపారు. మనదేశం పుట్టి ఎన్నో వందల ఏళ్ళయినా ఈ దేశం గర్వంగా ఎగరేసే జాతీయ జెండా మాత్రం ఒక్కటే ఉంటుందని మనమంతా తెలుసుకుని గర్వంగా ఎగరేసే ఆ మూడు రంగుల జెండాను ఆవిష్కరించిన పింగళి వెంకయ్య మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం నిజంగా ఈ తెలుగు గడ్డ యావత్ గర్వపడాల్సిన విషయమని పేర్కొన్నారు.



ఈ భారతదేశంలో ఎప్పటికీ రాని ఆలోచన మన పింగళి వెంకయ్యకు వచ్చి మన దేశానికి ఒక జాతీయ పతాకం ఉండాలనే ధ్యేయంతో స్వయంగా రూపకల్పన చేసి 1916లో భారతదేశానికి ఒక జాతీయ పతాకం అనే పుస్తకాన్ని వెలువరించారని చెప్పారు. 1921లో మన విజయవాడలోనే మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశంలోనే పింగళి వెంకయ్య రూపొందించిన మూడు రంగుల మువ్వన్నెల పతాకాన్ని మన జాతీయ పతాకంగా గుర్తిస్తూ ఏకగ్రీవంగా ప్రతిపాదించారని గుర్తు చేశారు. పింగళి వెంకయ్య ఆ మూడు రంగుల జెండాను అశోక చక్రంతో కలిసి రూపొందించడం వెనుక ఓ గొప్ప సందేశం ఉందని అన్నారు. కాషాయ రంగును శాంతికి చిహ్నంగా ఆకుపచ్చ రంగుని శౌర్యానికి గుర్తుగా, అశోక ధర్మ చక్రాన్ని ధర్మానికి గుర్తుగా సూచిస్తూ మన జాతీయ జెండాలో పొందుపరిచారని తెలిపారు. ఈ దేశ జెండా మన దేశంలోనే కాదు భారతీయులు ఎక్కడున్నా, భారతదేశ ప్రతినిధులు ఎక్కడికి వెళ్లినా అక్కడ రెపరెపలాడుతూ ఉంటుందని చెప్పారు. యావత్ భారతదేశం మన తెలుగువారిని గౌరవించేలా శాశ్వత కీర్తిని మనకి ఇచ్చిన మహానుభావుడు పింగళి వెంకయ్య త్యాగాన్ని స్ఫూర్తిని గొప్పతనాన్ని భావితరాలు ఎప్పటికీ గుర్తుండేలా ఇలాంటి వేడుకలు రాబోయే రోజుల్లో మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్‌ను మంత్రి పరిశీలించారు. పిసిఎన్ హైస్కూల్ నుంచి ఓ వంద గజాల భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, విద్యార్థులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్థికి ఘన సత్కారం

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు శ్రీకృష్ణాపురం గురుకులంలో ఇంటర్మీడియట్ చదువుతున్న చిట్టుమాని తేజ ఇంటర్ ద్వితీయ సంవత్సరం అమెరికా గురుకుల పాఠశాలకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో మంగళవారం ఉపాధ్యాయుల సమక్షంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణతో పాటు జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దద్దిమి కోటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భారతదేశంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో కెనడి లూగర్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాం కింద జాతీయ స్థాయిలో అమెరికాలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదవడానికి ఎంట్రన్స్ టెస్ట్‌లో సత్తాచాటి తేజ ఎంపిక కావడం విశేషమన్నారు. అమెరికాలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఇంటర్ చదివేందుకు అమెరికా వెళ్తున్న తేజను దద్దిమి కోటేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం కో-ఆర్డినేటర్ రూపావతి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు బేతా దుర్గారావు, బి.వెంకటరెడ్డి, పిల్లి వీరాబా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణపుష్పార్చన

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



నగరంలోని బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగుతున్న శ్రావణలక్ష్మి పూజలు 5వ రోజు శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. ఈ పూజలో 16మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. మంగళవారం శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదల పద్మారాదన నేటి ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో నిర్వహించడం జరిగింది. ఈ పూజలో ఆరుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1116/- రూపాయలు గాను, శ్రీ అమ్మవారి దేవస్థానంలో లక్ష కుంకుమార్చన ప్రత్యేక పూజ మంగళవారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు నిర్వహించారు. ఈ పూజలో నలుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి నెల ముదటి మంగళవారం నిర్వహించబడును రూ.10వేల రూపాయలు చెల్లించిన వారి తరపున నలుగురు దంపతులకు ఈ ప్రత్యేక పూజకు అనుమతించబడును లేదా రూ. 2516/- చెల్లించిన దంపతులు కూడా పాల్గొనవచ్చును. ఈ పూజలకు కావలసిన పూజా సామాగ్రిని దేవస్థానం వారే సమకూర్చేదరు.

**ఆయుష్య హోమం:**

నగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆయుష్య హోమం ఉత్తరా నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) రోజైన నేటి ఉదయం 8 గంటల నుంచి నిర్వహించారు. ఈ సేవలో ఉభయదాతులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహాణాధికారిణి కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ..

### 44వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు




అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెం సచివాలయం ముస్లిం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గడప గడపకు వెళ్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నికల సమయంలోనే ప్రజా ప్రతినిధులు దర్శనమిచ్చే వారిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మరెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి.ఉషశ్రీ, కామేశ్వరి, వి.ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు వార్డు అధ్యక్షులు నీలి రవి, కెపి రత్నాకర్, డైరెక్టర్లు, రాయుడు, శ్రీను, 44వ వార్డు నాయకులు, హాబీబ్, బేగం మున్ని, హీర, షోఫియా, పి.గోపి, వెంకటరావు, సీతారాం, బషీర్, ముస్తాఫా, సీనియర్ నాయకులు చిరంజీవి, ఐ.రవికుమార్, షేక్ బాబ్జి, బి.గోవింద్ కె చిన్నా, కోదూరుసుశీల, యస్ రాము, పావని, కృష్ణా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌వి ప్రసాద్‌లో రిప్రాక్టివ్ శస్త్రచికిత్స సేవలు





ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లో అత్యాధునిక అధునాతన రిప్రాక్టివ్ శస్త్రచికిత్సా సేవలు అందుబాటులో ఉందని, ఈ శస్త్ర చికిత్స ద్వారా మీరు కళ్ళద్దాలు లేదా కాంట్రాక్ట్ లెన్సులు పెట్టుకోవడం వలన మీ వృత్తి జీవితంలో ఇబ్బంది ఎదుర్కోవల్సిన అవసరం లేదని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలోని కార్నియా ఇన్స్టిట్యూట్‌లో ఫాకల్టీ డా॥ పంకజ్ పరాశ్రమ్ దొంగ్రే ఓ ప్రకటనలో తెలిపారు, రిప్రాక్టివ్ లేదా లాసిక్ శస్త్ర చికిత్స మంచి ఫలితాలతో చాలా సాధారణంగా చేయబడుతున్న మరియు సురక్షితమైన ప్రక్రియ అని తెలిపారు. లాసిక్ చేయించుకోవడానికి రోగికి కనీసం 18ఏళ్ళు, వీలైతే 20 ఏళ్ళు మరియు ఆపై వయస్సు ఉండి ఉండాలని, అదే విధంగా రోగి మంచి ఆరోగ్యంతో ఉండాలని, దృష్టి జటిలతలకు దారితీయగల ఏ ఆరోగ్య సమస్యలూ ఉండకూడదన్నారు. ప్రిస్క్రిప్షన్ పవర్ కనీసం 12 నెలలు పాటు స్థిరంగా ఉండి ఉండాలని వారి కార్నియా అవసరమైన మందంగా ఉండాలన్నారు. దీనిని ధృవపరచడానికి ఒక కార్నియల్ టోప్రోగ్రఫీ స్కాన్ చేయబడుతుందని, ఈ ప్రమాణాలలో ఏ ఒక్కటైనా మీలో లేకపోతే అది మీ చూపును మరింత బలహీనపరిచి, సమస్యలకు దారితీస్తుందని కాబట్టి మీ సర్జన్ లాసిక్ ప్రక్రియకు వ్యతిరేకంగా మీకు సలహా ఇవ్వవచ్చు, గర్భవతులు లేదా చనుబాలు ఇస్తున్న స్త్రీలు లేదా తరుచుగా కళ్ళు నులుముకునే అలవాటున్న వారు ఈ శస్త్ర చికిత్సకు యోగ్యులుకారన్నారు డా॥ పంకజ్ పరాశ్రమ్ దొంగ్రే.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

### 393 అడుగుల జాతీయజెండాతో భారీ ర్యాలీ : ప్రముఖ వైద్యులు జహీర్ అహ్మద్



జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ గౌరవాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు జహీర్ అహ్మద్ డిమాండ్ చేసారు. మంగళవారం పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీస్వామి వివేకానంద సంస్థ నుంచి 393 అడుగుల భారీ జాతీయపతాకంతో పాత నగరంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగళివెంకయ్య గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, వందేమాతరం, హోమ్‌రూల్, ఆంధ్ర ఉద్యమాల్లో పింగళి వెంకయ్య ముఖ్యభూమిక పోషించారని ఆయన గుర్తుచేశారు. ఈ భారీ జాతీయపతాక ర్యాలీలో పాల్గొన్న దేశభక్తిగలవారంతా భారతమాతాకు జై నినాదాలతో పాతనగరం మార్మోగింది. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రౌండ్‌టేబుల్ సేవా సంస్థ చైర్మన్ మక్సూద్‌అహ్మద్,సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, బండారు గణపతిస్వామి వాసుపల్లి భోనాజీరావు, అల్లుమల్లు సోంబాబు,దూడరాజు, శ్రీరామ్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ టిక్కెట్ కేటాయించాలని బిసి నాయకుల వినతి

జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేసేందుకుతమకు అవకాశం కల్పించాలని బిసి నాయకులు గొర్లెశ్రీనివాసనాయుడు టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జిని కోరారు. ఉత్తరాంధ్రాలో అత్యధిక జనాభా వెనుకబడిన తరగతులకు చెందిన తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన నాకు పార్టీ తరుపున అవకాశం కల్పించాలని దక్షిణ నియోజకవర్గం నాయకులతోకలిసి గొర్లెశ్రీనివాసనాయుడు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు అధ్యక్షులు సిఎం రమణ, పోలారాజు, కేదారి లక్ష్మి, దొకర వెంకటేష్, చొప్ప సత్యనారాయణ, ఆచారి, చిన్న బంటుపల్లి సూర్యనారాయణ, దాసన సత్యనారాయణ, రవిశంకర్, మేరీ, ఆదిలక్షమ్మ, సరోజిని, హేమలత, చిన్ని, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ షాప్సీలో విభిన్న రాఖీలు

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

రానున్న రక్షాబంధన్‌ను పురస్కరించుకొని షాప్సీలో విభిన్న తరహా రాఖీలను అందుబాటులో ఉంచినట్టు ఈకామర్స్ ఫ్లిప్ కార్డు ప్రతినిధి తెలిపారు. తోబుట్టువుకు ఈ రక్షాబంధన్ కోసం చేసే షాపింగ్‌కార్ట్‌లో ఏమి జోటించాలనుకుంటే షాప్సీ బై ఫ్లిప్‌కార్డ్ ఈ విషయంలో పూర్తిగా సహాయపడటానికి మందుందన్నారు. పూర్తి ఆలోచనాత్మకంగా రాఖీలను ఎంపిక చేయడంతో పాటుగా కాంబో ఆఫర్లను సైతం అందిస్తున్నారన్నారు. షాప్సీ ప్రతి ఒక్కరికీ నచ్చే రీతిలో కేవలం 39 రూపాయలు ప్రారంభ ధరతో ఉన్నాయన్నారు. రాఖీ కోసం షాప్సీ అందిస్తోన్న సిఫార్సులుగా ఆస్‌లెట్ రాఖీలు, డిజైనర్ రాఖీలు, రాఖీ సెట్ తదితర విభిన్న తరహా రాఖీలను షాప్సీ యాప్‌పై తొంబై తొమ్మిది రూపాయల ప్రారంభ ధరతో అందిస్తుందని దీంతో పాటు రాఖీ చాక్లెట్ కాంబో కూడా అందుబాటులో ఉందని చెప్పారు.

## 53వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త





విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు శివనగర్, నరేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో సుమారు నలబై మూడు లక్షల యాభైవేలు రూపాయలు వ్యయంతో శ్మశాన వాటిక ప్రహరీ గోడ పునర్మిర్మాణం కొరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, స్టాండింగ్ కమిటీ మెంబర్, 53వ వార్డు కార్పొరేటర్ అర్కుత్‌అలితో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, 53వ వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఈఈ శ్రీనివాస్, చిరంజీవి, షేక్ బాబీ, రామలక్ష్మి, హనుమంతు, రామారావు, జ్ఞానేశ్, సూర్యపాత్రుడు జయ, జోష్న, చిన్నా, లక్ష్మి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోనేషియాలో తళుక్కుమన్న తెలుగు నృత్యాలు

### టీనా, వైష్ణవిలకు అంతర్జాతీయ డిప్లొమాలు





అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఇండోనేషియాలో జరుగుతున్న ఇంటర్నషనల్ కల్చరల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం మంగళవారం సాయంత్రంతో ఘనంగా ముగిశాయి. ముగింపు ఉత్సవంలో విశాఖ జిల్లాకు చెందిన ఆర్ హెచ్ టి నా, బి అనురాధ, నిత్య సంతోషిణి, వైష్టవి, చేసిన తెలుగు జానపద గిరిజన సాంప్రదాయ శాస్త్రీయ నృత్యాలు ఆంధ్ర సాంస్కృతిక ఖ్యాతిని చాటి చెప్పాయి. ఈ బాల కళాకారులు చేస్తున్నంతసేపు ఇండోనేషియా కళాభిమానులు హర్షధ్యానాలతో ప్రోత్సహించారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజ్ రూపొందించిన కోలాటం, జుంబారే జుంబా నృత్యాలను పూజిత చందన ఆర్ హెచ్ టీనా, వైష్ణవి, మన్ననలను అందుకున్నారు. ఈ మూడు రోజుల కల్చరల్ ఎక్స్చేంజ్ ప్రొగ్రామంలో భాగంగా టీనా కళాబృందానికి జానపద నృత్యంలో శిక్షణ ఇచ్చారు. దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో జరిగే అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొంటున్న టీనా, వైష్ణవి లను ఇండోనేషియా ప్రభుత్వం ఉన్నతాధికారులు నిర్వాహకులు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేశారు. అదేవిధంగా స్కూల్ ఆఫ్ థియేటర్స్‌కు చెందిన కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజుకు ఇంటర్నేషనల్ బెస్ట్ ఫోక్ కొరియోగ్రాఫర్ అవార్డుతో సత్కరించారు. ముగింపు ఉత్సవంలో టీనా బృందం చేసిన పంజాబి నృత్యానికి నిర్వాహకులు అతిధులు అడుగులు వేస్తూ భారతదేశ జానపద నృత్యం పట్ల తమ ఉత్సాహాన్ని చాటి చెప్పారు.

## తల్లి పాల ఆరోగ్యంపై గీతం వైద్య విద్యార్థుల ర్యాలీ



రుషికొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వ విద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ పిలుపునిచ్చారు. స్థానిక పెదజాలరపేట, మోదవలసలో నిర్వహించిన వైద్య నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల వారోత్సవాలు అవగాహన ర్యాలీని మంగళవారం ప్రారంభించారు. తల్లి పాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మంచిదన్నారు. జిమ్‌సర్ సామాజిక వైద్య విభాగం నిపుణులు డాక్టర్ నాగమణి, డాక్టర్ రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు. బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించడం తప్పనిసరి అని అన్నారు. తల్లిపాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగటంతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాల సంస్కృతిని విడనాడకుండా కొనసాగించాలని ఆయన సూచించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. ర్యాలీలో పోషకాహరలోపం తప్పిద్దా-తల్లిపాలు ఇప్పిద్దాం, డబ్బాపాలు, వద్దు తల్లిపాలు ముద్దు, చనుబాల పోషణ ఆరోగ్యానికి రక్షణ అనే నినాధాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

## ఆక్వాకల్చర్ విద్యార్థులు క్షేత్ర పర్యటన

అల్లిపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త



డాక్టర్ విఎస్ కృష్ణా డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ విద్యార్థులు భారతమత్స్య పరిశోధన సంస్థ విశాఖపట్నంగా మత్యదర్శిని నౌకలో వివిధ రకాల చేపజాతులను పరిశీలించి అవగాహన ఏర్పర్చుకున్నారు. భారత మత్స్యపరిశోధన సంస్థ శాస్త్ర వేత్తలు డాక్టర్ కార్, డాక్టర్ వి ఎ ప్రసాద్ చేపల శాస్త్రయ నామాలు, వాటి గుర్తింపు లక్షణాలు తెలియజేశారు. చేపల వేట నిషేదము తరువాత చేపలు సంఖ్య ఆశాజనకముగా ఉందని తెలియజేశారు. మత్య షికారి, మత్యదర్శినిలోని చలువ గదులలోని చేపలు వంజరము, చందువా చేపలు వ్యాపరపరంగా ఎక్కువ రేట్లు ఉంటాయని తెలియజేశారు. సముద్రజలాలలో ఎక్కడా ఏ చేపలు దొరకుతాయో తెలుసుకొనుటకు రిమోట్ సెన్సింగ్ పద్దతులను వినియోగిస్తారని తెలిపారు. విద్యార్థులు పై అంశం లను క్షుణంగా తెలుసుకొని వారి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు చాలా ముఖ్యమని అన్నారు. మరిన్ని క్షేత్ర పర్యటనలవలనే జ్ఞాన సముపార్జన్ జరగుతుందని తెలియజేశారు. ఈ పర్యటనలో జంతు శాస్త్ర అధిపతి డా.పి జయ, డా.కె రామారావు, బి అరుణ మార్గదర్శకము వహించారు.



## పింగళి వెంకయ్య జయంతి

**నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయాల్లో పింగళి వెంకయ్య 146వ జయంతి కార్యక్రమం గ్రంథాలయాధికారి కె.జనార్థన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రంగబాబు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రంగబాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందిం చిన జాతీయ జెండాతో భక్తి, స్ఫూర్తితో పాటు ప్రతి భారతీయుడి ఆత్మాభిమానం కనిపిస్తుందని అన్నారు. పింగళి 1876 ఆగస్టు 2న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా మచిలీపట్నం వద్ద భట్ల పెను మర్రులో తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అజాద్‌కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఇంటిపై ఆగస్టు 13 నుంచి 16 వరకు మూడు రంగుల జెండా ఎగురవేయాలని సూచించారు. 1909లో ఏలూరులో జరిగిన వ్యవసాయ ప్రదర్శనతో పింగళి ప్రతిభను గుర్తించి బంగారు పతాకాన్ని బహూకరించారని రంగబాబు వివరించారు. ఉపాధ్యాయులు సిహెచ్ సతీష్ గ్రంథాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది వి.రమణమ్మ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొరుప్రోలు కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడిగా రాముడురాజు ఎంపిక

**ఎస్. రాయవరం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం, కొరుప్రోలు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా చేకూరి శ్రీరామచంద్ర రాజు అలియాస్ రామురాజును ప్రభుత్వం నియమించింది. మంగళవారం ఉదయం కొరుప్రోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు రాముడురాజు నియామకాన్ని ధృవీకరించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను రైతాంగం సేవలకు ఉపయోగిస్తానని రాము రాజు అన్నారు. తనను గుర్తించి బాధ్యతను అప్పగించిన గౌరవ ఎమ్మెల్యే బాబూరావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన రాముడురాజును గ్రామ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ కొరపాటి గోపాలం, యర్రా త్రిమూర్తులు, కొంగర రాజు జానకి సురేష్, పినపాత్రుని రాజు తదితరులు ఘనంగా సన్మానించారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

**ఎస్. రాయవరం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తాయని నక్కపల్లి క్లష్టర్ సిడిపివో శ్రీవిద్య అన్నారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ ఆవరణలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు గ్రామ స్థాయిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారనియమాలను వివరించారు. ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు అవసరమైన అన్ని రకాల నిత్యావసరాలను అందిస్తున్నందున, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.లోవలక్ష్మి, ఎంపిటిసి కె.వెంకటలక్ష్మి, ఎస్.రాయవరం క్లష్టర్ సూపర్ వైజర్ డి.తులసి, పెదగుమ్ములూరు క్లష్టర్ సూపర్ వైజర్ బి.కనకదుర్గ, కొరుప్రోలు క్లష్టర్ సూపర్ వైజర్ ఎస్‌కె నిషా అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తరగతులను తరలించాలంటే తల్లిదండ్రుల కమిటీల ఆమోదం తీసుకోవాలి

**మాధవధార, ఆగస్టు 2 ప్రభాతవార్త**

పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 5870 ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తుంటే అందులో 820 పాఠశాలల నుంచి తల్లిదండ్రుల వ్యతిరేకత ఎంఎల్ఎల ద్వారా తెలిసిందని సర్పంచుల అభిప్రాయాలు అడగడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందన్నారు. అసలు తల్లిదండ్రుల కమిటీల అభిప్రాయం ఎందుకు తీసుకోరని సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించడానికే 3,4,5, తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలిస్తున్నాం అంటున్నారని మరి జిఓ 117 ప్రకారం నమోదు 98 శాతం కంటే తక్కువ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎస్‌జిటిలను మాత్రమే ఇస్తున్న మాట వాస్తవం కాదా అన్నారు. అది కూడా ఎనిమిది తరగతులకు గరిష్టంగా 4గురు ఉపాధ్యాయులు మాత్రమే కేటాయించడం నిజం కాదా అని నమోదు 137 కంటే తక్కువ ఉన్న ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయ, పిఇటి పోస్టులను రద్దుచేస్తున్న విషయం నిజం కాదా అని ఇంకా మంచి నమోదు ఉండి పేరు తెచ్చుకున్న ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య సగానికి సగం తగ్గించడం నిజం కాదా అని, నమోదు ఉండి పేరు తెచ్చుకున్న ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య సగానికి సగం తగ్గించడం నిజం కాదా అని అన్నారు. 441 నుంచి 480 మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు 21 మంది ఉపాధ్యాయులుండగా ఈ జిఓ 117 ప్రకారం వారిని 12 తగ్గిస్తున్న మాట వాస్తవం కాదా అని చట్టం కాని జాతీయ విద్యా విధానాన్ని చూపిస్తూ విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రాథమిక పాఠశాలలను ముక్కలు చేయడం ఎంత వరకు సరియైనదో కార్యదర్శి వివరించగలరా అని ప్రైవేటులో కూడా మాతృభాషామాధ్యం అమలు చేయమని విద్యాహక్కు చట్టం జాతీయ విద్యా విధానం చెబుతుంటే జిఓ 117 ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కూడా తెలుగు మాధ్యమానికి అవకాశం లేకుండా చేసింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎఎస్ నాయుడు గౌరవాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ జిల్లా, కౌన్సిల్ మెంబర్ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం తగదు : సిఐటియు

**అరకులోయ ఆగస్టు 2 ప్రభాతవార్త**



విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం సమస్యలు పరిష్కారానికై ఛలో విజయవాడ వెళుతున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న ఉమామహేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి పొద్దు బాలదేవ్‌లు స్టేషన్‌కు వెళ్లి కార్మికులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా ఉద్యమిస్తుంటే, సమస్యలు పరిష్కరించవలసింది పోయి ప్రభుత్వం ఉద్యమాన్ని నిర్బంధించడం సమంజసం కాదని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఐదు నెలలుగా జీతాలు లేక కార్మికులు అర్ధ ఆకలితో ఉద్యోగాలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. వైఎస్ జగన్ పాదయాత్రలో కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మి కుల యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ అప్పలస్వామి, కార్యదర్శి ఏ.మంగరాజు, అభి, భాస్కర్ గోవర్ధన్, అప్పలరాజు, మోహన్ దయనిది, గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో భారీ వర్షం



**ముంచంగిపుట్టు, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రం లోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షపు నీటితో చిన్న చిన్న పిల్ల కాలు వలు సైతం ఉధృతంగా ప్రవహిం చాయి. కిలగాడ, మాకవరం, జర్జుల, జర్రెల, లక్ష్మీపురం, జోలాపుట్టు, సుజనకోట, కర్రిముఖిపుట్టు, పంచాయితీల్లో పలు చోట్ల వరి పంట పొలాలు నీట మునిగాయి. మట్టి దిబ్బలు పంట పొలాల్లోకి కొట్టుకు వచ్చాయి. దీంతో గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కుమడ నుంచి బూసిపుట్టు రహదారి అంతా బురదమయంగా మారడంతో మంగళవారం బూసిపుట్టు వారపు సంతకు వెళ్లి వచ్చే వ్యాపార వాహనాలు బురదలో కూరుకుపోవడంతో అవస్థలు పడుతూ రాకపోకలు చేశారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

**అరకులోయ, ఆగస్టు 2 ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ, రైల్వే అధికారి ఐపిఎఫ్ ఎం.మహేష్ చేతుల మీదుగా పింగళి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే త్రివర్ణ పతాక రూపశిల్పి అయిన పింగళి వెంకయ్య జన్మదినాన్ని జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, వై. విజయలక్ష్మి మాట్లాడుతూ పింగళి వెం కయ్య వివిధ దేశాల జాతీయ పతాకాలను అధ్యయనం చేసి, 30 రకాల నమూనాలు తయారు చేసి, 1916లో ఏ నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియాను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, డా.కె.పుష్పరాజు, జి.సుజాత, పి.సుందరిరాణి, ఎన్.నాగేశ్వరరావు, బి. గుర్రయ్య, ఎం.అనితకుమారి, జి.సంధ్య, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, పి.శోభన్, రైల్వే పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పింఛన్ చారిత్రాత్మక నిర్ణయం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం అని సుజనకోట సర్పంచ్ వి.రమేష్ అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీల్లో నూతనంగా మంజూరైన వితంతువులు, వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లను మంగళవారం సర్పంచ్ రమేష్ పంపిణీ చేశారు. గతంలో పింఛన్ పొందేందుకు అవస్థలు పడేవారని ముఖ్యమంత్రి జగనన్న తీసుకున్న నిర్ణయంతో పింఛన్ దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయిందని, వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు పనితీరుతో ప్రజలకు సంక్షేమ పాలన అందడంతో పాటు సక్రమంగా పథకాలు అందుతున్నాయని సర్పంచ్ రమేష్ పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శి సోమేశ్వర రావు, సచివాలయ సిబ్బంది కించాయ్య, లీలాప్రసాద్, రాంప్రసాద్, వాలంటీర్ నవీన్‌లు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



మండలంలో బరడ, బంగారుమెట్ట, మాకవరం, పంచాయితీల్లో అడర్లడి ముక్కిపుట్టు, వందనపల్లి, తలబీరడ గ్రామాల్లో ఖాళీగా ఉన్నమూడు వాలంటీర్ పోస్టులకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 20 మందికి వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు పెట్టుకుంటే 17 మంది హాజరయ్యారు. వీరికి ఎంపీడీవో ఏవివి కుమార్ ఇంటర్వ్యూలు చేశారు. ఎంపిక కాబడిన వారికి 3వ తేదీన ఎంపిక పత్రం జారీ చేస్తామని, 5నుంచి వాలంటీర్‌గా బాధ్యతలను స్వీకరించాలని ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డివో చిన్నాన్న, జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణలు పాల్గొన్నారు.

## మహనీయుడు పింగళి వెంకయ్య

**ముంచంగిపుట్టు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మహనీయుడని హెచ్ ఎం పల్లవి పేర్కొన్నారు. మంగళవారం పింగళి వెంకయ్య 147వ జయంతిని స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు అంతా జాతీయ పతాక రూపశిల్పి వెంకయ్య జాతీయ పతాకాన్ని ఏ విధంగా రూపొందించారో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలో 23 పంచాయితీల్లో పలు పాఠశాలల్లో సైతం పింగళి వెంయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో పింఛన్ల పంపిణీ

**పీఎం. పాలెం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



జీవీఎంసీ జోన్ 2 పరిధిలో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు, విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో మేరకున మంగళవారం జీవీఎంసీ 6వ వార్డులో పీఎం.పాలెం అవంతి ఫంక్షన్ హాల్ వద్ద సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో, కొత్త పింఛన్లు కార్యక్రమంలో రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ పాల్గొని కొత్త పింఛన్ దారులకు 2500 రూపాయలు చొప్పున కొత్త పింఛనులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చేయలేని పనులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ ఒకటో తేదీ వస్తే తెల్లవారుజాము నుంచి లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది వాలంటరీ ద్వారా పింఛను అందజేయడం జరుగుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అవ్వ తాతలు అందరూ కూడా ఐదు రోజులు కాళ్లు అరిగేలా తిరిగినా ఎన్నో కష్టాలు పడి పింఛను తీసుకునేవారని కానీ ఇప్పుడు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ఏ కష్టం లేకుండా ఇంటి వద్దకే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, సీనియర్ నాయకులు పిల్లా సత్యనారాయణ, ఇ.ఎన్.ఎస్ చంద్రరావు, రాయన సాయి కుమార్, పోతిన ప్రసాద్, పోతిన మూర్తి బాబు, పోతిన ఎల్లాజీ, జి.సంజీవ్, వి.సురేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్లు పింఛనుదారులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



భారత త్రివర్ణ పతాకానికి రూపకల్పన చేసిన ప్రజానిధి పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించడం అయినది.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు





**పాడేరు ఆగస్టు2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, గిరిజన శాఖామాత్యులు పీడిక రాజన్న దొరతో కలసి పాడేరు శాసన సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా. తమర్భ నరసింగరావు శ్రీశైలంలో మల్లికార్జున స్వామి వారిని దర్శిం చుకున్నారు. జ్యోతిర్లింగాలను దర్శించున్న ఈ దంపతులు పాడేరు నియోజకవర్గంతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. పార్వతీపరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖుల్లో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు పాలకొండ శాసన సభ్యులు వి.కళావతి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరం




**పీఎం పాలెం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

హెల్ప్ ది హెల్ప్ లెస్ సంస్థ విశాఖ జగదాంబ జంక్షన్‌లోని సెంట్ అంతోని స్కూలు చర్చి ఎదురుగా గల మదర్స్ బ్లడ్ బ్యాంకులో అధికంగా యువత రక్తదానం చేసినారు. దీనికి వచ్చిన డి పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరాల మధ్య ఉన్న యువతీ యువకులు వారి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలన్నారు. ఈ రక్త దానం ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి 15 రోజులకు ఒకసారి ప్లేట్లెట్స్ దానము చేయవచ్చని ఎటువంటి అపోహలు ఉండకూడదని రక్తదానం వలన వ్యాధులను ఎదుర్కొనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. హెల్త్ ది హెల్ప్ లెస్ సంస్థ ప్రెసిడెంట్ ప్రభుదాసు, వైస్ ప్రెసిడెంట్ ముత్యాలు డాక్టర్ సురేష్ బాబు గాయత్రి, వినోద్ బాలు బ్లడ్ బాంక్ సభ్యులు పాల్గొన్నారు.

## సీతమ్‌లో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు


**మాధవధార, ఆగస్టు 2 ప్రభాతవార్త**




జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు సీతమ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యము కోసం పోరాడిన వీరుల పోరాటాలను, వారి త్యాగాలను మననం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు, ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, విభాగాధిపతులు, అధ్యాపకులు పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు, లెఫ్టినెంట్ వరలక్ష్మి, కేరటేకర్ ప్రశాంత్, సిఎస్ఓ, అధ్యాపకులు, విద్యార్థులు 100అడుగుల జాతీయ పతాకముతో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటి చెప్పారు.

## ఘనంగా మంగళ గౌరీ వ్రతం

**మాధవధార,ఆగస్టు 2 ప్రభాతవార్త**



మురళీనగర్‌లో గౌరీ సేవా సంగం ఆఫీసు వద్ద మంగళవారం ఘనంగా మంగళ గౌరీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రెసిడెంటు పెంటకోట వెంకటేశ్వ రరావు, శ్రీనివాసు, రామరాజు, తాతారావు, భాస్కరరావు, వెంకటేష్, సభ్యులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, టీడీపీ సీనియర్ లీడర్ సనపల వరప్రసాద్ పాల్గొన్నారు.

## బళ్లారి రాఘవ జయంతి

**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



పలు నాటకాలలో నటించి విశేష పేరు ప్రఖ్యాతులు పొందిన బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.

## శ్రీ మరిడి తల్లి అమ్మవారి హుండీలకు సీలు



**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

శ్రీ మరిడి తల్లి అమ్మవారి గుడిని దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హుండీలకు సీలు వేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈవో సాంబశివరావు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ హుండీలకు తాళాలు వేయడం జరిగిందని తెలిపారు.

## యువ సంఘర్షణ యాత్రను విజయవంతం చెయ్యాలి

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు

**పాడేరు, ఆగస్టు2, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు యువ సంఘర్షణ యాత్రను విజయవంతం చెయ్యాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పిలుపు నిచ్చారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజే వైఎం యువ సంఘర్షణ యాత్ర కర పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె రాఘవేంద్ర రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేవైఎం హుకుంపేట మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష


**యలమంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 13 మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని మంగళవారం వారిని కోర్టులో హాజరుపరచగా 8మందికి జైలు శిక్ష విధించడం జరిగిందని మిగతా ఐదుగురికి 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా ప్రమాదాలకు గురవుతాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా రోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

**యలమంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో పోతిరెడ్డిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కన్నబాబు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే కన్నబాబు ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను అందరికీ వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తానని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందరి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం అదృష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్ వైఎస్ఆర్సిపి యలమంచిలి పట్టణ అధ్యక్షులు ధర యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజల నాగేశ్వరరావు తహశీల్దార్ రాణి అధికారులు, రూరల్ ఎస్సై సన్నీబాబు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి : ఎమ్మెల్యే

**యలమంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

అక్రమ నిర్మాణాలను తక్షణం కూల్చివేయవలసిందిగా తహశీల్దార్ రాణి అమ్మాజీని ఎమ్మెల్యే కన్నబాబు ఆదేశించారు. యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కన్నబాబు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి సుమారు 95 సెంట్లు గ్రామ కంటంలో కొంత భాగం ఇళ్ల నిర్మాణం జరిగింది. దీనిని ఎమ్మెల్యే కన్నబాబు పరిశీలించగా అక్కడే ఉన్న తహశీల్దార్ రాణి అమ్మాజీనీ తక్షణం ఈ స్థలం పూర్తి వివరాలను పరిశీలించి ఆక్రమణ జరిగితే నిర్మాణంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే కన్నబాబు ఆదేశించారు. అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులను ఇంత జరుగుతున్నా మీరు ఏం చేస్తున్నారని వారిపై ఆ సహనం వ్యక్తం చేశారు. వీఆర్వోను మీరు ఏం చేస్తున్నారని గట్టిగా నిలదీశారు. తక్షణం దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి అక్కడ అక్రమణాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

## సచివాలయాల్లో అజాద్‌కా అమృత్ మహోత్సవం



నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని పలు సచివాలయాల్లో అజాద్‌కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి ఉత్సవాలను మంగళవారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేంపాడు, చినదొడ్డిగల్లు, న్యాయంపూడి, కాగిత పాటు పలు సచివాలయాల్లో వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ పతాకం విశిష్టతను నాటక రంగం ద్వారా ప్రజలను చైతన్యపరచి, జాతియ ఉద్యమంలో పాలుపంచుకొన్న బళ్లారి రాఘవ గొప్పతనాన్ని ఈసందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఏడిద నూకరత్నం, రెడ్డి వరహాలు, చంద్రరావు, ఎంపిటిసిలు ఆకేటి గోవిందరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెలగా ఈశ్వర్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పంచాయితీ కార్యదర్శులు నర్సింగరావు, పి.వి.పి. రాజశేఖర్, శ్రీనివాస్, అప్పలరాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిద్దాం



నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని సెంటర్లలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సిడిపిఓ శ్రీవిద్య, సూపర్‌వైజర్ హైమావతి కోరారు. మంగళవారం ప్రాజెక్టు కార్యాలయం వద్ద గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గారాణి తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి



నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని పెదదొడ్డిగల్లు శివారు సీతమ్మపాలెంకు చెందిన ఒక వ్యవసాయ కూలి అనుమానస్పద మృతిపై నక్కపల్లి పోలీసులు మంగళవారం కేసునమోదు చేశారు. మృతుడు కమిడి తాతబాబు (32), అదే గ్రామానికి చెందిన గుడాల మోహనరావు, రామకృష్ణాపురానికి చెందిన ఎస్.కె.రసూల్ కలసి ఎస్.రాయవరం మండలం ఒమ్మవరంలో ఇటుకబట్టిలో పనికల్పిస్తామంటూ తీసుకువెళ్లారని, అక్కడ అడ్వాన్సు తీసుకున్న తరువాత కనిపించలేదని, ఆయన కోసం గాలించగా పోలవరం కాలువలో మృతదేహం కనిపించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు ఎస్.ఐ డోల వెంకన్న తెలిపారు. తన భర్త మృతికి వారి ఇరువురే కారణమంటూ మృతుడి భార్య దుర్గ ఫిర్యాదులోపేర్కొంది. ఈ మేరకు పోలీసులు అనుమానస్పద మృతిపై దర్యాప్తు చేస్తున్నారు.

## పేదలకు దేవుడు జగనన్న



నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: పేదల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయే వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. మండలంలోని నూతనంగా మంజూరైన వివిధ రకాల ఫించన్లను లబ్దిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. తన క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతులమీదుగా ఫించన్‌లు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు ఫించన్‌లకు సంవత్సరాలు తరబడి ఎదురుచూసేవారని, కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేవుడయ్యారని అన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావు, గొర్ల నర్సింహమూర్తి, బొల్లంబాబ్జీ, మామిడి సత్తిబాబు, సూరకాసుల గోవిందు, బొల్లంరమణ, కరణం ఈశ్వరరావు, ముకుందరాజుపేట శ్రీను, ఎంపిటిసి బచ్చలరాజుతోపాటు నాయకులు ఉన్నారు.

## 12వ వార్డులో నూతన పెన్షన్ల పంపిణీ

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త: జీవీయంసీ 12వ వార్డులో మంగళవారం నూతన పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా ఏడు సచివాలయాలకు కలిపి 54 నూతన పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినంతరం వృద్ధాప్య పెన్షన్ పెంపుదలపై మొదటి సంతకం చేశారని, ప్రతి పేదవాడికి లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవధళ్ ప్రధాన కార్యదర్శి [illegible], సిటీ యూత్ జనరల్ సెక్రటరీ [illegible] శేఖర్, [illegible] యువసేన [illegible], వాలంటర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచి చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ ఎల్లప్పుడు ఉంటుంది

జగదాంబ, ఆగస్టు 2, ప్రభాతవార్త: మంచి చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ ఎల్లప్పుడు ఉంటుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. [illegible] 'డిటెక్టివ్ హరగోపాల్' [illegible]

## కొమిరలో జగనన్న కాలనీ నిర్మాణాల పరిశీలన

గొలుగొండ ఆగస్టు 2, ప్రభాతవార్త: జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఎస్ డేవిడ్‌రాజు అన్నారు. కొమిర పంచాయితీలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని ఆయన సందర్శించి పనులను పరిశీలించారు. [illegible]

## పంచాయితీ కార్మికుల ధర్నా

గొలుగొండ ఆగస్టు 2, ప్రభాతవార్త: 18నెలలుగా జీతాలు చెల్లించ లేదంటూ పంచాయితీ పారిశుధ్య కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలో 27 గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. [illegible] 18నెలలుగా వేతనాలు అందించకపోతే తమ కుటుంబాలు ఎలా బ్రతకాలని ప్రశ్నిస్తున్నారు. [illegible]

## నకిలీ పోలీసుల అరెస్ట్

7వ పేజీ తరువాయి

పోలీసుల పేరిట జరుగుతున్న మోసాలపై దృష్టి సారించిన పోలీసులు నేరస్తులను కనిపెట్టి జైలుకు పంపారు. [illegible]

## కార్పొరేట్ కంపెనీల టాక్స్ ఎగవేతపై చర్యలేమిటి?

7వ పేజీ తరువాయి

పన్నుల మొత్తం ఏ మేరకు ఉన్నాయో ప్రభుత్వం మదింపు చేసిందా అని కూడా ఆయన ప్రశ్నించారు. పన్నులు ఎగవేసిన తర్వాత నోటీసులు జారీ చేయడం కంటే కార్పొరేట్ సంస్థలు నిర్ణీత సమయంలో సుంకాలు, పన్నులను తప్పనిసరిగా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విజయసాయిరెడ్డి ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవాబిస్తూ గౌరవ సభ్యులు చేసిన సూచనతో ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. పన్నుల ఎగవేతకు సంబంధించి వ్యవస్థలో కొన్ని లోపాలున్నట్లుగా అంగీకరిస్తూనే, కార్పొరేట్ కంపెనీల కస్టమ్స్ డ్యూటీ ఎగవేత ఏ మేరకు ఉందో ప్రభుత్వం మదింపు చేయలేదని తెలిపారు.

## పార్టీ బలోపేతంపై 'జగన్' ఫోకస్!

7వ పేజీ తరువాయి

వ్యవహరించే ముఖ్యనేతలతో నిత్యం సమీక్షలను నిర్వహిస్తూ... ఆ సమీక్షల్లో చర్చించిన అంశాలను ఎంతమేర కార్యరూపం దాల్చుతున్నాయనే అంశంపైన కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. మరోపక్క వివిధ నియోజకవర్గాల్లో స్థానికంగా వుండే ప్రధాన సమస్యలపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఏడాది లోపు పరిష్కరించే ఆయా ప్రధాన సమస్యలపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నట్టు తెలుస్తోంది.

### ఎమ్మెల్యేలు, నేతల పనితీరుపై దృష్టి

పార్టీ బలోపేతంలో భాగంగా కార్యకలాపాలతో పాటు నేతల పనితీరుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి డేగ కన్ను వేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఏ మేరకు క్షేత్ర స్థాయికి వెళ్లాయో తెలుసుకోవడంతో పాటు ఇటీవల చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంపై స్పందన ఎలా వుండనే అంశంపై కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై జిల్లాల వారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం నివేదికలను తెప్పించుకుంటూ.. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి స్పందన ఏ విధంగా వస్తున్నదనేది పరిశీలన చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయి ప్రజల చెంతకు వెళ్లి... ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరిస్తున్నారా? లేదా? అనేది కూడా ఎప్పటికప్పుడు ఆయన తెలుసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొక్కుబడిగా 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనే ఎమ్మెల్యేలకు ఇప్పటికే సుతిమెత్తగా హెచ్చరికలు జారీచేసిన ఆయన.. రానున్న వర్క్‌షాపు నిర్వహించే నాటికి ఆయా ఎమ్మెల్యేల పనితీరులో మార్పు ఏ మేర వచ్చిందనే అంశంపై ఆయన ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది.

### పలువురు నేతల మధ్య వర్గపోరుపై దృష్టి

రానున్న సాధరణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో కొందరు నేతల మధ్య వర్గపోరు కొనసాగుతోంది. వివిధ సర్వే నివేదికల ద్వారా వర్గపోరు కొనసాగిస్తున్న నేతలకు సంబంధించి వివరాలను సేకరిస్తూ... వారి మధ్య సయోధ్య కుదిర్చే ఏర్పాట్లుపైన కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో 175 స్థానాల్లో ఘన విజయం సాధించాలంటే.. ముఖ్యంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సి వుంది. దీనిలో భాగంగా నేతలమధ్య ఉన్న విభేదాలను పరిష్కరిస్తూ... పార్టీ అసంతృప్తులపైన కూడా ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఓ పక్క పార్టీ అసంతృప్తులపై దృష్టిసారిస్తూ... ఆ నేతలకు భరోసా కల్పిస్తూ.. పార్టీలో చురుకుగా వ్యవహరించే అంశంపై దృష్టిసారించినట్టు తెలుస్తోంది. వివిధ ఎన్నికల్లో పార్టీపరంగా వెన్నుపోటుపొడిచిన నేతల పట్ల అప్రమత్తంగా వుండాలని ఇప్పటికే ఆయా జిల్లాల ముఖ్యనేతలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సూచించినట్టు తెలుస్తోంది.

### ఈనెల 4 నుంచి కార్యకర్తలతో జగన్ ముఖాముఖి

ఈనెల 4వ తేదీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 50 మంది కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి నేపథ్యంలో తమను పట్టించుకోవడం లేదనే యోచనలో కార్యకర్తలున్నారు. వీటితో పాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా తమను పట్టించుకోవడం లేదంటూ కొందరు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను బహిర్గతం చేస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి నేరుగా కార్యకర్తలతో సమావేశం కావాలని నిర్ణయించిన అంశం తెలిసిందే.ఆ 50 మంది కూడా ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులో లేదా సమన్వయకర్తలకు చెందిన అనుచరులకే అవకాశం వుంటుంది కానీ... పార్టీలో చిత్తుశుద్ధితో పనిచేసే కార్యకర్తలకు అవకాశముండదనే వాదన వినిపిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పార్టీపై కార్యకర్తల మనోగతం తెలుసుకోవాలనే యోచనలో సీఎం వున్నట్టు తెలుస్తోంది. పట్టున్న కార్యకర్తలతో పాటు పార్టీ పట్ల చిత్తశుద్ధి వున్న కార్యకర్తలు, కష్టాల్లో వున్నప్పుడు పార్టీతో నడిచిన కార్యకర్తలతో సమావేశం కావాలని సీఎం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ కార్యకర్తల ఎంపికను కూడా ఆచితూచి చేపడుతున్నట్టు సమాచారం.

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

7వ పేజీ తరువాయి

చిన్నారిని పిలిచి బోర్డు మీద వున్న పేర్లను చదివించారు. ఈ చిన్నారి అనర్గళంగా చదవడంతో, ఆ చిన్నారినిని ఎత్తుకొని ముద్దాడారు. ఆ స్కూల్‌లో టాయిలెట్లను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు, జిల్లా అధికారి ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, తాళ్లపాలెం సర్పంచ్ రెల్లి నాగయమ్మ, ఎంపీటీసీ లగిశెట్టి భవానీ గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు, అద్దంకి సతీష్, గుమ్మడి నారాయణరావు, అధికారులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించిన గంగవరం పోర్టు

7వ పేజీ తరువాయి

వసతులకు సైతం గంగవరం పోర్టు యాజమాన్యం అందిస్తోంది. కళ్యాణ మండపాన్ని పోర్టు సీఎస్ఆర్ కార్యక్రమం కింద అభివృద్ధి చేశారు. ఇదీ గ్రామీణ ప్రాంత ప్రజల సామాజిక, విద్యాకార్యక్రమాలకు అనువైన ప్రాంగణాన్ని అందించనున్నది. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ గోవింద్ రెడ్డి, గంగవరం పోర్టు యాజమాన్యం తరపున ఎన్.సాంబశివరావు, జితేంద్ర వ్యాస్, అచ్యుతరావు తదితర్లు పాల్గొన్నారు.

## దేశభక్తి ఉప్పొంగేలా వేడుకలు

7వ పేజీ తరువాయి

నగర మేయర్ పాల్గొన్నారు. ర్యాలీకి ముందుగా పోలీస్ బ్యాండ్ వాయిద్యాన్ని అందించింది. అనంతరం మునిసిపల్ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్‌లతో కలిసి జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని మాట్లాడుతూ, జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య మన ఆంధ్రుడు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అదేవిధంగా బళ్లారి రాఘవ నాటక రంగం ద్వారా ప్రజలను ఉత్తేశ పరుస్తూ జాతీయ ఉద్యమంలో పాలు పంచుకున్నారని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, మన రాష్ట్రంలో మచిలీపట్నంలో జన్మించిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ప్రపంచం మొత్తం గర్వించ తగ్గ వ్యక్తి అని, అంతేకాకుండా తెలుగు వాడు కావడం ఆంధ్రులకు గర్వకారణమన్నారు. పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలతో పాటు బళ్లారి రాఘవ జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా వుందన్నారు. అంతకుముందు పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ చిత్రపటాలకు నగర మేయర్, పోలీసు కమిషనర్, జీవీఎంసీ కమిషనరు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చివరగా సమాచార శాఖ ఉప సంచాలకులు వి.మణిరామ్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రామాదేవి, సెక్రటరీ ఆర్‌సిహెచ్ వెంకటరావు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, డిఆర్వో శ్రీనివాసమూర్తి, జవీఎంసీ అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాసరావు, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, డిఇఓ చంద్రకళ, డిఎస్ఓ ఎన్.సూర్యారావు, సోషల్ వెల్ఫేర్ జెడీ రమణమూర్తి, ఇతర జిల్లా అధికారులు, నగర పౌరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ యల్లపువానిపాలెంలో నాడు-నేడు

7వ పేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కృతులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు-నేడులో భాగంగా విద్యారంగంలో పాఠశాలలు సుందరీకరణ, అదనపు తరగతి గదులు, ఫీజు రీయింబర్స్మెంట్ అమ్మఒడి, మధ్యాహ్నం భోజనం పథకం ఇలా పలు సంస్కరణలు చేసి ప్రభుత్వ స్కూళ్లు కూడా కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా చేశారని దీనివలన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వెస్ట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడారి ఆనంద్, భాస్కర్‌రావు, వార్డు నాయకులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయడంపై ఉద్యోగుల నుంచి ప్రతిపాదనలు

7వ పేజీ తరువాయి

శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘాలు, ప్రతినిధులతో చర్చలు జరిపారని అడిగిన ప్రశ్నకు, ఉక్కు యాజమాన్యం వివిధ గుర్తింపు పొందిన సంఘాలతో చర్చలు జరిపిందని, మూలధనం కోసం పెట్టుబడుల ఉపసంహరణ ఆవశ్యకతను తెలియజేసిందని కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం ఎలా పరిరక్షిస్తుందని, ఎంపి జీవిఎల్ అడిగిన ప్రశ్నకు నిబంధనల ప్రకారం అన్నీ జరుగుతాయని కేంద్ర ఉక్కుమంత్రి తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణపై పలు ప్రశ్నలు అడిగిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్‌లో నేరుగా నిమగ్నమై ఉన్న 30వేల మంది ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించే విన్‌విన్ పాలసీని రూపొందించడానికి అన్ని వాటాదారులతో సంప్రదింపులు జరుగుతున్నాయని జీవిఎల్ వెల్లడించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

7వ పేజీ తరువాయి

పతాక రూపకర్త ఈ సందర్భరంగా సిపి శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నాటక రంగానికి విశేష సేవలందించిన బళ్లారి రాఘువలు జయంతిని నేడు నిర్వంచుకోవండం ఆంధ్రులుగా గర్వించదగ విషమయాన్నారు దేశంలో జాతీయా జెండాగా పింగళి వెంకయ్య కాకుండా రూపొందించాన్నారు అదేవిధంగా బళ్ళారి రాఘవ నాటక రంగం ద్వారా ప్రజలను చైత్తన్యవంతుల్ని చేయడమే కాకుండా విభిన్న ప్రాతలను పోషించి తన నటనా రంగం ద్వారా ప్రజలను చైత్యవంతునల్ని చేయడమే కాకుండా విభిన్న పాత్రాలను పోషించి తన నటనా చాతుర్యంతో ప్రేక్షకులను మెప్పించే ప్రజల్లో జాతీ య స్ఫూర్దిన్ని నింపారన్నారు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పర్తియిన సందర్భంగా జాతీయ జెండాలతో భావోద్వేగా బంధాన్ని ఏర్పరిచే లక్ష్యంతో ఇంటింటికి మువ్వెన్నెల జెండా కార్యక్రూన్ని ప్రభుత్వం రూపొందిన్నారు కార్యక్రమంలో డిసిపిలు ఏసిపిలు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## యువకుని ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

కంచరపాలెం పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సింగరాయమట్ట సమీపంలో మురళీ నగర్‌లో నివాసముంటున్న పెద్దింటి మణికుమార్ (28) మంగళవారం ఇంట్లోని ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురికి తరలించారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విదార్థి నాయకులపై దాడికి వ్యతిరేకంగా ప్రజా సంఘాల నిరసన

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విదార్థి సంఘాల నాయకులను నిర్బంధించి దాడి చేసి గాయపరిచిన కంచరపాలెం సిఐ కృష్ణారావును వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగాయి. ధర్నాను ఉద్దేశించి సిసిఎం మాజీ కార్పొరేటర్ బొట్ట ఈశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల, హస్టల్ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఇచ్చిన చలో కలెక్టరేట్ పిలుపుపై ముందస్తు అరెస్టులు చేయడానికి ప్రయత్నించి, ఎస్ఎఫ్ఐ ఏయూ కార్యదర్శి అజయ్, డివైఎఫ్ఐ నగర నాయకులు సురేస్‌లను తెల్లవారుజామున ఐదు గంటలకే వారి ఇళ్ల కెళ్లి, అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసు కూంబింగ్



కొయ్యూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఉనికికోసం మావోయిస్టులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడతీరేమోనన్న అనుమానంతో పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా గత కొద్దిరోజులుగా మండలంలోని కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల పరిధిలో స్థానిక పోలీసులు, ఎపిఎస్పీ సిబ్బందితో కలిసి ముమ్మరకూంబింగ్ నిర్వహిస్తూ ఏరియా డామినేషన్ ప్రోగ్రాంలు చేపడుతున్న విషయం విధితమే. పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో అణువనువూ శోధిస్తూ, క్షుణ్ణంగా గాలిస్తున్నారు. ముమ్మరంగా వాహనతనిఖీలు నిర్వహిస్తూ అనుమానితులను ప్రశ్నించి విడిచిపెడుతున్నారు. మంగళవారం మండలంలోని కాట్రగెడ్డ ఘాట్‌రోడ్డులో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ దాసరినాగేంద్ర, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ నేతృత్వంలో పోలీసుసిబ్బంది, ఎపిఎస్పీ సిబ్బందితో కలిసి వాహనతనిఖీలు నిర్వహించారు.

## అర్హులందరికీ పింఛన్లు.. ప్రతిపక్షాలవి అనవసర ఆరోపణలు



కొయ్యూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: అర్హులందరికీ వైఎస్ఆర్ పింఛన్‌కానుక పథకంలో పింఛన్లు అందించాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని, అర్హులైనవారికి పింఛన్లు అందడంలేదంటూ, తొలగిం చేస్తున్నారంటూ ప్రతిపక్షాలుచేస్తున్న ఆరోపణల్లో వాస్తవంలేదంటూ ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని రేవళ్ల, కొయ్యూరు గ్రామసచివాలయాల్లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలిసి కొత్త పింఛన్లు అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-అక్హతను బట్టి అందరికీ పింఛన్లు మంజూరుచేయబడతాయని, దీనిపై ఎవరూ ఆందోళనచెందాల్సిన పనిలేదన్నారు. సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలుచేస్తున్న రాష్ట్రప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జనుమూరి వెంకటలక్ష్మి, మాకాడబాలరాజు, పంచాయితీకార్యదర్శి రామగోవిందు, వైసిపినేతలు జన్నినాగేంద్ర, కొండపల్లిదేముడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నిరాక్ష్యరాస్యత నిర్మూలనకే అక్షర భారత్



కొయ్యూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: గ్రామాల్లో నెలకొన్న నిరాక్ష్యరాస్యతను నిర్మూలించే మహత్తర ఆలోచనతోనే ప్రభుత్వం అక్షరభారత్- అక్షరవెలుగు విద్యా ప్రాజెక్టును అమలుచేస్తున్నట్టు యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ అభిప్రాయపడ్డారు. మండలంలోని 33 పంచాయితీల్లో అక్షరభారత్-అక్షరవెలుగు విద్యాప్రాజెక్టును ఇటీవల ఎంపిపి బడుగురమేష్, జిల్లా, మండల ప్రాజెక్టు కోఆర్డినేటర్లు లాంఛనంగా ప్రారంభించిన విషయం విధితమే. మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీలో తొలిసారిగా ఈ ప్రాజెక్టు కార్యక్రమం కార్యరూపం దాల్చింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా 40శాతం మంది నిరాక్ష్యరాస్లుఉ ఉన్నారని, వీరికి ఈ ప్రాజెక్టుద్వారా కనీస అక్షరజ్ఞానం కలుగుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ ప్రాజెక్టుద్వారా గ్రామాల్లో నూరుశాతం అక్షరాస్యత సాధించే వీలుందని, అయితే విలేజ్‌కోఆర్డినేటర్లు అవకితభావంతో పనిచేయాలని, నిరాక్ష్యరాసులు కూడా ఈ ప్రాజెక్టును సద్వినియోగ పర్చుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబరు శ్రీను, అక్షరభారత్ కోఆర్డినేటర్ కొప్పుచెల్లాయమ్మ, వెల్ఫేర్‌అసిస్టెంటు పద్మరాజు, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలి



మాకవరపాలెం, ఆగస్టు 2 ప్రభాతవార్త: పుట్టిన ప్రతీ బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా ఇచ్చేవిధంగా ప్రతీ ఒక్కరులో అవగాహన కల్పించాలని తహశీల్దార్ ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆగష్టు 1 నుంచి 7వ తేదీ వరకూ జరుతున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక మండలపరిషత్ కార్యాలయ సముదాయం నుంచి ప్రధాన రహదారి గుండా ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకూ భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తహశీల్దార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. పిల్లలకు ప్రాధమికంగా తల్లిపాలు తు.చ తప్పకుండా ఇవ్వడం వలన వారిలో పౌష్టికాహారంతో పాటు పిల్లల్లో వ్యాధినిరోధన శక్తి పెంపొందుతుందని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీవిధ్య మాట్లాడుతూ బిడ్డకు జన్మనించిన ప్రతీ తల్లి ముందుగా తనపాలతోనే బిడ్డ అన్ని విధాలుగా ఆరోగ్యంగా దృడంగా ఉంటూ వ్యాధినిరోధక శక్తి కలిగి ఉంటాడన్న విషయంగా జన్మనించిన తల్లిమాత్రమే గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎండిఓ ఎం.అరుణశ్రీ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగనవాడి కార్యకర్తలు సహాయకులు ఆశా కార్యకర్తలు ప్రతీ ఒక్కరికి తల్లిపాల పట్ల అవగాహన కలిగేలా అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరిషా వెలుగు ఎపిఎం చినబాబు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఐ.సత్యవతి నాగజ్యోతి డిప్యూటీ తహశీల్ధార్ కోటాశంకర్‌రావు అంగనవాడి కార్యకర్తలు సహాయకులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భరత జాతి మరువలేని వ్యక్తి పింగళి వెంకయ్య



మాకవరపాలెం, ఆగస్టు 2 ప్రభాతవార్త: జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ గొంతిన హరిబాబు అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని సచివాలయం ఆవరణలో పంచాయితీ కార్యదర్శి బాలదొరతో కలిసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య 146వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం అంటే మన భరతజాతిని మనం గౌరించుకోవడమే అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలదొర మాట్లాడుతూ భరతజాతి ఉన్నంతవరకూ పింగళి వెంకటయ్యను ప్రతీ ఒక్కరూ మరువలేరన్నారు. మూడు వర్ణాల త్రివర్ణ పతాకం రూపకల్పనలో భారతీయుల భాష మతం ప్రాంతం వర్గం వంటి బేధాలు లేకుండా భారతీత అంతా ఒక్కటే అని చాటిచెప్పడం పింగళి వెంకయ్యకే చెల్లిందన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలు జరుపుకోవడం మనందిరి అదృష్టంగా భావించవచ్చున్నారు. కార్యక్రమంలో తామరం పంచాయితీ ఉపసర్పంచ్ ప్రసాద్ గ్రామరెవిన్యూ అధికారి నూకరాజు సచివాలయ సిబ్బంది గ్రామవాలంటీర్లు పాల్గోన్నారు.

## స్వాతంత్ర సిద్దింకి త్యాగాల ఘనకీర్తే.. అజాద్‌కా అమృత మహోత్సం

గొలుగొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర సమరంలో ఏందరో త్యాగాల ఘనకీర్తిని సర్మిరిస్తు వారి చరిత్రను నేటి బాలలకు తెలియజేసేందుకే అజాద్‌కా అమృత మహోత్సవం కార్యక్రమం నిర్వహించుకోంటున్నామని జెడ్పిటీసి సుర్ల వెంకట గరిబాబు అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యజయంతి సందర్భంగా జాతీయ జెండా ఏగురవేసే కార్యక్రమం చీడిగుమ్మల హైస్కూల్లో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జెడ్పిటీసి మాట్లాడుతూ ఏందరో త్యాగమూర్తు ప్రాణాలు అర్పించి బ్రిటీష్ వారితో పోరాడి సాదించుకోన్న స్వాతంత్ర సిద్ధి ప్రాముఖ్యత నేటి తరంవారికి తెలియజేయాల్సిన భాద్యత ఉపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రుపై ఉందని అన్నారు. నేటి స్వేచ్ఛ బావితరాలకు తెలిసేలా నాటి పోరాటం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై ఏవిదమైన గౌరవం ఉండాలో తెలిసేలా చేయాలన్నారు.

## యువతి అదృశ్యం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

కిరాణా దుకాణానికి అని ఇంటి నుండి బయలుదేరిన యువతి అదృశ్యమైనట్టు కంచరపాలెం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు అందింది. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం మురళీనగర్ ప్రాంతానికి చెందిన బిలేరు శాంతి (22) నాలుగు రోజులు క్రితం షాప్‌కు వెళ్లానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్ళింది అలా వెళ్లిన ఆమె రోజులు గడుస్తున్న ఇంటికి చేరకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులు ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులు వెతికారు అయినా ఫలితం లేకపోవడంతో తండ్రి లక్ష్మణరావు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసుల ఈమేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ కేవివిఎస్‌వెన్ కృష్ణారావు నేతృత్వంతో కంచరపాలెం ఎస్ఐ సమీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉత్తరాంధ్ర చిరంజీవి ఫ్యాన్స్ కన్వీనర్ యడ్ల లక్ష్మణ్ యాదవ్ మృతి

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగరంలో మరో రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో ఉత్తరాంధ్ర చిరంజీవి ఫ్యాన్స్ కన్వీనర్ యడ్ల లక్ష్మణ్ యాదవ్ మృతి చెందాడు. మంగళవారం కొమ్మాది జంక్షన్ సిగ్నల్ కూడలి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మధురవాడకు చెందిన యడ్ల లక్ష్మన్‌ను లారీ ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో యడ్ల లక్ష్మన్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పిఎమ్‌పాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు బోల్తా - తృటిలో తప్పిన ప్రమాదం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

పంజాబ్ హోటల్ జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. తాటిచెట్లపాలెం నుంచి పంజాబ్ హోటల్, ఎన్ఏడి వైపు వెళ్లున్న కారు బిర్లా- పంజాబ్ హోటల్ కూడలి మధ్యలో ముందు వెళ్తున్న వ్యాన్‌ను అధిగమిస్తున్న క్రమంలో వ్యాన్ వెనుక భాగం కారు టైర్‌కు తగలడంతో కారు ముందు టైర్ పంచర్ అయింది. దీంతో ఒక్కసారిగా కారు అదుపు తప్పి సమీప డివైడర్ పైకి దూసుకు పోయి జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఆ సమయంలో డివైడర్ వద్ద ఎవరూ లేకపోవడంతో ప్రాణం నష్టం తప్పింది. దీంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎయిర్‌పోర్టు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

## ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా నూతన పెన్షన్లు పంపిణీ

7వ పేజీ తరువాయి

నరసింహపాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, రాజాన రామారావు, చందు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇల్లపు వరలక్ష్మి, వివిధ వార్డుల ఇంచార్జ్‌లు దొడ్డి రమణ, ధర్మాల శ్రీనివాసరావు, మంత్రి శంకరనారాయణ, మార్టుపూడి పరదేశి, కోమటి శ్రీనివాస్, మంత్రి మంజుల, జత్తు లక్ష్మి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లపు ప్రసాద్, జీవీఎంసీ అధికారులు, వివిధ వార్డుల సచివాలయ సిబ్బంది, ఆర్‌పిలు, వాలంటీర్లు, వైసీపీ అభిమానులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమిపై సర్వహక్కులు మావే

### కబ్జా చేసేందుకు ప్రయత్నం -న్యాయం చేయాలంటూ హక్కుదారులు వేడుకోలు

**అరకులోయ, ఆగస్టు 2 ప్రభాత వార్త**

మండలంలోని కొత్త భళ్ళుగుడ పంచాయతీ కేంద్రం సమీపంలో సర్వే నెంబర్ 5.5 లో 0.76 సెంట్లు, అలాగే సర్వే నెంబరు 38.2 లో 1.45 సెంట్లు, అదే విధంగా సర్వే నెంబర్ 38. 3-బి యంలో 1.50 సెంట్లు మొత్తం కలిపి మాకు మూడు ఎకరాల 71 సెంట్లు భూమి ఉందని, ఆ భూమిపై సర్వ హక్కులు మాదేనని శెట్టి రత్న మణి, క్రరీ స్వరూప్ దయానంద్, క్రరీ ఆత్మానందం స్వరూప్ స్పష్టం చేశారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ భళ్లగుడ గ్రామ రెవెన్యూ పరిధిలో మూడు ఎకరాల 71 సెంట్లు భూమిని మా రక్తసంబంధీకులు ఆధ్వర్యంలో 2007- 2008 సంవత్సరంలో కొనుగోలు చేయడం జరిగిందని వారు తెలిపారు. అన్ని నిబంధనలు పాటిస్తూ, అన్ని అనుమతులు పొందిన తరువాత 2011వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఆనాటి నుండి నేటి వరకు 3.71 ఎకరాల భూమి మా స్వాధీనంలోనే ఉందన్నారు. మాకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏజెన్సీ చట్టాల ప్రకారం భూములు అమ్మిన రైతులు ఏ రోజు మాకు ఇబ్బందులు పెట్టలేదని వారు తెలిపారు. అయితే గత ఏడాది నుండి మాతో భూమిని కొనుగోలు చేయించిన మా రక్త సంబంధీకులే తమను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. అయితే తమ సొంత భూమిలో పూర్తి హక్కు దారులా మైన మమ్మల్ని ప్రవేశింప చేయకుండా అనేక అగచాట్లు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి చుట్టూ వేసిన కంచెను, సిమెంట్ స్తంభాలను ధ్వంసం చేయడమే కాకుండా మాకు అనేక కష్టనష్టాలకు గురి చేయిస్తున్నారని వారు వాపోయారు. మా కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా మా గౌరవాన్ని కూడా అగర్వ పరుస్తూ మమ్మల్ని మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు. భూమి విషయంపై గత ఏడాది ఆగస్టు నుండి ఇప్పటివరకు మాపై 12కు పైగా వివిధ తప్పుడు ఆరోపణలతో మాపై ఫిర్యాదు చేశారని, ప్రతి ఫిర్యాదుకు తాము అన్ని ఆధారాలతో అధికారుల వద్ద హాజరై అన్ని రికార్డులు సమర్పించి తమ నిజాయితీ నిరూపించగలిగిమని వారు స్పష్టం చేశారు. మాపై తప్పుడు ఆరోపణలు చేసిన, వివిధ రకాలుగా ఫిర్యాదులు సమర్పించిన వారంతా ఎటువంటి సాక్ష్యాలు ఆధారాలు చూపించలేకపోయారని తెలిపారు. వీరంతా మా భూమిని కబ్జా చేసేందుకే కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకులోయ పర్యాటక కేంద్రం కావడం, ఇటీవల భూముల ధరలకు రెక్కలు రావడం, జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండటం వలన కుట్ర దారులు మా భూములపై కన్ను వేశారన్నారు. మా భూములకు సంబంధించి ప్రభుత్వానికి చెందవలసిన అన్ని, నాలా ఫీజులు సకాలంలో చెల్లించామని వారు తెలిపారు. మా భూములను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిపై జాతీయ గిరిజన కమిషన్‌కు. ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులకు, ఉన్నత న్యాయస్థానానికి ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు, పాలకులు అన్నీ పరిశీలించి మాకు న్యాయం చేయవలసినదిగా వేడుకుంటున్నాము అని, కుట్రలు కుతంత్రాలు పన్నుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## సచివాలయ సిబ్బందికి సలహాలు సూచనలు

**గూడెంకొత్తవీధి ఆగస్టు 2 ప్రభాతవార్త**

జీకే వీధి మండలంలో సీలేరు పంచాయితీలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా పూలమాలవేసి సచివాలయ సిబ్బంది సేవలను రెగ్యులరైజ్ చేసి, పే స్కేల్ వర్తింపచేసినందున మరింత బాధ్యతగా పనిచేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్ ఆదేశించారు. సీలేరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. సిబ్బంది విధిగా ఏకరూప దుస్తులు (యూనిఫామ్) ధరించాలని, సమయ పాలన పాటించాలని, పారదర్శకంగా, అవినీతి రహితంగా పౌర సేవలు అందించాలని, ప్రతీరోజు మధ్యాహ్నం 3గం.ల నుండి 5గం.ల వరకూ అన్ని సచివాలయాలలో స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని కోవిడ్ వాక్సినేషన్ 100% పూర్తిచేయాలని, మాతా శిశు మరణాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డ్స్ తనిఖీ చేశారు. జెన్ కో నుండి రావాల్సిన పన్ను బకాయిలు వెంటనే వసూలుపై సమీక్షించారు. పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరచాలని, మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు అన్ని పంచాయితీలలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఏడీ అప్పలనాయుడు, సర్పంచ్ పరదేశి, ఎంపీటీసీ సాంబమూర్తి, ఈఓ ఆర్డీ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఈఎంఆర్ పాఠశాలను సందర్శించిన ఎస్టీ కమీషన్ సభ్యులు ఎంవిఆర్

**గూడెంకొత్తవీధి ఆగస్టు 2 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధిలో ఏకలవ్య ఈఎంఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మంగళవారం సందర్శించారు. ఈ పాఠశాలలో సక్రమంగా పాఠాలు బోధిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు పెట్టే కూరగాయలు, నిత్యావసర సరుకులు తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అంది స్తున్న పుస్తకాలు, యూనిఫాం అన్నీ అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఆహార మెను పట్టిక ప్రకారం పెట్టాలని కోరారు. విశ్వేశ్వర రాజు విద్యార్థులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సంభవిస్తున్న సీజనల్ వ్యాధుల ప్రబలకుండా విద్యార్థులు తగిన జాగ్రతలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈఎంఆర్ పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు కొనసాగిస్తూ కొత్త ఈఎంఆర్ స్కూల్‌లో ఖాళీలను భర్తీ చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకీ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.

## జీకే వీధిలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

**గూడెంకొత్తవీధి ఆగస్టు 2 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో స్థానిక సచివాలయంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జీకే వీధి ఎంపీడీఓ ఇమ్మానుయేల్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ కిముడు శివ రత్నం, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, జీకే వీధి మండలం అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వనపరి ప్రసాద్, ఎంపీటీసీలు, సెక్రటరీలు అధికారులు, మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రక్షణకు పోరాటం చేయాలి : సిఐటియు

**చింతపల్లి (నర్సీపట్నం)ఆగస్టు 2ప్రభాతవార్త**



స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో కార్మిక చట్టాలు, హక్కులు రక్షణకు పోరాటం చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గిరిజన ఉద్యోగుల భవనంలో అంగన్వాడీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా సిఐటియు మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 1 నుండి 14 వరకు పిలుపునిచ్చిందన్నారు. దానిలో భాగంగానే నేడు ప్రచారం ప్రారంభించడం జరిగిందన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని బిజెపి అమృత మహోత్సవంగా నిర్వహిస్తున్నదన్నారు. వాస్తవంగా సామాన్య ప్రజానీకానికి, కార్మికులకు మోడీ ప్రభుత్వం అమృతం కాకుండా విషాన్ని పంచి పెడుతుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనక పోగా ప్రజా నీకాన్ని పీడించిన తెల్ల దొరలకు లొంగి పోయిన నాటి జన సంఘం రూపం బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు స్వతంత్ర దినోత్సవాన్ని నిర్వహించే అర్హత లేదన్నారు. స్వాతంత్ర్య పోరాట వారసులైన కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక ప్రజానీకానికి మాత్రమే దీన్ని నిర్వహించే అర్హత ఉన్నదన్నారు. మోడీ ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వలన విద్యా, ఉపాధి ప్రజలకు దూరమై నేడు అధిక ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాద చర్యలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమంలో ప్రజలందరూ కలిసి రావాలని సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు పెంటమ్మ, అక్కమ్మ రత్నం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ నందు ప్రవేశాలకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల వివిధ గవర్నమెంట్, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలందు ప్రవేశాల కొరకు జరుగుతున్న పాలిసెట్ -2022 సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో భాగంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్, నర్సీపట్నంలో 2 ఆగస్టున ర్యాంకు 55001 నుంచి 71000 వరకు జరిగిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో భాగంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్, నర్సీపట్నంలో 86 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని 3 ఆగస్టున ర్యాంకు 71001 నుంచి 87000 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## నాడు నేడు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటీసీ పోతురాజు బాలయ్యలు అన్నారు. మంగళవారం మండలంలోని కందులగాది గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. విద్యార్థులకు అనువుగా, అత్యంత సుందరంగా భవన నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కె.సీతారామ్ పాల్గొన్నారు.

## తల్లి పాలపై అవగాహన ర్యాలీ

**కోటవురట్ల(నర్సీపట్నం) ఆగస్టు 2, ప్రభాతవార్త**



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోటవురట్లలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పిఓ సుజాత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డబ్బా పాలు వద్దు, తల్లి పాలు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఐసీడీఎస్ పీఓ సుజాత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన నాటి నుండి రెండు సంవత్సరాల వర కు తల్లి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్లు సత్య శ్రీ, జోగు లమ్మ, రాఘవ పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య





**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోలేదంటూ సెల్ఫీ వీడియో తీసుకొని అనంతరం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సి పాలిటీ కొత్త వీధికి చెందిన కామిరెడ్డి దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్త వీధిలోని మృతుడు వాటర్ ప్లాంట్ నిర్వహిస్తుంటాడు. అదే వాటర్ ప్లాంట్‌లో మంగళవారం తెల్లవారుజామున ఫ్యాను ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య దక్కకుండా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల వల్లనే తాను చనిపోతున్నారని సెల్ఫీ వీడియోలో మృతుడి పేర్కొన్నాడు. ఈ సంఘటన నర్సీపట్నంలో చర్చనీయాంసంగా మారింది. ఓ ప్రైవేటు షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న వ్యక్తి, తన భార్య కుటుంబానికి చెందిన వ్యక్తి వల్ల చనిపోతున్నట్లు తీసిన సెల్ఫీ వీడియో వైరల్ అయింది. తను చావుకు కారణమైన ఇద్దరు వ్యక్తులను వదలొద్దని నర్సీపట్నం టౌన్ సిఐను మృతుడు వీడియోలో వేడుకున్నాడు. తన భార్య వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందని దుర్గాప్రసాద్ పేర్కొన్నాడు. పోలీసులు న్యాయం చేయలేదంటూ మృతుడు దుర్గాప్రసాద్ చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదని టౌన్ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఫిబ్రవరి 21న మృతుడు భార్య వెంకటలక్ష్మి వేధిస్తున్నాడంటూ టౌన్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు మృతుడు దుర్గాప్రసాద్ వెంకట్ లక్ష్మికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. రెండు నెలల అనంతరం దుర్గాప్రసాద్ ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో వెంకటలక్ష్మి ఏప్రిల్‌లో భర్తని విడిచిపెట్టి వెళ్లిపోయిందని అన్నారు. ఆమె వెళ్లిపోయినట్టు కానీ, కనిపించడం లేదని కానీ మృతుల దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేయలేదన్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

**నర్సీపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**



మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేటలో ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీలను వాళ్ళ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్పర్సన్ గురబండ ఆదిలక్ష్మితో కలిసి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీ గ్రాంట్‌కు సంబంధించి 70 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ గ్రావెల్ రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని వార్డులకు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమన్నా అప్పలనాయుడు కౌన్సిలర్లు మార్కెట్ బిల్లు ద్వారా వీరమాచినేని జగదీశ్వరి, అయ్యారక్క కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కరి కనకమహాలక్ష్మి పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు దారేల పరామర్శ

**పాడేరు, ఆగస్టు2, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం తలారి సింగ్ దగ్గర తునికి చెందిన ఆటో దారేల పంచాయితీ కుమ్మరిపుట్టు గ్రామానికి చెందిన బైక్ గుద్దుకోవడంతో కుమ్మరిపుట్ గ్రామం నుండి బైక్‌పై ప్రయాణిస్తున్న పంపా సహదేవ్ కు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకుని జిల్లా ఆసుపత్రికి వెళ్లి ఎక్స్‌రే చేయించగా కుడిచేయి భుజం దగ్గర ఎముక విరగిందని తెలుసుకుని సర్పంచ్ పాండు రంగ స్వామి ఆర్థోపడిక్ అరకు డా.అశోక్‌తో మాట్లాడగా ఫ్యాక్చర్ ఉందని చెప్పారు. ఇక్కడ వైద్యం లేట్ అవుతుందని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. సర్పంచ్ వెంట టీడీపీ నాయకులు బట్టిరి రామారావు ఉన్నారు.

## 10న అంతర్గత మంత్రుల కేంద్ర బృందం పర్యటన : కలెక్టర్

**పాడేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఇటీవల జిల్లాలో సంభవించిన వరదలు వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి అంతర్గత మంత్రుల కేంద్ర బృందం (ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం) ఈ నెల 10న జిల్లాలో పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ కేంద్ర బృందం 10న ఉదయం 8గం.లకు విశాఖపట్నంలో బయలుదేరి 11.00 గం.లకు రంపచోడవరం చేరుకుంటుందని, 11.30గం.లకు రంపచోడవరంలో బయలుదేరి మధ్యాహ్నం 1.30కు చింతూరు చేరుకుంటుందని తెలిపారు. మధ్యా హ్నం 2.30 గం.ల నుంచి 3.30 గం.ల వరకు కూనవరం మండలంలో గల చినరకూరు, పెదరకూ రు గ్రామాల్లో క్షేత్ర పరిశీలన గావిస్తారని, సాయంత్రం 4గం.ల నుంచి 5గం.ల వరకు కొండ రాజుపేట, సబరి కొత్తగూడేం గ్రామాల్లో, 5.30 గం.ల నుంచి 6.30 గం.ల వరకు విఆర్ పురం మండలంలోని వడ్డిగూడేం, రాజుపేట, రేకపల్లిలో క్షేత్ర పరిశీలన గావించి రాత్రికి రాజమండ్రి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు.

## డిగ్రీ విద్యార్థినికి అంత్యక్రియలు నిర్వహించిన ఏబీవీపీ విద్యార్థులు

**పాడేరు, ఆగస్టు2, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరు మండలం వంటల మామిడి గ్రామానికి చెందిన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సం. విద్యార్థిని నాగారత్నం ఆత్మ హత్య చేసుకుని మరణించింది. ఏబీవీపీ నాయకులు అల్లంగి మహేష్, బిసాయ్ కామరాజు విద్యార్థిని మృత దేహం పాడేరు జిల్లా ఆసుపత్రిలో ఉన్న విషయాన్ని తెలుసుకుని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్‌ని హాస్పిటల్‌కి రప్పించి పోస్టుమార్టం దగ్గరుండి చేయించిన అనంతరం విద్యార్థిని స్వగ్రామం వంట్ల మామిడి గ్రామానికి తరలించి, తోటి విద్యార్థులతో గ్రామస్తులతో కలిసి విద్యార్థినికి నివాళులు అర్పించి అంత్యక్రియలు నిర్వహించారు. జరిగిన ఘటనకు గల కారణాలను కుటుంబ సభ్యులను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఏబీవీపీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

అట్టహాసంగా అజాద్‌కా అమృత్ మహోత్సవం

## ఘనంగా పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు





**నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు అన్నారు. వారి జయంతి సందర్భంగా మండలంలో పెదతీనార్లతో చినదొడ్డిగల్లు, పాటు అన్ని సచివాలయాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అట్టహాసంగా మంగళవారం పింగళివెంకయ్య, రాఘవ చిత్రపటాలకు పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ముందుగా అన్నిగ్రామాల్లో ర్యాలీ నిర్వహించి జాతీయ పతాకం విశిష్టత, రూపకర్తల కోసం అవగాహన కల్పించారు. జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య మన ఆంధ్రుడు కావడం ఎంతో గర్వకారణమన్నారు. బళ్లారి రాఘవ నాటక రంగం ద్వారా ప్రజలను ఉత్తేజ పరుస్తూ జాతీయ ఉద్యమంలో పాలు పంచుకున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ జిలానీ గోషియా, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, కార్యదర్శులు పివిపి రాజ శేఖర్, శ్రీను, నర్సింగరావు, సత్యనారాయణ, అప్పలరాజు, సీనియర్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ మేరుగు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పింగళికి సర్పంచ్ కొట్టగుల్లి ఘన నివాళి

**పాడేరు, ఆగస్టు2, ప్రభాతవార్త**



జాతీయ పతాకం రూపకల్ప పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో పింగళి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి సర్పంచ్ ఉషారాణి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పి.రాము, సీనియర్ టిడిపి నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, ఈఓ కృష్ణారావు, ఎస్ఈసి దివాకర్, విజయ్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనగా అనంతరం 22 మందికి కొత్తగా మంజూరైన పించన్లు సర్పంచ్ ఉషారాణి పంపిణీ చేశారు.

## పింగళి వెంకయ్యకి ఘన నివాళి

**పాడేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, కొత్తగా మంజూరైనా వికలాంగుల, వృద్ధ్యాప్య పింఛనులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సెక్రటరీ అమృత ప్రియదర్శిని, వార్డ్ సభ్యులు కనకరాజు, గాలి వరహాలమ్మ, బుక్క జగదీష్ గ్రామస్తులు హాజరయ్యారు.

## అనుమానాస్పదంగా డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య



**విశాఖపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధమ సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వంట్లమామిడి గ్రామానికి చెందిన గిన్నిపల్లి నాగరత్నం (19) పాడేరు డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతుంది. విద్యార్థిని కుటుంబ సభ్యులు మేన బావకు ఇచ్చి పెళ్లి చేయాలని నిశ్చయం చేశారు. విద్యార్థినికి నాగరత్నం వేరే అబ్బాయితో ప్రేమ వ్యవహారం ఉందని, సమాచారం. ప్రేమించిన అబ్బాయికి దూరం అవుతాను అనే బాధతో తన గ్రామం సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై మృతురాలి బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పిడుగుపడి పశువుల కాపరి మృతి

**పెదబయలు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పెద్దబయులు మండలం ఇంజరి విలేజ్ అండ్ పంచాయతీలో మంగళవారం భారీ వర్షం కురిసిన సమయంలో పెదబయలు మండలం జాముదం పిడుగు పడి 30 పశువులు, 20 మేకలు, పశువులకాపరి మృతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా నష్టం వాటిల్లిందని అక్కడ రైతులు, కూలీలు బాధపడుతూ విచారం వ్యక్తం చేశారు. నష్ట పోయిన రైతులను అధికారులు ఆదుకోవాలని కోరుతున్నారు.

## మొరాయించిన రైల్వే గేటు ... ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు



**యలమంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలోకి అనకాపల్లి నుండి యలమంచిలికి మధ్యలో ఉన్న రైల్వే గేటును మంగళవారం పలుమార్లు ఇబ్బంది పెట్టడంతో వాహనచోదకులు చాలా ఇబ్బందులు గురయ్యారు. మంగళవారం ఉదయం నుండి పదిమార్లు ఈ రైల్వే గేటు వల్ల భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ భారీగా స్తంభించడం వల్ల వాహన చోదకులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి గేటును రైల్వే గేటును మరమ్మతులు చేయవలసిందిగా వాహన చోదకులు కోరుకుంటున్నారు.

## రేషన్ డిపోలో అవకతవకలను నివారించాలని వినతి

**నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



రేషన్ డిపోలో పేదప్రజలకు అందజేస్తున్న బియ్యం పంపిణీ విషయంలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన టిడిపి శ్రేణులు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు.



## ఆజాద్ కా అమృత్ కార్యక్రమం

**నక్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

కాగిత సచివాలయంలో ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సర్పంచులు రాజేష్ రెడ్డి వరహాలు తదితరులు నివాళులర్పించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**పాడేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



భారత జాతీయ పతాకం రూప శిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా ఐటిడిఏ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకునే మువ్వన్నెల జాతీయ పతాకాన్ని రూపొందించింది మన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య అన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్ ప్రభా కరరావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, ఎటిడబ్ల్యూఓలు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య సేవలు : ఐటిడిఏ పీఓ

**పాడేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని ఏజెన్సీలో సమర్థవంతంగా అమలు చేయాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా వైద్య సేవలందించాలన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంపై 11 మండలాల ఎఎన్ఎంలకు నిర్వహించిన వర్కుషాపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలందించడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంలో వైద్యాధికారి పాత్ర, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ విధి విధానాలు, ఎఎన్ఎ విధులను వివరించారు. కుటుంబ వైద్యుని సందర్శన రోజున 67 రకాల మందుల అందుబాటులో ఉంటాయని చెప్పారు. 14 రకాల డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తారని అన్నారు. ప్రత్యేక సంరక్షణ అవసరమయ్యే రోగును సమీపంలోని రిఫరల్ సెంటర్, ఎంప్యానల్డ్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని చెప్పారు. కోవిడ్ వ్యాక్సినేషన్ బూస్టర్ డోస్‌ల వ్యాక్సినేషన్ నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కోవిడ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు, మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో తల్లులకు చిన్న పిల్లల సంరక్షణ, పాలు పట్టే విధానంపై అవగాహన కల్పించాలన్నార. చిన్న పిల్లలకు వేయవలసిన వ్యాక్సినేషన్లపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.బి.సుజాత, డిఐఓ డా.ప్రభావతి, పిఓ డిటిటి డా.భారతి కుమారి, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

బుధవారం 03 ఆగస్టు 2022

# కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**కొత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండలంలోని ఇరవై ఏడు గ్రామ సచి వాలయాల పరిధిలో ఆగస్టు మాసానికి సంబంధించి 346 కొత్త పింఛన్లు మంజూరైన సంగతి పాఠకులకు తెల్సిందే. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే కొత్త పింఛన్లు పంపిణీలో భాగంగా మాతల గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందుతాయన్నారు. అనంతరం మాతల సచివాలయంలో నూతనంగా మంజూరైన పలువరు లబ్ధిదారులకు సామాజికభద్రతా పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. అనంతరం పింఛనుదారులతో కలిసి సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలమట సుప్రియ, పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, హిరమండలం ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదనాయుడు కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాథరావు, గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెద్దకోట సాధుబాబు, మెట్టూరు బిట్ 1 వైకాపా యువనేత బూర్లె శ్రీనివాసరావు, ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైకాపా నాయకులు కలమట రమేష్, పిన్నింటి రామారావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**ఆమదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

అర్హులైన పేదలందరికీ పలు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే సాధ్యమని వైకాపా సీనియర్ నాయకులు సిరిపల్లి శ్రీనివాస రావు, పసుపురెడ్డి తవిటి నాయుడు అన్నారు. మంగళవారం సరు బుజ్జిలి మండలంలో మూలసవలాపురం పంచాయతీలో కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పింఛన్లు పొందేందుకు గ్రామ నాయకులు చుట్టూ, మండల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవని, నేడు జగన్ ముఖ్యమంత్రి చేపట్టిన నుంచి సచివాలయం వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుని వద్దకే అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో అరవల భాస్కరరావు, గదిలి రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా పూనులు వేసి నీటిని తరలిస్తే కఠిన చర్యలు



**– నీటి పారుదల శాఖ ఎస్ఇ సుధాకర్**

**వీరఘట్టం, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

తోటపల్లి ఎడమ, కుడి కాలువల్లో ఎవరైనా అక్రమంగా పూనులు వేసి సాగునీటిని మళ్లించినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని నీటి పారుదల శాఖ ఎస్ఇపి సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం హుస్సేనుపురం రాజపురం, అచ్చెపువలస, పెద్దబుడ్డిడి, సుంకి తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌లో శివారు భూములు వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేని మదుములు ఏవైనా ఉంటే వాటిని ముయించి, చివరి ఆయ కట్టు వరకునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఇ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో సాగు నీటి కోసం రైతులు ఇబ్బందులు పడకూడదనీ, అనునిత్యం సిబ్బంది కాలువల్లో నీటి తీరును పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈయనతో పాటు డిఇఇ దమలపాటి రవికుమార్, లక్ష్మి నారాయణ, రంగనాయకులు, ఎఇఇలు బి.శంకరరావు, డి.వి.రమణ, తదితరులు ఉన్నారు.

# అర్హులకు పథకాలు జగనన్నతోనే సాధ్యం



**– జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు**

**కవిటి,ఆగష్టు2ప్రభాతవార్త :**

అర్హులకు ప్రభుత్వ పథకాలు ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమౌతుందని జెడ్‌పి చైర్మన్ పిరియా విజయ సాయిరాజు అన్నారు.ఈమేరకు మంగళ వారం కవిటిమండలం రాజపురం పంచాయితీ పరిదిలో కొత్తగా మంజూరు అయిన పించన్లు పంపిణీ చేసే కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందాలంటే రాజకీయ కొలమానంకాదు అర్హతే కొలమానంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే ఘనత ముఖ్యమంత్రి జగనన్నదని అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మ,మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,స్థానిక ఎంపిటిసి సనపల క్రిష్ణ,స్వచ్ఛభారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో,కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు,బెందాళం డిల్లీబాబు,ఎన్ని ఆశోక్,ఎలమంచి నీలయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన గూటికి భారీగా చేరికలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధి 7, 8 వార్డుల్లో సుమారు 150కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. జనసైనికులు హేమంత్ ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. నియోజకవర్గ జనసేన నాయకులు దాసరి రాజు వీరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్తకార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, సంతోష్ మహర్ణ, రోకళ్ల భాస్కరరావు, భైరమ్మ, హేమలత, పార్వతి, తులసమ్మ, చంద్రమ్మ, దేవమ్మ, గంగమ్మ, లింగమ్మ, బాలమ్మ, శాంతమ్మ, జమున, మీనా, జగ్గమ్మ, ఢిల్లమ్మ, మహాలక్ష్మి, బాలమ్మ, చిన్నమ్మ, నాగమ్మ, జమున, రేణుకమ్మ, శ్యామలమ్మ, నారాయణమ్మ, ఢిల్లీరావు, గణేష్,సోమేష్, ధర్మ, రవి, శివ, బాలు, అనిల్, సత్తయ్య, సాయి, ఢిల్లీ, శేషు, గోపి, హేమంత్, గణేష్‌రెడ్డి, పురుషోత్తం, జీవన్, హేమ, సుందర్, మోహన్, తరుణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 397 సామాజిక పింఛన్లు పంపిణీ



**సారవకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

సారవకోట మండలానికి 397 సామాజిక పింఛన్లు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి చిన్నాల కురిమి నాయుడు, మెండ బాలచంద్రరావు నాయుడు, సారవకోట ఎంపిటిసి గుణు పురం రామారావు, సర్పంచ్ శంకరబాబు, వైసిపి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీని సందర్శించిన మంత్రి అప్పలరాజు



**పలాస, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం గరుడభద్ర పంచాయతీకి వచ్చిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముందుగా పంచాయతీలో హైవేకి ఆనుకుని నిర్మిస్తున్న జగనన్న కాలనీని సందర్శించి అక్కడ నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనుమానస్పదరీతిలో వివాహిత మృతి..!?



**– భావిలో దొరికిన మృతదేహం**

**– ఆత్మహత్యగా భావిస్తున్న స్థానికులు, పోలీసులు**

**– తల్లి ప్రేమకు దూరమైన చిన్నారులు**



**పాలకొండ (ప్రభాత వార్త) :**

పాలకొండ పట్టణంలోని స్థానిక ఇందిరా నగర్ కాలనీలో ఓ వివాహిత అనుమాన స్పద రీతిలో మృతిచెందింది. మంగళ వారం కాలనీలో నివాసముంటున్న ఆరస వల్లి రేణుక(22) బావిలో విగతజీవురాలై కనిపించడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ మృతికి సంబంధించిన స్థానికులు, పోలీసులుల వివరాలిలా వున్నాయి. పాలకొండ పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన అరసవల్లి శంకరరావుకు వీరఘట్టం మండలం కంబర గ్రామానికి చెందిన రేణుకతో ఏడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. శంకరరావు కాలనీలో ఒక కార్పెంట్ షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ప్రతి నిత్యం లాగే రేణుక అందరితో సఖ్యతగా వుందని, తనకు అన్నంకూడా పెట్టిందని భర్త శంకరరావు చెబుతున్నాడు. ఆ తరువాత కొద్ది సమయం రేణుక కనిపించకపోవడంతో రేణుక కోసం అందరూ గాలింపు చేశారు. చుట్టుపక్కల ఇంటికి వెళ్లిందేమోనని వాకబుచేశారు. అయితే రేణుక ఇంటి దగ్గర్లో వున్న బావిలో పడి మృతిచెంది వుండడంతో ఒక్కసారిగా కుటుంబీకులతో పాటు స్థానికులు షాక్‌కు గురయ్యారు. ఎప్పులు కలివిడిగా వుండే రేణుక బావిలో పడి వుండడం, బావి వద్ద కనీసం నీటి కోసం వెళ్లే ఆనవాళ్లు లేకపోవడంతో ఈ మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. రెండు రోజుల క్రితం రేణుక చేయి కాలిపోయిందని, అలాగే ఇటీవల రేణుక మొఖం కూడా పొంగినట్టు కనిపించిందని మాత్రం స్థానికులు చెబుతున్నారు. ఇదే విషయమై పోలీసులు రేణుక తండ్రిని జరిగిన సంఘటనపై ఆరాతీయగా తన అల్లుడేకే తెలియాలని చెబుతున్నారు. మరణించిన రేణుకకు ఆరసవల్లి భవ్యశ్రీ(4) నవ్యశ్రీ(2) సంవత్సరాలు కలిగిన ఇద్దరు ఆడపిల్లలు. తమ తల్లి మరణించిందన్న విషయం కూడా తెలుసుకోలేని ఈ పసిహృదయాలను చూసి స్థానికులు కంటనీరు పెట్టిన వైనం చెప్పనలదికాదు. రేణుక అందరితో మంచిగా, స్నేహంగా వుండేదని ఎందుకు బావిలో పడి ప్రాణాలు కోల్పోయిందో అర్ధకావడం లేదని రేణుక తల్లిదండ్రులు తల్లడిల్లిన వైనం పలువురిని కలిచివేసింది. ఇదిలా వుండగా బావిలో మృతిచెందిన రేణుక మృతదేహాన్ని బయటకు తీసేందుకు పాలకొండ అగ్నిమాపక సిబ్బంది ఎంతో శ్రమించారు. స్థానిక హెచ్‌సి కె.గురుమూర్తి సంఘటనా స్థలానికి చేరుకొని మృతిచెందిన విషయంపై విచారిస్తున్నారు. రేణుక మృతదేహాన్ని శవపంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ అనుమానస్పదమృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించాల్సి వుందని పోలీస్‌వర్గాలు తెలిపాయి.

# వీరఘట్టంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం



**వీరఘట్టం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

వీరఘట్టం మండలంలో మంగళ వారం సాయంత్రం 4 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఎన్నడూ లేని విధంగా పెద్దపెద్ద శబ్ధాలతో ఉరుములు మెరుస్తూ ఎక్కడెక్కడో భారీ ఎత్తున పిడుగులు పడినట్లు భయంకరమైన శబ్దాలు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గత మూడు రోజులుగా భారీగా ఎండలు కాయడంతో ఉక్కబోతకు గురైన ప్రజలకు ఈ వర్షం ఎంతో హాయినిచ్చింది. అలాగే సాగునీరు లేక రైతన్నలు ఎదురు చూస్తున్న తరుణంలో భారీ వర్షం కురవడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లి విరిచింది. ఇక ఈ వర్షంతో దమ్ములు ఊపందుకుంటాయి. అన్ని వర్గాల వారికి ఎంతో ఆనందాన్నిచ్చే ఈ వర్షం భారీగా కురవడంతో వరుణ దేవుడిని ప్రజలు స్మరించుకుని ఆనందాన్ని వెల్లిబుచ్చారు.

# శ్రీరాంపురంను రెవెన్యూ గ్రామంగా గుర్తించండి



**– మాజీ సర్పంచ్ రామారావు**

**కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

శ్రీరాంపురం పంచాయతీని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని పెద్ద శ్రీరాం పురం మాజీ సర్పంచ్ మాదిన రామా రావు కోరారు. మంగళవారం శ్రీరాంపురం గ్రామంలో సర్పంచ్ బల్లెడ సుమన్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిని అర్హులైన తిత్లీ తుపాన్‌కు నష్టం జరిగిన అర్హులైన రైతులకు పరిహారం అందించాలని, పింఛన్లు చాలా మంది అర్హులున్నప్పటికి రాలేదని కోరారు. ఈ కార్యక్రమంలోమాదిన విమల పాల్గొన్నారు.

# పిడుగు పడి మహిళ మృతి



**కొత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

పిడుగుపాటుకు గురై ఓ మహిళ మృత్యువాత పడ్డ ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లగా కొత్తూరు మండలం కురిగాం పంచాయతీ పరిధిలో గల మహదేవిపురం గ్రామానికి చెందిన గద్ది తేజమ్మ (46) మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో వచ్చిన పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికుల సమాచారం. ఆ సమయంలో తేజమ్మ వరి పొలంలో పని చేస్తున్నట్లు తెలిసింది. అలాగే మరో మహిళ అయిన లోపింటి హేమలత కూడా పిడుగుపాటుకు గురై ఆసుపత్రి పాలైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన కొత్తూరు గౌరీశంకర్ థియేటర్ పరిధిలోఉన్న జనరేటర్ రూంపై పిడుగు పడినట్లు థియేటర్ వర్గాలు తెలిపాయి.

# కొఠారిలో ఆర్ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలం కొఠారి గ్రామంలో ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. మాజీ ఎఎంసి చైర్ పర్సన్ సాడి సహదేవరెడ్డి నివాసం వద్ద ఆకాశధార పేరుతో మాజీ సర్పంచ్ సాడి రాధాకుమరి ఆధ్వర్యంలో మినీ ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు, హేమరాజు, ఈశ్వరరావు, క్షేత్రవాసి, కామేష్, భాస్కరరావు, శంకర్‌నారాయణ, శిమ్మయ్య, దేవరాజు, భీమా, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



**కవిటి,ఆగష్టు2ప్రభాతవార్త :**

గొలుసు దొంగతనాలపై ప్రజలు ముఖ్యంగా మహిళలు అప్రమత్తముగా ఉండాలని కవిటి ఎస్ఐ కె.రాము తెలిపారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటి పోలీసుస్టేషన్ పరిదిలోగల మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల కాలంలో గొలుసు దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని ఈ విషయమై మహిళలకు మీరంతా అప్రమత్తత చేయాలని సూచించారు.మహిళలు అధికంగా బంగారు ఆభరణాలు ధరించి ఒంటరిగా ప్రయాణాలు చేయరాదని అన్నారు.వివాహాలు,శుభకార్యాలు వద్ద అప్రమత్తముగా ఉండాలని అన్నారు.ఎవరైనా అపరిచత వ్యక్తులు కనిపిస్తే తమకుగాని మహిళా పోలీసులుకు గాని సమాచారం అందివ్వాలని తెలిపారు.

# వార్త కేలండర్‌ను ఆవిష్కరించిన జెడ్పీ ఛైర్‌పర్సన్



**కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

వార్త 26 వార్షికోత్సవ కేలండర్‌ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ ఆవిష్కరించారు. మంగళవారం కంచిలి మండలం అంపురం పంచాయతీలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించి అనంతరం అక్కడే వార్త యాడ్స్ కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్తపత్రిక సమాజంలో దూసుకుపోతుందని, నిర్భయంగా, నిర్మోహమాటంగా ఉన్నది ఉన్నట్టు పేదల పక్షాన ఉండి మంచి వార్తలు ప్రచురిస్తున్నారని కొనియాడారు. సమాజంలో వార్తాపత్రికకు ఎంతో విలువలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, వైఎస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాందాసు, అంపురం సర్పంచ్ అప్పారావు, డొక్కరి బలరాం, మాదిన చిరంజీవులు, పలికల జయరాం, మునకాల వీరాస్వామి, సాలిహుండం తిరుపతిరావు, కొల్లూరు సర్పంచ్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# అత్యధిక పింఛన్లు ఇచ్చిన ఘనత జగనన్నదే



**సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండల పరిధిలో గల హనుమంతుడు నాయుడుపేట, సంతబొమ్మాళి మేజర్‌పంచాయతీ సచివాలయాల్లో వైఎస్సార్ కానుక నూతన పింఛన్లు జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాజకీయాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అత్యధిక పింఛన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. జగనన్న పేద వర్గాలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జగనన్నకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో సంతబొమ్మాళి, హెచ్‌ఎన్‌పేట సర్పంచ్‌లు, కళింగపట్నం, లక్ష్మి పాల మహేష్‌రెడ్డి, వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ నక్క భీమారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిడిఓ ఉమా సుందరి, సంతబొమ్మాళి ఎంపిటిసి ప్రతినిధులు దూబ వేణు, శిమ్మ సోమేశ్వరరావు, వైస్ సర్పంచ్ ప్రతినిధి అట్లాడ రమణ, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చోరీ కేసు చేధించిన టౌన్ సీఐ రవికుమార్



**రాజాం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో డోలపేట గ్రామం పెద్దవీధి పాలవలస రాజగోపాలరావు సన్నాఫ్ రామారావు ఇంట్లో జూలై 31వ తేదీ రాత్రి చోరీ జరిగిన విషయం విధితమే. దర్యాప్తులో భాగంగా ఆగస్టు 1న విజయనగరం క్లూస్ టీం నేరస్థలాన్ని సందర్శించి పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టిన క్లూస్ టీం. నేరస్థలం నుంచి కొన్ని ఛాన్స్ ప్రింట్ సేకరించి కంప్యూటర్‌లో కంపేర్ చేయగా నేర స్థలంలో దొరికిన ఛాన్స్ ప్రింట్ విజయనగరం జిల్లా తెర్లాం మండలం సుందరాడ గ్రామానికి చెందిన బొత్స రాజు వేలి ముద్రలు పోలి ఉన్నాయని, ఆగస్టు 1 రాత్రి సమాచారం ఇవ్వడంతో రాజాం టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ సిబ్బందితో సుందరాడగ్రామానికి చేరుకుని రాజు ఇంటికి వెళ్లి రాజును అరెస్ట్ చేసి విచారించగా తాను ఇదివరలో 14 కేసుల్లో దొంగతనాలు చేసినట్లుగాను అంగీకరించాడు. జూలై 31 రాత్రి డోలపేటలో పాలవలస రాజగోపాలరావు ఇంటిలో డబ్బులు దొంగిలించినట్లుగా దొంగతనం చేసిన డబ్బులలో 1200 రూపాయలు మద్యం తాగుటకు ఖర్చు చేసినట్లు నేరం అంగీకారం తెల్పడంతో ముద్దాయి వద్ద 4,61,300 రూపాయలు వశపర్చుకుని ముద్దాయిని కోర్టులో హాజరు పర్చడం అయిందని సిఐ రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ పలు పోలీస్‌స్టేషన్‌లలో చోరీ కేసులు నమోదు అయి ఉన్నాయని తెలిపారు.

# పోర్టునే వద్దంటే ప్యాకేజీ మాకెందుకు?

**– తేల్చి చెప్పిన నిర్వాసిత గ్రామస్తులు**





**సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మూలపేటలో నిర్మించనున్న పోర్టు మాకొద్దు, అలాంటిది ప్యాకేజీలు మాకెందుకంటూ నిర్వాసిత గ్రామాలైన మూలపేట విష్ణుచక్రం గ్రామస్తులు తేల్చి చెప్పారు. మంగళవారం మూలపేటలో నిర్వహించిన పోర్టు సమావేశంలో పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ విజయ సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు భావనపాడు పోర్టు నిర్మాణం కావాలనే వ్యక్తులు ఇప్పుడు పోర్టు ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. పోర్టుతో జిల్లా అభివృద్ధి చెందుతుందని అందుకు మీ త్యాగాలు అవసరమని శిరస్సు వంచి కోరారు. పిడిఎఫ్ ప్యాకేజ్‌పై అవగాహన కల్పించారు. అప్పట్లో వంశధార నిర్వాసితులు త్యాగాలు చేయడంతోనే ఇప్పుడు మన ఏరియాలో పంటలు పండుతున్నాయని అది గుర్తించాలని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ నేను మీ మనిషిని మీ ప్రాంతంలో ఎన్నో పోరాటాలు చేశానని, ఇప్పుడు కూడా మీతో ఉంటూ పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఈ ప్రాంత అభివృద్ధికి నిర్వాసితులకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాసితుల కోసం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ప్రత్యేక ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. అభిమానులు ఉంటే ప్యాకేజీ పూర్తి వివరాలు వివరిస్తూ ఇంకేమైనా అనుమానాలు ఉంటే మీ నుంచి సందేహాలు తెలపాలని అన్నారు. అనంతరం స్థానిక నాయకులు, గ్రామస్తులు నిర్వాసితులు తమ యొక్క అభిప్రాయాలు ఒక్కొక్కరిగా తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జీరు బాబూరావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయంపై కట్టుబడి ఉన్నామని మా అందరి తర్వాత ఆలోచన పోర్టు వద్దని సమావేశంలో తెలిపారు. ప్యాకేజీలో మీరు ఎన్నికోట్లు ఇచ్చినా మా జన్మభూమి విడిచి పెట్టేది లేదని జీరు భీమారావు నారం నాయుడు, రాంబాబు, దాలయ్య తదితరులు మాట్లాడుతూ మూలపేటలో పోర్టు వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయ్ సునీత, టెక్కలి ఆర్‌డిఓ జయరాం, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఓ ఉమాసుందరి, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కెల్లి గోవింద్, ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవిశ్రీ మ్యూజికల్ మెలోడీ

మెగా మేనల్లుడు వైష్ణవ్‌తేజ్ పంజా తాజాగా 'రంగ రంగ వైభవంగా' చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. న్యూ ఏజ్ యూత్‌ఫుల్ లవ్, రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తోంది.. ఈచిత్రంలో కేతిక శర్మ హీరో యిన్‌గా నటిస్తోంది.. అన్ని కార్యక్రమా లను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయిన ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. టీజర్, తెలుసా..



తెలుసా.. , కొత్తగా లేదేంటి ..వంటి రెండు పాటలు మంచి స్పందనను రాబట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి 'సిరి సిరి మువ్వల్లోనా' అనే పాటను విడుదల చేశారు..దేవిశ్రీ ప్రసాద్ ఈ మ్యూజికల్ మెలోడీకి సోల్‌ఫుల్ ట్యూన్‌న అందిం చారు.. శ్రీమణి సాహిత్యం అందించారు. జావేద్ ఆలీ , శ్రేయా ఘోషల్ ఆలపిం చారు..విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. వర్షంలో హీరోహీరోయిన్ల రొమాన్స్ ఆకట్టుకుంది. గిరీశయ్య దర్శకత్వంలో తెరకెక్కుతున్నఈచిత్రాన్ని బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.

# కూతురు ఫొటో పోస్ట్

అందాల భామ ప్రణీత సుభాష్ 'అత్తారింటికి దారేది' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.. తమిళ, కన్నడ పరిశ్రమల్లో కూడ నటిగా తన ప్రతిభను నిరూపించుకుంది..కాగా గత ఏడాది బిజినెస్‌మెన్‌ను వివాహం చేసుకుని ఈఏడాది జూన్‌లో పండండి ఆడపిల్లకు జన్మనిచ్చింది.. ఇదిలా





ఉండగా ఈ భామ సోషల్‌మీడియాలో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది..కాగా తనకు పాప పుట్టింది అనే విషయాన్ని వెల్లడించింది కానీ, ఆ పాపఫొటోను మాత్రం షేర్ చేయలేదు.. కాగా తొలిసారి తన సోషల్ మీడియాలో తన గారాల కూతురి ఫొటోను అభిమానులతో పంచుకుంది..పాప పేరు ఆర్నా అంటూ పేర్కొంది.. ఈ ఫొటోను పోస్ట్‌చేసిన కొద్ది క్షణాల్లోనే వైరల్‌గా మారింది.. ఆమె అభిమానులైతే మీ కంటే మీ పాప చాలా అందంగా ఉందంటూ కామెంట్ల వర్షం కురిపించారు.. కెరీర్ పరంగా చూస్తే పెళ్లి తర్వాత నటనకు గ్యాప్ ఇవ్వటం లేదని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి విదితమే..సినిమాల్లో నటించటానికి తన భర్త ఎలాంటి షరతులు పెట్టలేదని ఎప్పటిలాగే సినీకెరీర్ కొనసాగిస్తానంటూ పేర్కొన్నట్టే ఇపుడు రమణ అనే కన్నడ మూవీలో హీరోయిన్‌గా నటించటానికి రెడీ అయినట్టు తెలిసింది.

# భూతద్దం భాస్కర్ నారాయణ

ప్రేక్షకులకు నచ్చేలా అన్ని జాగ్రత్తలు తీసుకుని వారి అభి రుచిని భూతద్దంలోంచి చూస్తు న్నాడు మా భాస్కర్ నారా యణ.. పురుషోత్తం రాజ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహల్ జంగాల శశిధర్ కాశీ, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ , విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందు తోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.. ఈచిత్రం లో శివ కందుకూరి హీరోగా, రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తు న్నారు. గ్రామీణ వాతావరణంలో జరిగే ఒక డిటెక్టివ్ కథే ఇది.. విలేజ్‌లో డిటెక్టివ్ ఏంటి అన్పి స్తోంది కదా.. అదే డైరెక్టర్ వినూ త్నంగా ప్రజెంట్ చేశారు.. ఆద్యంతం థ్రిల్ కల్గించే ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొం దుతోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలు తెలియ జేస్తామని మేకర్స్ తెలిపారు.






న్యూ ఫొటో షూట్: జాన్వీకపూర్

దుల్కర్‌సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ నిర్మించిన ప్రతిష్టాత్మక చిత్రం సీతారామం.. రష్మిక మందన్న కీలకపాత్రలో నటిస్తోంది. హనురాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.ఈనెల 5న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా దుల్కర్ సల్మాన్ మీడియాతో మాట్లాడారు.

## సీతారామం లాంటి గొప్ప కథ ఇప్పటి వరకు రాలేదు:



**సీతారామం ప్రమోషన్స్‌తో చాలా బిజీగా ఉన్నట్టున్నారు?**

అవును.. అసలు ప్రేక్షకు లనుంచి వస్తున్న ఈ స్పందనను ఊహించలేదు.. వారి ప్రేమకు కృతజ్ఞతలు

**మీ గత చిత్రాలకు సీతారామం ఉన్న మేజర్ ఎంట్రాక్షన్ ఏంటి?**

సీతారామం చాలా ఒరిజినల్ కత, రియల్లీ క్లాసిక్ మూవీ. చాలా అరుదైన కథ. ఇలాంటి సినిమా ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు.. స్క్రీన్‌ప్లే నాకు చాలా నచ్చింది. ఊహాతీతంగా ఉంటుంది. ట్రైలర్‌లో చూసింది కేవలం గ్లింప్స్ మాత్రమే.. సీతారామం అద్భుతాన్ని వెండితెరపై చూడాల్సిందే.

**ప్రేమకథలు ఇకపై చేయనని చెప్పారు కదా?**

వాటికి కొంత విరామం ఇవ్వాలని భావిస్తున్నాను. రోజురోజుకీ నా వయసు కూడ పెరుగుతుంది కదా.. ఇంకా పరిణితి గల విభిన్నమైన పాత్రలు చేయాలని ఉంది. ఫ్రెష్, ఒరిజినల్‌గా ఉండే పాయింట్లను చేయటానికి ఎక్కువగా ఇష్టపడతాను..

**సీతారామం మ్యూజిక్ సూపర్‌హిట్ అయ్యింది కదా.. మీ ఫేవరేట్ సాంగ్?**

విశాల్ చంద్రశేఖర్ అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. కథ విన్నపుడు సినిమాలో సంగీతం బాగుంటుందని తెలుసు.. కానున్న కల్యాణం పాట కాశ్మీర్‌లో షూట్ చేస్తున్నపుడే మ్యూజికల్‌గా ఉంటుందని అర్థమైంది.. పాటలన్నీ విజువల్ వండర్‌గా ఉంటాయి. ఒక పాటకు మించి మరో పాట ఆకట్టుకున్నాయి.. నేపథ్య సంగీతం కూడ అద్భుతంగా ఉంటుంది.. కానున్న కల్యాణం పాట నా ఫేవరేట్ సాంగ్.,. తెలుగు అద్భుతమైన భాష... పాటల్లో ప్రతి వాక్యం భావం తెలుసుకున్నాను.

**సీతారామం లో మీ పాత్ర గురించి చెప్పండి?**

రామ్ అనే ఆర్మీ అధికారి పాత్రలో కన్పిస్తా.. రామ్ ఒక అనాథ, రామ్‌కి దేనిపైనా ద్వేషం ఉండదు.. వెరీ హ్యాపీ పాజిటివ్... అతనికి దేశ భక్తి ఎక్కువ..

**వైజయంతి మూవీస్‌తో రెండో సినిమా కథా అన్పిస్తోంది?**

అశ్వనీదత్ స్వప్న గార్ల వైజయంతీ మూవీస్ అంటే నాకు ఫ్యామిలీ లాంటింది.. ఒక మంచి మనిషిగా అశ్వనీదత్ గారంటే నాకు ఎంతో ఇష్టం.. ఆయన నా ఫేవరేట్ పర్సన్.. చాలా పాజిటివ్‌గా ఉంటారు.. ఆయన చూపించే ప్రేమ, వాత్సల్యం చాలా గొప్పగా ఉంటుంది.నా కోసం దిబెస్ట్‌ని ఎంపిక చేస్తారు.. దర్శకుడ హను ఈ కథను అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

**రష్మిక పాత్ర గురించి?**

కొత్త రష్మికను చూస్తారు. ఇదివరకు ఎపుడూ ఇలాంటి పాత్ర చేయలేదు.. సీతారామంలో రష్మిక గ్రేట్ ఎనర్జీ

**పదేళ్లలో వివిధ భాషల్లో దాదాపు 35 చిత్రాలు చేశారు.. అలాగే వివిధ వ్యాపారాలు కూడచేస్తున్నారు.. ఎలా సాధ్యపడింది?**

నిజానికి నేను తక్కువే చేశాను.. మలయాళంలో నా సమకాలికులు ఏడాదికి 12 సినిమాలు చేస్తున్నారు. మా నాన్నగారే ఏడాది 30కిపైఆ సినిమాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి.. వాళ్లతో పోల్చుకుంటే నేను తక్కువ చేసేనట్టే.

**పాన్‌ఇండియా మూవీ అనే మాట మీకు నచ్చదు కదా. మరి దానికి ప్రత్యామ్నాయంగా ఏమని పిలుస్తారు?**

పాన్ ఇండియా అనే ట్యాగ్ విని విని విసుగొచ్చింది.. ఆ పదం వాడకుండా ఒక ఆర్టికల్ కూడ ఉండటం లేదు. నిజానికి పాన్ ఇండియా కొత్త కాన్సెప్ట్ ఏమీ కాదు.. అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్, షారూక్‌ఖాన్, ఇలా ఎంతోమంది సినిమాలు దేశ, విదేశాలు దాటి ఆడాయి.. ఇపుడు ప్రత్యేకంగా పాన్ ఇండియా ఫిల్మ్ అని ఎత్తిచెప్పటం అవసరం లేదని నాఫీలింగ్ ఫిల్మ్‌ని ఫిల్మ్ అంటే చాలు..

**సీతారామంలో భారీ తారాగణం ఉంది కదా?**

అవునండి, తెలుగు, తమిళ బెంగాలీ ఇలా వివిధ పరిశ్రమల ప్రముఖ నటీనటులు ఇందులో భాగమయ్యారు.. షూటింగ్ అద్భుతంగా జరిగింది.. అలాగే గౌతమ్‌వాసుదేవ్ మీనన్‌గారితో రెండోసారి నటించటం ఆనందంగా ఉంది..

**యాక్టర్ కాకపోయింటే ఏమయ్యేవారు?**

ఇది నాకు కూడ ఆందోళనకరమైన ఆలోచనే (నవ్వుతూ) బిజినెస్ స్కూల్‌లో చదువుకున్నాను. ఎంబిఎ చేశాను.బహుశా ఇన్వెస్టర్‌ని అయ్యేవాడినేమో..నాన్నగారు నాకు ఆదర్శం.. ఆయన గర్వపడేలా చేయటమే నా కర్తవ్యం. సినిమాలు కథలు గురించి ఇంట్లో మాట్లాడుతుంటా..నేను నా కథలన సింగిల్ లైన్‌లో చెబుతుంటాను.. నాన్నగారికి నేను పెద్ద ఫ్యాన్‌ను ఆయనే నా హీరో..

**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

చేయాలని ఉంది. కానీ ఇపుడంత సమయం లేదు.. నా దర్శకత్వంలో సినిమా వస్తే మాత్రం అది ప్రేక్షకుల ఊహకు భిన్నంగా ఉంటుంది..

# సంచలన పాత్రలు...

'బాలీవుడ్ క్వీన్' కంగనా రనౌత్..ఇపుడు బాలీవుడ్‌పై సమరశంఖం పూరించినట్టు తెలుస్తోంది. తనను తాను ప్రూవ్ చేసుకునే కథలను ఎంచుకుంటూ అందివచ్చిన అవకాశాన్ని ఏమాత్రం విడిచి పెట్టటం లేదు.. తనే ఒక లేడీ డిక్టేటర్‌గా ఇండస్ట్రీలో ఆవరిస్తోందని అన్పిస్తోంది..స్టార్‌హీరోలకు ధీటుగా సినిమాలు చేస్తూ ఎనలేని స్టార్‌డమ్‌ను దక్కించుకుంది..హీరోయిన్‌గా రొమాంటిక్ క్యారెక్టర్లు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ సత్తా చాటుకుంటోంది.. అంతేకాదు



సంచలనాత్మక బయోపిక్‌లతో బాలీవుడ్‌ను ఒకింత షేక్ చేస్తోంది.. ఇప్పటికే జయలలిత బయోపిక్ తలైవితోమెప్పించింది.. ఏజెంట్ అగ్ని పాత్రలో థాకడ్‌లో నటించి నటిగా చెలరేగిపో యింది.. ఏజెంట్ అగ్ని బాండ్ గాళ్ అని నిరూపించింది.. అంతేకాదు గతంలో ఝాన్సీలక్ష్మీభాయ్ గెటప్‌లో బాక్సాఫీసు కలెక్షన్లను బద్దలుకొట్టింది.. ఇపుడు సిమ్రన్, రంగూన్ వంటి మూవీస్‌తో కంగన తనదైన శైలిలో ముద్ర వేసుకుంది.. తాజాగా ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె ఇందిరాగాంధీ పాత్రలో నటిస్తోంది..ఈచిత్రం ఇందిరాగాంధీ గురించి తెలియని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతున్నారు మేకర్స్.. ఇది సెట్స్‌లోనే ఉండగానే మరో సంచలన పాత్రకు కంగన రెడీ అయ్యింది.. కశ్మీరీ గాయకురాలు పాత్రలో ఆమె నటించబోతోంది.. ఉగ్రవాదుల చేతుల్లో ఛిద్రమై హతమైన పాత్రిది..ఇలాంటి పాత్ర చేయటానికి ధైర్యం, ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాలి అయితే అవన్నీ నాలో ఉన్నాయంటూ కంగనా రెడీ అయ్యింది.. ఈచిత్రాన్ని మధుర భండార్కర్ తెరకెక్కిస్తున్నారు..ఫిరోజ్ నడియాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..

# టైగర్ నాగేశ్వరరావు కోసం అనుపమ్‌ఖేర్...

రవితేజ తొలి పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావుపై లాంచింగ్ రోజు నుంచే భారీ హైప్ నెలకొంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఓపెనింగ్ ఈవెంట్ ఘనంగా జరిగింది.. ఆ తర్వాత సినిమా కోసం వేసి భారీసెట్ టాక్ ఆఫ్‌ది టాలీవుడ్‌గా నిలిచింది.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. భారీతారాగణం



అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. తాజాగా ఈచిత్రంలో కీలకపాత్ర కోసం జాతీయ అవార్డు గ్రహీత, లెజండరీ నటుడు అనుపమ్‌ఖేర్‌ను ఎంపిక చేశారు. టైగర్ నాగేశ్వరరావు నిర్మాత అభిషేక్ అగర్వాల్ నిర్మించిన బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ది కాశ్మీర్ ఫైల్స్‌లో అనుపమ్ ఖేర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇపుడు అతని చేరిక సినిమా కాస్టింగ్ డిపార్ట్‌మెంట్ స్థాయిని పెంచటమే కాకుండా హిందీ మార్కెట్‌కు కూడ సహాయపడుతుంది.. ఈచిత్రం టైగర్ నాగేశ్వరరావు పేరుమోసిన స్టువర్ట్‌పురం దొంగ.. బయోపిక్‌గా 70 నేపథ్యంలో రూపుదిద్దుకుంటోంది.. ఈసినిమా కోసం రవితేజ ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం రూపొందుతోంది..

# భారీ ప్రాజెక్టులపై బోలెడు ఆశలు

దుబాయ్ బ్యూటీ కేథరిన్‌థ్రెస్సా.. తెలుగు, మలయాళ, కన్నడ,,తమిళ మూవీస్‌లో నటిస్తూ అభిమానులకు చేరువైంది.. కన్నడ మూవీ 'శంకర్ ఐపిఎస్' మూవీతో కెరీర్‌ను స్టార్ చేసిన ఈ భామ అనతికాలంలో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ముఖ్యంగా అల్లు అర్జున్ మూవీ 'సరైనోడు'లో ఎమ్మెల్యే పాత్రతో ఎనలేని పాపులారిటీ సంపాదించుకుంది..ఆ తర్వాత శ్రీవిష్ణుతో భళా తందనానాలో నటించింది. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.. నందమూరి కళ్యాణ్‌రామ్ 'బింబిసార'లో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రంతో తన కెరీర్ మారుతుందనే నమ్మకంతో ఉందని తెలుస్తోంది.. నితిన్‌తో మాచర్ల నియోజకవర్గంలో నటిస్తోంది.. ఈచిత్రం ఈనెల 12న విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా తాజాగా ఆమె మరో భారీ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన్నట్టు తెలుస్తోంది.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య' చిత్రంలో రవితేజ పవర్‌ఫుల్‌గా సాగే అతిథి పాత్రలో నటిస్తున్నారు. ఇందులో రవితేజకు జోడీగా కన్పించబోతోందని తెలిసింది.. ఏదెలా ఉన్నా ఈ మూడు భారీ ప్రాజెక్టులపై అమ్మడు బోలెడు ఆశలు పెట్టుకుందని తెలిసింది..



## త్రివర్ణ పతాకం స్వాతంత్ర్య చిహ్నం



**పార్వతీపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** త్రివర్ణ పతాకం స్వాతంత్ర్యానికి చిహ్నమని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. అజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జరుగుతున్న హర్‌మర్ తరంగా కార్యక్రమంలో రెండవ రోజు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ప్రముఖ నాటకకర్త బళ్లారి రాఘవ జయంతి కార్యక్రమాలను కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడు అన్నారు. పింగళి వెంకయ్య జాతీయ పతాకం ఉండాలని కోరుకున్న వ్యక్తులలో ఒకరని, ఆ మేరకు వివిధ పతకాలను ఆద్యయనం చేసి వివిధ నమూనాలు తయారు చేశారని ఆయన పేర్కొన్నారు. 1916 సంవత్సరంలో దేశానికి ఒక జాతీయ పతాకం అనే పుస్తకాన్ని రచించారని అన్నారు. 1921 సంవత్సరంలో విజయవాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలో మహాత్మాగాంధీ కోరిక మేరకు పతాకాన్ని రూపొందించారని ఆయన వివరించారు. పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడు మాత్రమే కాదని వ్యవసాయం, పారిశ్రామిక, పరిశోధనా రంగాల్లో విశేష ఆసక్తి కలిగిన వ్యక్తి అన్నారు. పింగళి వెంకయ్య భావితరాలకు గొప్ప స్పూర్తి ప్రదాత అని, ఆయన చూపిన వ్యవసాయ, పరిశోధనా రంగాలలో యువత నడిచి ఉజ్వల భారత భవితకు కృషి చేయాలని కోరారు. అలాగే బళ్ళారి రాఘవ కళారంగానికి ఆదర్శంమని అన్నారు. బళ్ళారి రాఘవ న్యాయవాదిగా ఉంటూనే నాటకాలలో విశ్వవిఖ్యాతి చెందారని చెప్పారు. నాటక రంగం పట్ల అభిరుచి, అనురాగం పెంచుకుని తెలుగు, కన్నడ, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారని చెప్పారు. న్యాయవాదిగా నాటక కర్తగా ఉంటూనే ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. హరిజన పాఠశాలను ఏర్పాటు చేసి వారి విద్యాభ్యాసానికి తోడ్పడ్డారని అన్నారు. సాహిత్యం, కలలను ప్రోత్సహించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ.ఆందన్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక, జిల్లా మలేరియా అధికారి కె.పైడిరాజు, జిల్లా ప్రదాన అగ్ని మాపక అధికారి కె.శ్రీనుబాబు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**బాడంగి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు త్రినాథ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండా రూప శిల్పి 146వ జయంతిని వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా స్వాతంత్ర్య పోరాట యోధులకు స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మన తెలుగు వ్యక్తి భారతదేశ జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి జరుపుకోవడం అవశ్యకమని రూపొందించిన త్రివర్ణ పతాకమే నేటికీ కోట్లాది భారతీయులు హృదయాల్లో దేశభక్తిని రగిల్చే చిహ్నంగా మారిందని స్వాతంత్ర్య సాదనలో పాల్గొన్న జాతీయ నాయకుల త్యాగాలను ప్రతివిద్యార్థి స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, త్రినాద్, పి.డి మోహన్, ప్రసాద్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిర కాలం గుర్తిండిపోయే వ్యక్తి పింగళి



**శృంగవరపుకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ప్రతి భారతీయుని హృదంలో జాతీయ పతాక రూపకర్త అయిన పింగళి వెంకయ్య చిరకాలం గుర్తిండిపోతారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం జాతీయ పతాకరూపకర్త స్వాతంత్ర్య యోధుడు పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ జాతీయ పతక రూపకర్త పింగళి వెంకయ్య ముందుగా మన తెలుగువారవ్వడం మనందరికీ గర్వకారణమన్నారు. భారతదేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన సమరయోధులందరని స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. ఒక స్వాతంత్ర్య సమరయోదుడిగా, జాతీయ పతాక రూపకర్తగా పింగళి వెంకయ్య భారతదేశంలో చరిత్రకెక్కాడన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి రఘురాజు, ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, ఎంపిటిసిలు వాకాడ సింహచలం, మజ్జిశ్రీదేవి, పడాల దర్మారావు, కో ఆప్షన్ సభ్యులు బహీర్, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు



**గజపతినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, వారి కళ్లల్లో ఆ ఆనందం స్పష్టం కనిపిస్తోందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలో రామస్వామిపేట, జిన్నాం గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను వివరించారు. ఈ పనులు పట్ల ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ ప్రజారంజక పాలనకు ఈ స్పందనే నిదర్శనమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగ, క్షేమాలు తెలుసుకుని, వారికి ఇంకా ఏమి కావలో తెలుసుకునే మంచి అవకాశం ఈ కార్యక్రమం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అప్పలనర్సయ్యకు ప్రజలు ప్రతి ఇంట బ్రహ్మారథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్ఞానదీపిక, జడ్పీటీసీ గారతవుడు, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, ఇజ్జురోతు రామునాయుడు, మండల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల చేతుల మీదుగా సాగునీరు విడుదల



**సాలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రైతే రాజుగా గుర్తించి వారికి ఎన్నో విధాలుగా ఆదుకుంటూ రైతుపక్షపాతిగా నిలబడిన వైఎస్సార్ ప్రభుత్వమని రుజువు చేస్తూ రైతులు చేతుల మీదుగా సాగునీరు విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దగెడ్డ రిజర్వాయర్‌కు అను సందానమైన కర్రివలస, వేగావతి ఆనకట్ట కుడి, ఎడమ కాలువ ద్వారా డిప్యూటీ రాజన్నదొర ఆదేశాల మేరకు రైతులు మేడిశెట్టి అప్పలనాయుడు, గేదెల జన, గుల్లిపల్లి వాసు చేతుల మీదుగా విడుదల చేశారు. దీని ద్వారా 4,500 ఎకరాలకు సాగునీరందుతుంది. అక్కడ రైతులు ఆనందంతో సిఎం జగన్, ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. డి.ఇ కనకరాజు, జె.ఇ వెంకట్రావు, సంద్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే జగనన్న లక్ష్యం



**కురుపాం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పేదల అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. మంగళవారం కురుపాంలో గడపగడపకు మన ప్రభుత్వం ఉదయం ఏడు గంటలకే కార్యక్రమం ప్రారంభించారు. ప్రదీప్‌నగర్ కాలనీ, మంతినవలస, వైరచర్ల కాలనీల్లో ప్రతి ఇంటికి వెళ్ళి మూడేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కోసం వివరించారు. అలాగే ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి అందిన పథకాలు తెలిపారు. అనంతరం కురుపాం ఎంపిడిఓ కార్యాలయంలో ఆగస్టు నెలలో అందిన వివిధ రకాల 332 పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, ఎంపిపి గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, కళింగ వైష్య రాష్ట్ర డైరెక్టర్ కొత్తకోట రమేష్, ఎఎంసి చైర్మన్ వెంకటరావు, జిల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు నిషార్, వైస్ సర్పంచ్ ఆదిల్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో చిరుధాన్యాలు, విత్తనాలు అందించాలి



**పాచిపెంట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** చిరుధాన్యాల సాగును పెంచాలంటే సకాలంలో జూన్ నెలాఖరుకల్లా విత్తనాలను అందించాల్సిన అవసరం ఉందని క్యారంగి సర్పంచ్ లచ్చయ్య అన్నారు. మండలంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం క్యారంగి పంచాయతీ నంద్యాడవలసలో వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఆద్వర్యంలో నిర్వహించారు. చిరుధాన్యాల విత్తనాలను రాయితీపై త్వరగా అందిస్తే గిరిజన రైతులు పోడులో సాగు చేస్తారని క్యారంగి సర్పంచ్ అన్నారు. పాచిపెంట మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తప్పకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని అలాగే వరి మొక్కజొన్న పత్తి పంటలతో పాటు జీడి మామిడిపై సస్యరక్షణపై సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగును గుర్తించి తయారీ వివరించడం జరిగింది. అలాగే మండలంలో గల రాయగడ్డువలసలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతు కాకర చినరామయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు నెల రోజులు తరువాత కోతలు ప్రారంభం అవుతాయని అలాగే పత్తి, వరిసాగు కూడా ఉంటుందని కాబట్టి రాయితీపై టార్పలిన్‌లు, స్ప్రేయర్లు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.లు అనిల్, సాయిగణేష్, ప్రకృతి సేద్య ప్రతినిధులు శ్రీనివాస్ నరసింహ పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్యకు పలువురు నివాళి



**కొత్తవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తన క్యాంపు కార్యాలయంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య 146 జయంతిని దేశమంతా నిర్వహించుకోవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పింగళి వెంకయ్య కుటుంబాన్ని గతంలో స్వయంగా కలిశారని, ఈ రోజు స్వయంగా పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలను స్వయంగా ఆయన జెండా ఎగురవేసి ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎల.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జామి మండల పార్టీ అద్యక్షులు గొర్లె రవికుమార్, ఎస్.కోట వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, పోతనాపల్లి, గంగుబూడి సర్పంచ్‌లు, వెంకటరావు, సత్యనారాయణ, ఎస్.కోట వైస్ సర్పంచ్ మోపాడకుమార్, నాయకులు ఎం.కోటి తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ మహోత్సవంపై మహిళలకు అవగాహన



**గరివిడి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** అజాద్‌కా అమృత మహోత్సవంలో భాగంగా ఇంటింటికి జాతీయ పతాకం కార్యక్రమంపై స్వయం సహాయక సంఘ మహిళలకు వైకెపి ఎపిఎం లోపింటి పద్మ నేతృత్వంలో అవగాహన కల్పించారు. 75 ఏళ్ళ స్వతంత్ర్యభారతావనిలో ప్రతి ఇంట్లో జాతీయ పతాకం రెపరెపలాడాలని పద్మ మహిళా సంఘాల ప్రతినిధులకు వివరించారు. ఈ మేరకు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని కొండపాలెం పంచాయతీతో పాటు ఇతర పంచాయతీల్లోనూ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిసి సత్యనారాయణ పాల్గొన్నారు.

**అంబరాన్ని అంటిన అజాద్‌కా మహోత్సవ సంబరాలు :** మండలంలోని కుమరాం, తాటిగూడ, ఎస్.డి.ఎస్ కళాశాలల్లో అజాద్‌కా అమృత్ మహోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. కుమరాం ప్రాథమికోన్నత పాఠశాలలోఓ హెచ్.ఒ గొర్లె పద్మావతి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ర్యాలీ నిర్వహించిన ప్రజల్ని చైతన్యచకితుల్ని చేశారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థుల మద్య దేశభక్తిని పెంపొందించే కార్యక్రమానికి నడుంబిగించారు. ఎంఇఒ పి.రామారావు పాల్గొన్నారు. తాటిగూడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్ నేతృత్వంలో ఉత్సవాలు ర్యాలీ జరిగింది. ఎస్.డి.ఎస్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. త్రివర్ణ పతాకం కళాశాల ప్రాంగణాలలో రెపరెపలాడింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.కమలాకరరావు, ఎన్.సి.సి కేర్‌బేకర్ సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య మార్గం అనుసరణీయం



**రామభద్రపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పింగళి వెంకయ్య మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలాద్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యు.వి.ఎల్.ఎన్.రాయులు, పిఎసిఎస్ అద్యక్షులు, తహశీల్దార్ గణపతిరావు, మండల పరిషత్ ఎఒ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**బొబ్బిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** బొబ్బిలిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో టిడ్కో జి+3 ఇల్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 యస్‌ఎఫ్‌టి గృహాలకు సంబంధించిన లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయంచిన తరువాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ యొక్క డాక్యుమెంట్లును లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాయ సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, టౌన్‌ప్లానింగ్ అధికారి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేద్దాం.. ప్రగతిని సాదిద్ధాం..

### వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో జెడ్పీ చైర్మన్



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లా అభివృద్ధి కోసం అందరమూ కలిసి పనిచేద్దామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, ఇఓపిఆర్‌డిలతో జెడ్పీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పింఛన్ల మంజూరు, గ్రామీణ ఉపాధిహామీ పథకం, సచివాలయాలు, ఆర్‌బికెలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం, గృహ నిర్మాణం, గ్రామీణ పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్యకు నివాళులర్పించారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు ప్రతీ ప్రభుత్వ కార్యాలయంపైనా జాతీయ జెండాను ఎగురవేయాలని, ఎంపిడిఓ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. ప్రస్తుతం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలు ఎంతో కాలకంగా మారాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ తప్పనిసరిగా చేరాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆశించిన లక్ష్యాన్ని సాధించడానికి, సచివాలయ వ్యవస్థతో మరింత సమర్ధవంతంగా పనిచేయాలని ఎంపడిఓలకు సూచించారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం మూడు బాల సదనాలు ఉన్నాయని, వాటిలో అనాథ పిల్లలను చేర్పించాలని కోరారు. వారికి అన్ని సదుపాయాలను కల్పించేందుకు జిల్లా పరిషత్ నుంచి అదనంగా నిధులను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నాడు-నేడు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించాలని, ప్రస్తుతం పిహెచ్‌సిల సేవలను 24 గంటలూ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందువల్ల ప్రతీరోజు ఏదో ఒక సమయంలో పిహెచ్‌సీలను సందర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, డ్వామా పిడిలో కె.రామచంద్రరావు, ఉమాపరమేశ్వరి, డిపిఓలు ఇందిరా రమణి, సత్యనారాయణ, పిఆర్ ఎస్ఇ బిఎస్‌ఆర్ గుప్త, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ కె.శివానందకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇవిఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జేసీ



**నెల్లిమర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** నెల్లిమర్లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మంగళవారం తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జె.సి సాదారణ తనిఖీ చేపట్టారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం షట్టర్లు తెరచి ఇవిఎంలు భద్రపరచిన రూమ్‌లను పరిశీలించారు. అన్ని ఇవిఎంలు సురక్షితంగా ఉన్నాయని నిర్థారించిన మీదట మళ్ళీ రాజకీయ పార్టీల సమక్షంలో గోదాం షట్టర్లు మూసివేసే ప్రక్రియను పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు కూడా జేసీసి వెంట ఉన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

### – నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు



**విజయనగరం (ప్రభాత వార్త) :** పార్టీ సభ్యత్వ నమోదును త్వరిత గతిన పూర్తి చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజకవర్గ స్థాయి పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాన్ని పూర్తి చేసేందుకు గ్రామ పంచాయతీలు, కార్పొరేషన్ పరిధిలోని వార్డుల్లో పార్టీ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. సభ్యత్వ నమోదును పూర్తి చేయడం ద్వారా పార్టీబలోపేతంపై దృష్టి సారించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకోసం పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు కృషి చేయాలని చెప్పారు. కాగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ నాల్గవ కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి అకాల మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి, ఎన్టీఆర్ కుటుంబానికి ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విజయనగరం పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, మండల పార్టీ నాయకులు గంటా పోలినాయుడు, మైనార్టీ విభాగం నాయకులు ఎస్.కె.ఎం.భాష, పార్టీ నాయకులు కంది మురళీనాయుడు, రాజ్యలక్ష్మి, కార్పొరేటర్ కర్రోతు రాధామణి, మాడుగుల భానుప్రకాష్, గంటా రవి, కండువా ప్రకాష్, కిలాన పార్వతీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దందాలకు, అవినీతికి అడ్డాగా ఎమ్మెల్యే

### – పిళ్ళా విజయ్‌కుమార్



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో మా స్థానం ఏంటి? పార్టీలో మేము ఉన్నట్టా? లేనట్టా? అని ఆ పార్టీ సీనియర్ నాయకులు పిళ్ళా విజయ్‌కుమార్ ప్రశ్నించారు. మంగళవారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో తమకు స్థానం లేకుండా చేస్తున్నారని, తాము ఏం ద్రోహం చేశామని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలిని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లేందుకు తన అనుచరులతో కలిసి విజయవాడ వెళుతున్నట్లు తెలిపారు. వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బొత్స సత్యనారాయణను కలిసి తనకి తన అనుచరులకు జరుగుతున్న అన్యాయంపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కోలగట్ల నియంతృత్వంగా వ్యవహరిస్తూ ఒంటెద్దు పోకడలకు పోతున్నారని మండిపడ్డారు. భూ దందాలు, అవినీతి అక్రమాలకు పాల్పడే ఎమ్మెల్యే మార్గాన్ని తాము అనుసరించకుండా ఎదురు తిరుగుతున్నామన్న దురుద్దేశంతో పార్టీ వ్యవహారాలకు మమ్మల్ని దూరం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేసిన ప్రతి పనికి ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు గాడు అప్పారావు, కోరాడ సూర్యప్రభావతి, గదుల సత్యవతి, పొట్నూరు పద్మ, దుక్క లక్ష్మి, చందక రమణ, పార్టీ ప్రతినిధులు కంది అప్పారావు, అలుగుల ఈశ్వరరావు, కర్రోతు వెంకటరావు, రౌతు శ్రీనివాసరావు, శబరీస్, నాగభూషణం పాల్గొన్నారు.

03-08Pg10exHMNWJQE BPR:Layout 1 8/3/22 12:17 AM Page 1



# భారత్‌లో పెట్టుబడులకు విదేశీ కంపెనీల ఆసక్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** చైనా స్థిరాస్తి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికా ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ఐరోపా దేశాలు ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వీటన్నింటితో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా ముందుకు సాగుతోంది. అధిక ధరలు ఇక్కడా ఇబ్బందిపెడుతున్నప్పటికీ, ఇతర దేశాలతో పోలిస్తే కొంత అదుపులోనే ఉన్నాయని చెప్పాలి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 8 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలువనున్నట్లు ఇప్పటికే పలు కీలక సంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు సిద్ధమయ్యాయి. గూగుల్ ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌లో టెక్ దిగ్గజం గూగుల్ ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ బ్లాక్‌స్టోన్ భారత అంకుర సంస్థల్లో పెట్టిన పెట్టుబడులపై భారీ ఎత్తున లాభాలు ఆర్జించింది. దీంతో ఈ కంపెనీ మన దేశంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. భారత దేశంలో గతంలో పెట్టిన 25 బిలియన్ డాలర్ల పెట్టుబడి విలువ ప్రస్తుతం 50 బిలియన్ డాలర్లకు చేరింది. గత దశాబ్ద కాలంలో ఈ కంపెనీ దేశంలోకి 22 బిలియన్ డాలర్ల పెట్టుబడులను మళ్లించింది. భారత విమానయాన రంగం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తోంది. దీంతో దీన్ని అవకాశంగా మార్చుకునేందుకు అంతర్జాతీయ దిగ్గజ విమాన తయారీ కంపెనీలైన ఎయిర్‌బస్, బోయింగ్ పోటీ పడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తోంది. హైదరాబాద్‌లో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కంపెనీ 15 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయడానికి సిద్ధమైంది. ఐటి రంగంలో అమెరికా వెబ్ సర్వీసెస్ తర్వాత భారత్‌లోకి వచ్చిన అతిపెద్ద ఎఫ్‌డిఐ ఇదే కావడం విశేషం. వరుసగా మూడేళ్ల నుంచి గణనీయ వృద్ధిని నమోదు చేస్తున్న క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఒరాకిల్ భారత్‌లో మరింత విస్తరించేందుకు పావులు కదుపుతోంది.




# 5జి విస్తరణకు మరింత జాప్యం

**ముంబై, ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా 5జి సేవలు అక్టోబర్ నుంచి మొదలు కానున్నాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, జామ్ నగర్, హైదరాబాద్ తదితర పట్టణాల్లో తొలుత 5జి సేవలు ప్రారంభమవుతాయి. కానీ 4జి మాదిరిగా దేశవ్యాప్తంగా 5జి కవరేజీ రావాలంటే మరో రెండేళ్లు ఓపిక పట్టాల్సిందే. టెలికం కంపెనీలు 5జి కోసం తాజాగా స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొన్నాయి. వీటికి ఈ నెలలోనే స్పెక్ట్రమ్ కేటాయిస్తారు. దీంతో కంపెనీలు తగిన ఏర్పాట్లు, సన్నాహాలు చేసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత టవర్లలో 5జి పరికరాలు అమర్చుకోవాలి. కనుక ఇదంతా జరిగేందుకు ఎంత లేదన్నా రెండేళ్లు పడుతుంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఇప్పటికే ముంబై, ఢిల్లీ, జామ్ నగర్, చెన్నై, బెంగళూరు నగరాల్లో 5జి సేవలను పరీక్షించి చూసింది. కనుక ముందుగా ఈ నగరాల్లో సేవలు మొదలు పెట్టనుంది. భారతీఎయిర్‌టెల్ తొలిదశలో అన్ని ముఖ్య నగరాల్లో 5జి సేవలు ప్రారంభించనుంది. తాజా



వేలంలో వొడాఫోన్ ఐడియా నుంచి 5జి స్పెక్ట్రమ్ కొనుగోళ్లు తక్కువగానే ఉన్నాయి. 4జి మాదిరే 5జి సేవలను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని జియో ప్రకటించింది. 5జి స్పెక్ట్రమ్ కోసం జియో 88 వేల కోట్ల రూపాయలు, ఎయిర్ టెల్ 43 వేల కోట్ల రూపాయలు, వొడాఫోన్ 18,800 కోట్ల రూపాయలు చెల్లించనున్నాయి.

# కస్టమర్లకు టెల్కోలు రీఛార్జ్ షాక్ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయంగా అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవల కోసం జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో టెలికం కంపెనీలు మరోసారి ప్రస్తుత టారిఫ్ ధరలను పెంచవచ్చని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. స్పెక్ట్రమ్ కోసం గణనీయమైన పెట్టుబడులు పెట్టిన కంపెనీలు, 5జి ప్రీమియం అవసరమని భావిస్తున్నట్లు నోమురా అంచనా వేసింది. నిజానికి దేశీయ టెలికం కంపెనీలు 4జి ప్లాన్‌లపై ఎక్కువ ప్రీమియం వసూలు చేయలేదు. దీంతో అధిక వేగవంతమైన ఇంటర్నెట్ ఆఫర్ చేస్తుండడం, దీనికి తోడు 5జి కోసం ప్రీమియం వినియోగదారుల నుంచి డిమాండ్ ఉంటుంది కాబట్టి 5జి సేవలపై ఎక్కువ ప్రీమియం వసూలు చేసే అవకాశం ఉంది. 5జి సేవల విషయంలో ధరల వ్యత్యాసాన్ని కొనసాగించవచ్చు. సాధారణంగా 5జి సేవల వినియోగం 4జి టారిఫ్‌ల ప్రీమియంపై ఆధారపడి ఉంటాయి. 2019 డిసెంబర్, 2021 నవంబర్‌లలో రెండుసార్లు భారీగా టారిఫ్ పెంపు నిర్ణయం తీసుకున్న కంపెనీలు 5జి సేవల ధరలను నిర్ణయించే ముందు మరోసారి పెంపు నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో 4జి సేవలపై మరో రౌండ్ ఛార్జీల పెంపు ఉంటుందనే అంచనాలున్నాయని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ మనీష్ గుప్తా అన్నారు. స్పెక్ట్రమ్ ప్రక్రియ అనంతరం టెలికం కంపెనీలు తమ మొత్తం సబ్‌స్క్రైబర్ బేస్‌పై 4 శాతం పెంపు లేదా, రోజుకు 1.5 జిబి 4జి ప్లాన్‌ల పై 30 శాతం ధరలను బట్టే కంపెనీల సగటు వినియోగ దారు ఆదాయం మెరుగుపడుతుంది. ఈ కారణంగానే ప్రస్తుతం మరో పెంపు నిర్ణయానికి కంపెనీలు సిద్ధమవొచ్చని నోమురా తన నివేదికలో వెల్లడించింది.



# ప్యాసింజర్ వాహనాల సేల్స్ రయ్..రయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** గడచిన యేడాదిన్నర కాలంలో భారత వాహన పరిశ్రమకు అతిపెద్ద సవాలుగా ఉన్న విడి పరికరాల సరఫరా మెరుగుపడడంతో ఈ యేడాది జులైలో ప్యాసింజర్ వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి. జులైలో 3,42,300 ప్యాసింజర్ వాహనాల హోల్‌సేల్ అమ్మకాలు నమోదయ్యాయి. ఇది గత యేడాది కంటే 16 శాతం పెరిగింది. ఇందులో అత్యధికంగా అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి 1,42,850 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది కంటే 7 శాతం అధికం. కొన్ని విడిభాగాల కొరత వల్ల ఉత్పత్తిని ఒత్తిడి కనబడిందని, దానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కంపెనీ తెలిపింది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 80 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 102 |
| విత్ స్కిన్ | (with skin) | 148 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 168 |

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం నుంచి నష్టాల్లో చలించిన సూచీలు చివరి గంటన్నర ముందు లాభాల్లోకి మళ్లినా, మళ్లీ కొనుగోళ్లతో వాటిని నిలబెట్టుకున్నారు. దీంతో చివరకు సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల భారీ లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు మంగళవారం లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే తీరు కనిపించింది. వీటితో పాటు తైవాన్‌పై అమెరికా, చైనా మాటల యుద్ధం కొత్త భౌగోళిక రాజకీయ వివాదానికి తెరతీసే అవకాశం ఉందన్న విశ్లేషకులు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 58,049.02 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 20.86 పాయింట్లు లాభపడి 58,136.36పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,310.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 5.40 పాయింట్లు పుంజుకొని 17,345.45పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎస్ బ్యాంకు షేర్లు వరుసగా రెండోరోజూ కొనసాగింది. అంతర్జాతీయ ప్రముఖసంస్థల నుంచిఈకంపెనీ పెద్దఎత్తున నిధులు సేకరించనుండడమే దీనికి కారణంగా చెప్పవచ్చు.




# తగ్గనున్న విమాన ఛార్జీలు

**ముంబై, ఆగస్టు 2:** విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రభుత్వం నుంచి త్వరలో గుడ్‌న్యూస్ అందనుంది. దేశంలో విమాన ఇంధనం ధరను 12 శాతం తగ్గించినట్లు సమాచారం. ఫలితంగా రానున్న రోజుల్లో తక్కువ ధరకే విమాన సర్వీసులకు అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. విమానయాన సంస్థలు ఎప్పుడైనా ఛార్జీల తగ్గింపును ప్రకటించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధర పతనం కావడంతో ఈ ధర తగ్గింది. అంతకుముందు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో ఎటిఎఫ్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఆ తర్వాత చమురు మార్కెటింగ్ కంపెనీల నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ కొనుగోలు చేయడానికి అంతర్జాతీయ విమానాలను నడుపుతున్న దేశీయ విమానయాన సంస్థలకు ప్రభుత్వం 11 శాతం ప్రాథమిక ఎక్సైజ్ సుంకం నుంచి ఉపశమనం కల్పించింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలోకు 16,232.36 రూపాయలు లేదా 11.75 శాతం తగ్గి 121,915.57 రూపాయలకు చేరుకుంది. ఎటిఎఫ్ రేట్ల తగ్గింపు తర్వాత విమాన ఛార్జీలు తగ్గుతాయన్న అంచనాలు పెరిగాయి.




# 27నుంచి దుబాయ్‌లో ఆసియా కప్‌టోర్నీ

**దుబాయ్:** నాలుగేళ్లుగా ఎప్పుడువస్తుందా అని ఎదురుచూస్తున్న ఆసియాకప్ 2022 షెడ్యూల్ విడుదలయింది. టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఈటోర్నీ మ్యాచ్ వివరాలను ఆసియా క్రికెట్‌కౌన్సిల్ మంగళవారం ప్రకటించింది. ఈనెల27 నుంచి సెప్టెంబరు 11వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. దుబాయ్‌వేదికగానే జరుగుతుంది. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌ను చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఈనెల28 ఆదివారం ఆడుతుంది. రెండోమ్యాచ్‌ను క్వాలిఫయర్ జట్టుతో 31న ఆడుతుంది. సెప్టెంబరు3న సూపర్4 మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. ఫైనల్ సెప్టెంబరు 11న దుబాయ్ వేదికగా జరుగుతుంది. మొత్తం ఆరుజట్లు పాల్గొనే ఈ టోర్నీలోభారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు అర్హతసాధించాయి. ఆరోబెర్త్‌కోసం హాంకాంగ్, సింగపూర్, కువైట్, యుఎఇలు క్వాలిఫికేషన్‌రౌండ్‌లో పోటీపడతాయి. ఈ షెడ్యూలును ముందు శ్రీలంకలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అక్కడిపరిస్థితుల దృష్ట్యా యుఎఇకి మార్చేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు మినీ వరల్డ్‌కప్‌గా సాగనున్న ఈ టోర్నీపై భారీ అంచనా లున్నాయి. 2016తోపాటు 2018లో కూడా భారత జట్టే ఆసియా కప్ విజేతగా నిలిచింది.



# భారత్ మహిళా సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌లో భారత మహిళా సైక్లిస్ట్‌కు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. పోటీల్లో పాల్గొన్న భారత వమిళా సైక్లిస్టు మీనాక్షి తీవ్రంగా గాయపడింది. విషయాల్లోకి వెళితేగేమ్స్‌లోభాగంగా సోమవారం సైక్లింగ్‌లో పది కిలోమీటర్ల స్క్రాచ్ రేసు జరిగింది. ఈ పోటీల్లో భారత్‌నుంచి మహిళా సైక్లిస్ట్ మీనాక్షి పాల్గొంది. పోటీప్రారంభం అయిన కాసేపటికే ఈ మీనాక్షి సైకిల్‌పైనుంచి జారిపడి ట్రాక్ అంచుకుచేరుకుంది. అదేసమయంలో న్యూజి లాండ్‌కు చెందిన బ్రయోనీ బోథా సైకిల్ వేగంగా మీనాక్షిపైకి దూసుకువెళ్లింది. దీనితో బోథాకూడా సైకిల్‌పైనుంచి కిందపడిపోయింది ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రైడర్‌లిద్దరినీ పోటీనుంచి తప్పించారు. మీనాక్షిని అక్కడినుం చి చస్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. ఈవెంట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన లారా కెన్నీ స్వర్ణపతకం గెలుచుకుంది. మీ నాక్షి ప్రమాదానికి గురైన దృశ్యాలు ఇపుడు సోషల్ మీడియాలో హాల్‌చల్‌చేసాయి.

# కామన్వెల్త్‌లో ఆసీస్ స్విమ్మర్‌కు 12 పసిడిపతకాలు

**బర్మింగ్‌హామ్:** టోక్యో ఒలింపిక్స్‌లో ఏడుపతకాలు సాధించిన ఆసీస్ స్విమర్ ఎమ్మా మెకీన్ 2022 కామన్వెల్త్‌గేమ్స్‌లో సత్తా చూపిస్తోంది. గేమ్స్ ఎనిమిది ఈవెంట్లలో ఆమె పతకాలుజోరు కొనసాగిస్తోంది. కామన్‌వెల్త్‌గేమ్స్ 2024లో పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కు ఉపయోగపడతాయని చెపుతోంది. ఆల్‌టైమ్‌లో అత్యంత విజయంతవమైన కామన్వెల్త్ అథ్లెట్‌గా మెకీన్ నిలిచింది. మహిళల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో ఆసీస్ స్విమ్‌కు నాయకత్వం వహించి రికార్డుస్థాయిలో 12వ బంగారుపతకం సాధించింది. అంతకుముందు ఆసీస్‌కు చెందిన ఇయాన్‌థోర్ప్,సూసీ ఓనీల్, లీసెల్‌జోన్స్, పదిగోల్డ్‌మెడల్స్‌కంటే మరో రెండు బంగారుపతకాలుసాధించి మెకీన్ రికార్డుసాధించింది. తొలుత మిక్స్‌డ్4 వందమీటర్ల ఫ్రీస్టైల్‌లో గోల్డ్‌సాధించి తర్వాత ఫ్రిస్టైల్ రిలేలోను గోల్డ్‌మెడల్స్‌సాధించింది. తర్వాత 50 మీటర్ల గోల్డ్ రాబట్టింది. తాజాగా 50 మీటర్ల బట్టర్‌ఫ్లైలోకూడా విజయం సాధించింది., కామన్‌వెల్త్‌క్రీడల కెరీర్‌లో తన 17వ పతకం ఆమె ముద్దాడింది. కామన్వెల్త్‌లో అత్యధిక పతకాలు సాధించిన నాలుగో అథ్లెట్‌గా కొనసాగింది. ఆసీస్ షూటర్ ఫిలిప్ ఆడమ్స్, ఇంగ్లీష్ షూటర్‌మిక్‌గాల్ట్, దక్షిణాఫ్రికా స్విమ్మర్ చాడ్‌లే క్లోస్ 18 పతకాలతో అత్యధిక పతకాల లిస్టులో తొలిస్థానంలో ఉన్నారు.






## భారత్ ఖాతాలో నాలుగో పసిడి

# లాన్‌బౌల్స్‌లో భారత్‌కు స్వర్ణం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు నాలుగో పసిడిపతకం దక్కింది. మహిళల లాన్‌బౌల్స్ ఈవెంట్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టుతో తలపడిన భారత మహిళల టీమ్ 17:10 తేడాతో విజయం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్ చరిత్రలో భారత్‌కి లాన్‌బౌల్స్‌లో పసిడిపతకం రావడం ఇదే తొలిసారి.మహిళల ఫోర్ టీమ్‌లోని పింకీ, రూపారాణి, నయన్ మోని, లవ్లీచోబీ ఈరోజు ఫైనల్‌లో మంచిఆటతీరుచూపించారు. ఎండ్7 టైమ్‌కే భారత్ 8:2 తో ఆధిక్యంలోకి వచ్చింది. తర్వాత అనూహ్యంగా తడబడింది. దాంతో ఎండ్ 12కి వచ్చేసరికి 10:10తో స్కోర్లను రెండుజట్లు సమం చేసాయి. ఆజట్టుపుంజుకున్న తీరుతో కాసేపుభారత శిబిరంలోనూ కంగారు కనిపించింది. అయితే చివరిలో భారత్‌టీమ్ పుంజుకుంది. దక్షిణాఫ్రికా తేరుకునేలోపే 17:10తో పసిడిని చేతపట్టేసింది. ఏమాత్రం అంచనాలు లేకుండా పెద్దగా ఎవ్వరికీ పరిచయంలేని ఈ ఈవెంట్‌లో అంచనాలకుమించి భారత్ లాన్‌బౌల్స్‌టీమ్ మూడుసార్లు ఛాంపియన్ అయిన దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. చివరి మూడు రౌండ్లలో భారత జట్టు ఊహించని విధంగా కమ్‌బ్యాక్ అయింది. 13 ఎండ్స్‌ముగిసే సమయానికి 15:10తో చివరి ఎండ్‌ని 17:10 తేడాతోముగించి లాన్‌బౌల్స్‌లో చరిత్ర సృష్టించింది. ఈవిజయంతో భారత్ కాతాలో పది పతకాలు చేరాయి.

వీటిలో నాలుగు స్వర్ణాలు మూడు రజతాలు, మూడు కాంస్యపతకాలు న్నాయి. ఇతర ఈవెంట్లలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. స్విమ్మింగ్‌లో భారత స్విమ్మర్లు అద్వైత్‌పాగే, కుసాగ్రరావత్‌లకు 1500 మీటర్ల ఈవెంట్‌లో ఫైనల్‌కి అర్హతసాధించారు. అద్వైత్‌ఏడోస్థానంలో నిలిస్తే కుషాగ్ర 8వ స్థానంలోనిలిచాడు. మహిళల షార్ట్‌పుట్‌లో మన్‌ప్రీ త్‌కౌర్ 16.78 మీటర్లు దూరం విసిరి ఏడోస్థానంలో నిలిచి ఫైనల్‌కు వెళ్లింది. పురుషుల లాంగ్‌జంప్‌లో పోటీపడిన మహ్మద్ యాహియా, మురళీ శ్రీశంకర్ 7.68 మీటర్లు జంప్‌చేసి ఫైనల్‌కి అర్హతసాధించారు. టేబుల్‌టెన్నిస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అడుగుపెట్టిన భారత పురుషులజట్టు నైజీరియాపై 3:0 తేడాతో విజ యం అందుకుని ఫైనల్‌కు చేరింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.